అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 14-02-2025
సంపుటి : 11 | సంచిక : 45 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



భవిష్యత్తు ఏఐదే

500 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్య :

మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు-ఏఐ)దేనని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైక్రోసాఫ్ట్‌తో కలిసి విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించేందుకు రాష్ట్రంలో 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ విద్యను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ప్రజా సేవల కోసం ఏఐను ఉపయోగించుకోనున్నట్టు వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఏఐ ఫెసిలిటీ సెంటర్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ అభివద్ధిలో మరో మైలురాయి అని అభివర్ణించారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్టు సీఎం ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏండ్లు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని చెప్పారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దేనని ఉద్ఘాటించారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని మెరుగైన ఉద్యోగాలు లభించను న్నాయని తెలిపారు. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతో పాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటైన ఫెసిలిటీ సెంటర్ ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందని వివరించారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల వారికున్న నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.15 వేల కోట్లు : మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం రూ.15 వేల కోట్లతో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. మెట్రో రైలు విస్తరణ, రీజనల్ రింగురోడ్డు, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, విద్యుత్తు వాహనాల ఉత్పత్తి కేంద్రంగా, క్వాంటమ్ ఇంజనీరింగ్, బయో ఇన్ఫర్మేటిక్స్ రంగాలతో ..15లో

ఓఆర్ఆర్ లోపల సదుపాయాల కల్పనకు ప్రణాళిక
సీఎం రేవంత్ రెడ్డి 8లో..

గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం
పలు రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం
వివరాలు 15లో



మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

కేంద్ర హోం శాఖ నోటిఫికేషన్ జారీ

రెండేండ్లుగా రాష్ట్రంలో జాతుల మధ్య హింస


న్యూఢిల్లీ : మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఈ నెల 9న ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేసిన నాలుగు రోజులకు ఈ పరిణామం సంభవించింది. మణిపూర్ అసెంబ్లీని సస్పెండ్ చేస్తున్నట్టు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఆ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగే పరిస్థితులు కనిపించడం లేదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభిప్రాయపడ్డారని ఆ నోటిఫికేషన్ పేర్కొంది. అందువల్ల రాజ్యాంగంలోని 356వ అధికరణ కింద సంక్రమించిన అధికారాలు, అలాగే తనకు గల ఇతర అన్ని అధికారాలను వినియోగించుకుంటూ మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని విధులను, అలాగే గవర్నర్‌కు గల అధికారాలను అన్నింటినీ రాష్ట్రపతి స్వీకరిస్తున్నట్టు ఆ నోటిఫికేషన్ పేర్కొంది. బీరెన్ సింగ్‌కు వారసుడిని కనుగొనడానికి ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. గత ఆదివారం బీరెన్ సింగ్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిసి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం కొత్త ముఖ్యమంత్రి పేరును ఖరారు చేయడానికి బీజేపీ బిజెపి నాయకుల వరుస సమావేశాలు ప్రారంభ మయ్యాయి. మణిపూర్ ఇన్‌చార్జి సంబిత్ పాత్రా సీనియర్ బీజేపీ నాయకులతో ..15లో

వక్ఫ్ బిల్లుపై రగడ

ప్రతిపక్షాల నోట్‌లను చేర్చకుండానే జేపీసీ నివేదికకు ఓకే

పార్లమెంట్‌లో విపక్షాల ఆగ్రహం..వాకౌట్

లోక్‌సభలో ఆదాయపు పన్ను సవరణ బిల్లు
కేంద్రబడ్జెట్ 2025కు ఆమోదం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ సవరణ బిల్లుపై నివేదికకు పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య మూజు వాణి ఓటుతో ఆమోదం లభించింది. గురువారం లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నో త్తరాలు నిర్వహిం చేందుకు ప్రయత్నించారు. సభ ప్రారంభ మైన నాలుగు నిమిషా ల్లోనే వక్ఫ్ బిల్లుపై జేపీసీ రిపోర్టులో ప్రతిపక్షాల నోట్‌లను చేర్చ లేదంటూ ప్రతిపక్షాలు ఆం దోళన చేపట్టాయి. తీవ్ర గందం ''గోళం నెలకొనడంతో మధ్యా హ్నం 2 గంటల వరకు సభను వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమవ్వగానే 'వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై అధ్యయన నివేదికను సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చైర్మెన్ జగదాంబికా పాల్ ప్రవేశపెట్టారు. తమ అసమ్మతిని నివేదికలో జత చేయలేదని, అది వాస్తవమైన నివేదిక కాదని, కేవలం బీజేపీ, మిత్ర పక్షాల నివేదిక మాత్రమేనని ప్రతిపక్ష నేతలు విమర్శిస్తూ ఆందోళనకు దిగారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి నోట్‌లను నివేదికకు జత చేయడంలో తమ పార్టీకి ..8లో

ముగిసిన తొలి విడత బడ్జెట్ సమావేశాలు

కేంద్రబడ్జెట్..2025ను మోడీ సర్కార్ ఆమోదించుకున్నది. గురువారంతో తొలివిడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. రెండోవిడత బడ్జెట్ సమావేశాలు మార్చి 10 నుంచి ప్రారంభం కానున్నాయి.

లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు

ఆదాయ పన్ను 2025 బిల్లును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. ఆ బిల్లును హౌజ్ కమిటీకి సిఫారసు చేయాలని ఆమె స్పీకర్ ఓం బిర్లాను కోరారు. కొత్త ఆదాయ పన్ను బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించి నప్పటికీ మూజువాణి ఓటుతో ఆమోదించారు. సెలెక్ట్ కమిటీకి ఆదాయ పన్ను ముసాయిదా తీర్మా నాన్ని రిఫర్ చేయాలని మంత్రి సీతారామన్ కోరారు. చాలా సరళమైన రీతిలో పన్ను బిల్లు రూపొందించినట్టు, వచ్చే సెషన్ తొలి రోజున ఆ సెలెక్ట్ కమిటీ కొత్త బిల్లుపై నివేదికను ఇవ్వనున్నట్టు మంత్రి వెల్లడించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు మునుపటి బిల్లు కంటే చాలా క్లిష్టంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ అన్నారు.

కలిసి పనిచేద్దాం

అమెరికా నుంచి ప్రధాని మోడీ పోస్ట్

జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్, ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసితో భేటీ

నిఘా సహకారం పెంపుపై చర్చలు

వివరాలు 6లో






ఫార్మా బాధిత రైతులకు న్యాయం చేయాలి

సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి

- నిషేధిత జాబితా నుంచి పట్టా భూములను తొలగించాలి
- వారికి రైతు భరోసా, రైతు బీమా వర్తింపజేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పును అమలు చేయాలి
- రైతులకు అండగా నిలబడతాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

నవతెలంగాణ-యాచారం

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఫార్మాసిటీ బాధిత రైతులకు వెంటనే న్యాయం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ సెంటర్‌లో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఫార్మాసిటీ రైతులతో ముచ్చటించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఫార్మాసిటీ రైతులకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలన్నారు. యాచారం, కందుకూరు మండలాల్లోని పలు గ్రామాల్లో బలవంతపు భూసేకరణను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త, నానక్‌నగర్, తాడిపర్తి, కురిమిద్ద గ్రామాల్లో దాదాపు 2800 ఎకరాల పట్టా భూమిని గత రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాసిటీ పేరుతో సేకరించిందని, ఆయా భూములను నిషేధిత జాబితాలో పెట్టిందని గుర్తు చేశారు. వెంటనే నిషేధిత జాబితాలో నుంచి ఆ భూములను తొలగించి రైతులందరికీ రైతు భరోసా, రైతు బీమా, పంట లోన్లు, అదేవిధంగా భూమి అమ్మకాలు, కొనుగోళ్లు చేసుకునే విధంగా వీలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం భూసేకరణ చేసేటప్పుడు 2013 చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. ఫార్మా బాధిత రైతులందరికీ కోర్టు ఆర్డర్ ప్రకారం వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించి, వారికి అన్ని అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అధికారులు ..15లో



15లో..

శ్రీలంకలోని విద్యుత్ ప్రాజెక్టులకు

అదానీ గుడ్‌బై

విచారణ దెబ్బతో ముందస్తు జాగ్రత్త..!


6లో..

ఆసియా కుబేర కుటుంబాల్లో

అంబానీ టాప్

ఆర్ఆర్ఆర్ పనుల వేగం పెంచండి



వైమానిక రంగానికి ప్రోత్సాహం

ఆక్రమణకు గురవుతున్న ఆర్అండ్‌బీ ఆస్తుల సంరక్షణకు చర్యలు

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మేరకే రహదారుల నిర్మాణం

నిధుల కొరత లేదు

పనులు పూర్తవుతున్న కొద్దీ కేటాయిస్తాం : ఆర్అండ్‌బీ శాఖ ముందస్తు బడ్జెట్ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆర్అండ్‌బీ శాఖ ముందస్తు బడ్జెట్ సమీక్ష చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు డీపీఆర్ త్రిడీ డిజైన్లు వంటి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంత వేగంగా పనులు చేపడితే అంత వేగంగా నిధులు మంజూరు చేస్తామని, నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం అధికారులకు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బీ శాఖకు ఉన్న ఆస్తులపై నివేదిక రూపొందించాలనీ, పెద్ద సంఖ్యలో ఉన్న విలువైన ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు అన్ని స్థాయిల్లో చర్యలు చేపట్టాలని ఇరువురు మంత్రులు ఆదేశించారు. హైబ్రిడ్ యాన్యూటీ హెడ్ (హమ్) రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని చెప్పారు. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర ..15లో

బకాయిలు ఇస్తాం..

హాస్టళ్లు, గురుకులాల అద్దె భవనాల చెల్లింపులపై

డిప్యూటీ సీఎం భట్టి , మంత్రి పొన్నం

వివరాలు 15లో

యూరియా ఏదయా..?

డిమాండ్‌కు తగినట్టుగా లేని సరఫరా

పీఏసీఎస్‌లు, దుకాణాల వద్ద పడిగాపులు

రాష్ట్రాన్ని యూరియా కొరత వెంటాడుతోంది. పలుచోట్ల ఎరువుల లభ్యత క్షీణించింది. మూడో రైల్వేలైన్ నిర్మాణ నేపథ్యంలో ఖమ్మంలోని వ్యాగన్ పాయింట్‌ను మార్చడంతో రవాణాపరమైన సమస్యలు ఉత్పన్నమయ్యాయి. మూడు జిల్లాల్లో యూరియాతో పాటు ఇతర ఎరువులకు కటకట ఏర్పడింది. డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని కొన్నిచోట్ల యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలూ వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ పలుకుబడి ఉన్నవారికే ఎరువులు ఇస్తుండటంతో కొన్ని ప్రాంతాల్లో సామాన్య రైతులు ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తోంది. వీటికి తోడు నాగార్జున ఎరువుల కర్మాగారాన్ని మూసివేయటం కూడా సమస్యను మరింత జఠిలం చేసింది. కనీసం రెండు, మూడు రాష్ట్రాలకు ఎరువులు సరఫరా చేసే సామర్థ్యం ఉన్న ఈ ఫ్యాక్టరీ మూత పడినప్పటి నుంచి ఫర్టిలైజర్ సమస్యలు తప్పట్లేదని డీలర్స్ చెబుతున్నారు.

సరైన సరఫరా లేక సతమతం

- రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఇదే తీరు..
- 'మూడో రైల్వేలైన్'తో మూడు జిల్లాలకు కటకట
- ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిలేని ప్రభుత్వాలు
- మోతాదుకు మించి వినియోగిస్తున్న రైతాంగం



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

డిమాండ్‌కు తగినట్టుగా యూరియా సరఫరా లేక రైతాంగం సతమతమవుతోంది. పలుచోట్ల ప్రాథమిక సహకార సంఘాల వద్ద రైతులు ఆందోళనలు చేస్తున్నారు. గురువారం రాష్ట్రంలో కొన్నిచోట్ల పీఏసీఎస్ చైర్మెన్లు, సీఈవోలను నిలదీశారు. స్టాక్ లేదనడంతో కోపోద్రిక్తులయ్యారు. కొందరు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందుగానే నిల్వ చేసుకుంటున్నారు. దీనివల్ల కూడా సమస్య తీవ్రతరం అవుతోంది. ఇదే అదనుగా కొందరు దుకాణదారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని కూడా రైతులంటున్నారు. 45 కిలోల యూరియా బస్తాను రూ.265కు విక్రయించాల్సి ఉండగా కొన్నిచోట్ల రూ.300కు పైగా ధరకు అమ్ముతున్నారు. కొందరు విక్రేతలు యూరియాకు ఇతర ఎరువులకు లింక్ పెడుతున్నారు. ఇతర ఎరువులు కొంటేనే యూరియాను ఎంఆర్‌పీ ధరకు ఇస్తున్నారు. రాజకీయ పలుకుబడి ఉంటేనే యూరియా ఇస్తున్నారనే ఆరోపణలు సైతం కొన్నిచోట్ల వస్తున్నాయి. మార్క్‌ఫెడ్, సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులు ఈ-పీవోస్ మిషన్ల సహాయంతో విక్రయిస్తున్నారు. పీఏసీఎస్‌ల్లో ఒక్కో ఆధార్‌కార్డుపై ఐదు బస్తాల యూరియాను మాత్రమే విక్రయిస్తున్నారు.

లెక్కకు మించి వినియోగం..

రబీ సీజన్‌లో ఏ పంటలు ఎంత మొత్తంలో సాగు చేస్తారనే అంచనాతో జిల్లా వ్యవసాయశాఖలు విత్తనాలు, ఎరువుల ప్రణాళికలు రూపొందిస్తాయి. రైతులు మోతాదుకు మించి ఎరువులు వినియోగిస్తుండటంతో ఈ ప్రణాళికలు కూడా తల్లకిందులు అవుతున్నాయి. రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నా.. భూసారాన్ని పట్టించుకోకుండా అధిక దిగుబడిపై ఆశతో రసాయనిక ఎరువులనే ఎక్కువగా వినియోగిస్తున్నారు. తద్వారా ..8లో

ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం..



యూరియా సరఫరా ఆటంకం లేకుండా కొనసాగించేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాం. ఒక్కో సొసైటీని ఏవో, ఏడీఏతో పాటు నేను వారంలో మూడుసార్లు సందర్శిస్తున్నాం. పందిళ్ల పల్లికి రేక్‌పాయింట్ ను మార్చడంతో రవాణపరమైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాం. వ్యవసాయ, మార్క్‌ఫెడ్, సొసైటీల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం సరైంది కాదు. భూ సాంద్రత దెబ్బతింటుందనే విషయాన్ని గమనంలో ఉంచుకోవాలి.

- డి.పుల్లయ్య, ఖమ్మం జిల్లా వ్యవసాయశాఖ అధికారి

ఘనంగా ప్రపంచ రేడియో దినోత్సవం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీఆర్‌సీఐ) హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రేడియో సామాజిక చైతన్యాన్ని ఆకర్షించడంలో, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నదని పలువురు వ్యాఖ్యానించారు. మీడియా, పబ్లిక్ రిలేషన్స్ తదితర రంగాలకు చెందిన ప్రముఖులు రేడియో చారిత్రాత్మక ప్రాముఖ్యతను, డిజిటల్ యుగంలో దాని పాత్రను చర్చించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్‌వి చంద్రవదన్ మాట్లాడుతూ రేడియో పిల్లలు, యువత, వద్ధులకు విశ్వసనీయ మాధ్యమంగా నిలిచిందని గుర్తుచేశారు. గీతాలు, గేయాలు, కథలు, సీరియళ్ల, వార్తలు, వాతావరణ సమాచారం వంటి అనేక అంశాలను ప్రజలకు చేరువ చేసిందని ఆయన గుర్తుచేశారు. కాగా డిజిటల్ మీడియా , కత్రిమ మేధస్సు పెరుగుదల కారణంగా రేడియో ప్రాధాన్యత తగ్గుతున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రేడియో ఘనతను పరిరక్షించేందుకు, దాని ప్రాముఖ్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత రేడియో నిపుణుడు ప్రొఫెసర్ వినోద్ పవరాల, ఆకాశవాణి హైదరాబాద్ అధిపతి రమేశ్ సుంకసరి, పీఆర్‌సీఐ ఉపాధ్యక్షుడు రవీంద్రన్, మైఖేల్ ఫ్రెడ్రిక్, పీఆర్‌సీఐ దక్షిణ ప్రాంతాధిపతి నారాయణ పాల్గొని, రేడియో నిరుపేద, మారుమూల ప్రాంతాలకు సమాచారాన్ని చేరవేయడంలో కీలకంగా ఉందని అభిప్రాయపడ్డారు. రేడియోకు ఆధునిక సాంకేతికతతో సమన్వయం చేసుకుంటూ, దాని ప్రభావాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌సీఐ హైదరాబాద్ ఛాప్టర్ చైర్మెన్ షకీల్ అహ్మద్, వైస్‌చైర్మెన్ ఆనీజా, కార్యదర్శి ఫిలిప్ పాల్గొన్నారు. రోబిన్, జేకబ్ రాస్, ఇతర సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై, రేడియో భవిష్యత్తు గురించి చర్చించారు. హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విశిష్ట కార్యక్రమం, రేడియో వారసత్వాన్ని గౌరవించి, దాని ప్రభావాన్ని రాబోయే తరాలకు అందించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది.

కృష్ణాజలాల్లో రాష్ట్రానికి అన్యాయం జరగనివ్వం

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

'సుప్రీం' విచారణకు హాజరైన మంత్రి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా జలాల విషయమై ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులను రక్షించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల కేటాయింపు వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాఖలు చేసిన పిటిషన్ రిట్ పిటిషన్ 1230/2023 గురువారం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. ఈ నేపథ్యంలో మంత్రి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, న్యాయవాదులతో కలిసి విచారణకు స్వయంగా హాజరయ్యారు. అనంతరం మంత్రి మట్లాడుతూ కోర్టు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసిందనీ, ఈ నెల 25 వరకు అన్ని వాదనలపై ప్రాథమిక సమాచారాన్ని సమర్పించాలని సూచించిందని తెలిపారు. కావున ఈ నెల 19-21 వరకు జరగాల్సిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ యధాతథంగా ఉంటుందని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు తెలంగాణ ప్రభుత్వం వాదనలకు మద్దతుగా నిలిచిందనీ, ఇది రాష్ట్ర హక్కులను రక్షించడంలో ముందడుగు మంత్రి వ్యాఖ్యానించారు. విచారణకు తెలంగాణ ప్రభుత్వం తరపున నీటిపారుదల శాఖ మంత్రితో పాటు రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, న్యాయవాదులు, వైద్యనాథన్, గోపాల్ శంకర్ నారాయణ, అంతర్రాష్ట్ర నీటి వనరుల విభాగం అధికారులు, అపరేషన్ అండ్ నిర్వహణ ఇంజినీర్ ఇన్ చీఫ్ తదితరులు హాజరయ్యారు.

సీడబ్ల్యూసీ చైర్మెన్‌తో మంత్రి భేటి

కేంద్ర జలసంఘం చైర్మెన్ ముఖేష్ సిన్హాతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీలో భేటి అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర నీటిపారుదల రంగ సమస్యలు, ఏపీ, తెలంగాణ నీటి పంపకాలు, నధుల అనుసంధానం తదితర అంశాలపై చర్చించినట్టు సమాచారం.

నిరుద్యోగులూ..జాగ్రత్త


● ఉద్యోగాల పేరుతో మోసం ● మయన్మార్, కంబోడియాలలోని కొన్ని కంపెనీల నిర్వాకం



- భారీగా జీతాలను ఎరగా చూపి ఆకర్షిస్తున్న వైనం
- అక్కడికి వెళ్లి తీవ్ర ఇబ్బందుల్లో భారతీయ యువత
- కట్టుదిట్టమైన భద్రతతో కంపెనీల కాంపౌండ్‌లు
- అక్కడి నుంచే కంపెనీల 'మోసపూరిత ప్లాన్లు' అమలు
- నివారించటంలో మోడీ సర్కారు విఫలం

భారత్‌లో డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగాలు దొరకక లక్షలాది మంది నిరుద్యోగులు ఉన్నారు. ఒకవేళ ఉద్యోగం దొరికినా.. వచ్చే జీతం తక్కువ కావటంతో చాలా మంది తీవ్ర నిరుత్సాహంలో ఉంటున్నారు. వీరి బలహీనతలనే కొన్ని విదేశీ కంపెనీలు క్యాష్ చేసుకుంటున్నాయి. భారీ జీతాలిస్తామంటూ భారతీయ యువతను ఆకర్షిస్తూ.. తీరా వారు అక్కడికి వెళ్లిన తర్వాత మోసం చేస్తున్నాయి. వారిని స్కామ్‌లలోకి దింపుతున్నాయి. మయన్మార్, కంబోడియా దేశాలు కేంద్రంగా ఇవి జరుగుతున్నాయి. ఇలాంటి కంపెనీలట్రాప్‌లో పడకుండా చూడటంలో మోడీ సర్కారు విఫలమవుతున్నది. దీంతో ఇలాంటి బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళనకరం.


న్యూఢిల్లీ : యూపీలోని దాసౌలి గ్రామంలో ఒక కూరగాయల దుకాణం వద్ద ఉన్న రామ్ జనమ్ రావ్(35) తన ఫోన్‌ను చూస్తున్నాడు. మయన్మార్‌లోని ఇండియన్ ఎంబసీ నుంచి వచ్చిన ఈ-మెయిల్‌ను ఆయన చదువుతున్నాడు. తన అల్లుడు అజయ్ కుమార్(22) మయన్మార్‌లోని మయవాడ్డి ప్రాంతంలో ఐదు నెలలుగా చిక్కుకుపోయాడని ఆగస్టు 6న జనమ్ రావ్.. ఎంబసీకి లేఖ రాశాడు. 'దయచేసి ఓపిక పట్టండి' అంటూ ఆ తర్వాతి రోజే ఒక ఈ-మెయిల్‌లో ఎంబసీ పేర్కొన్నది. "ఆ ప్రాంతం చేరుకోలేనిది. మయన్మార్ యంత్రాంగం నియంత్రణలో లేదు. కాబట్టి ఎంబసీకి సహాయక చర్యలు సవాలుగా మారాయి" అని వివరించింది. మలేషియాలోని కౌలాలంపూర్‌లో గల ఒక కాల్ సెంటర్ అజయ్ కుమార్‌తో పాటు వారి గ్రామానికి ధ్గరలోని మరొక ఇద్దరు సాగర్ చౌహాన్, ఆరుశ్ గౌతమ్‌లకు ఉద్యోగాలు ఆఫర్ చేసింది. "ఇక్కడ(యూపీ) ఉద్యోగాలు లేవు. అజయ్‌కు ఏదో ఒక ఉద్యోగం దొరికిందని సంతోషించాను. ఉద్యోగం కోసం ముగ్గురు కలిసి వెళ్తుండటంతో నేను ధీమాగా ఉన్నాను" అని జనమ్ రావ్ తెలిపాడు. అయితే, ఆ ఉద్యోగాలు ఫేక్ అని ఆ తర్వాత తేలింది.



మహిళల్లా నటించి.. పురుషులను అందినకాడికి దోచుకోవాలంటూ..

ఈ ముగ్గురి లాగే ప్రపంచవ్యాప్తంగా వందలాది మందిని ఇలా తీసుకొచ్చారు. వారంతా మయవాడ్డీలోని ఒక కాంపౌండ్‌లో కంప్యూటర్ల ముందు ఉంటూ, మహిళల్లా నటిస్తూ సంపన్నులైన పురుషులను పరిచయం చేసుకోవాలనే బలవంతపు చర్యలు అక్కడ ఉన్నాయి. థాయ్‌లాండ్‌తో తూర్పున సరిహద్దును పంచుకునే ప్రాంతమే మయవాడ్డీ. ఇది స్కామ్‌స్టర్లుగా మారిన బాధితుల కథ. తొలుత వీరిని దక్షిణాసియాకు ఉద్యోగాల పేరిట ఆకర్షిస్తారు. ఆ తర్వాత స్కామ్ కాంపౌండ్‌లకు పరిమితం చేస్తారు. అక్కడ వారిని కొత్త సైబర్ ఐడెంటీలు తీసుకోవాలని బలవంతం చేస్తారు. వారి ద్వారా ప్రజలను మోసం చేయించి, అందినకాడికి దోచుకుంటారు.

తాము మోసపోతామన్న విషయం మలేషియాకు వెళ్లే ముందు ఈ ముగ్గురిలో ఏ ఒక్కరికీ అనుమానం రాలేదు. ఈ ప్రాంతం గురించి ఎంతో కొంత అవగాహన ఉన్న ఆరుశ్ గౌతమ్ కూడా మోసపోతామని అనుకోలేదు. 2023లో ఈయన కౌలాలంపూర్‌లో కస్టమర్ సపోర్ట్ సర్వీస్ సంస్థకు నాలుగు నెలలు పని చేశాడు. అయితే, ఆరోగ్య కారణాలరీత్యా ఆరుశ్ గౌతమ్ సర్జరీ కోసం అదే ఏడాది డిసెంబర్‌లో ఉద్యోగాన్ని విడిచి ఇంటికి రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.



పని చేయటానికి నిరాకరిస్తే భౌతిక దాడులు

ఒక ట్రాన్స్‌లేటర్ ద్వారా ఓ వ్యక్తి దగ్గరకు మమ్మల్ని తీసుకెళ్లి, పని గురించి మాకు చెప్పారని గౌతమ్ వివరించాడు. క్రిప్టోకరెన్సీలో ఇన్వెస్ట్ కోసం వాట్సాప్‌లో ప్రపంచవ్యాప్తంగా పురుషులను ఆకర్షించటానికి తాము మహిళల్లా నటించాల్సి వచ్చిందని తెలిపాడు. అలా చేయటానికి తాను నిరాకరించినందుకు సదరు వ్యక్తి తనను కొట్టాడని చెప్పాడు. ఇక్కడి నుంచి వెళ్లాలనుకుంటే 8వేల డాలర్లయినా చెల్లించాలనీ లేకుంటే ఏడాదిన్నరపాటు పని చేయాలని ఆ వ్యక్తి గౌతమ్‌ను బెదిరించాడని వివరించాడు.

కేరళలోని కోజికోడ్ జిల్లాలోనూ ఇలాంటి పరిస్థితే కనిపించింది. థాయ్‌లాండ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఐదుగురికి హామీ ఇచ్చి కంబోడియాకు తీసుకెళ్లి అక్కడ వారిని సైబర్‌బానిసల్లా బలవంతంగా పని చేయించుకున్నారు కొందరు మోసగాళ్లు. గతేడాది ఆగస్టులో సెమిల్ దేవ్(25)కు ఇదే అనుభవం ఎదురైంది. ఆ సమయంలో మారుతీ సుజుకీలో రిలేషన్‌షిప్ మేనేజర్‌గా రూ.20వేల జీతంతో పని చేస్తున్నాడు. థాయ్‌లాండ్‌లో ఒక సంస్థ నెలకు రూ.89వేలతో ఉద్యోగం ఆఫర్ చేస్తున్నదని తన తోటి ఉద్యోగి ద్వారా తెలుసుకున్నాడు. ఇలా తనతో పాటు మరో నలుగురు మిత్రులు అరుణ్, అశ్వంత్, అభినవ్, అభినంద్‌లు సెప్టెంబర్‌లో బ్యాంకాక్‌కు పయనమయ్యారు.

వారికి మరో ఇద్దరు మళయాళీలు తోడయ్యారు.ఒక రౌండ్ ఇంటర్వ్యూ తర్వాత.. ఏడుగురిని పట్టణంలో మధ్యలో ఉన్న కంపెనీ వసతికి తీసుకెళ్లారు. ఇది ఎత్తైన భవనాలతో కూడిన విశాలమైన, భారీ కాపలా కలిగి ఉన్న ఒక స్కామ్ కాంపౌండ్. అక్కడ వారి పాస్‌పోర్ట్‌లను సీజ్ చేశారు. కాంపౌండ్‌ను విడిచి వెళ్లొదంటూ హెచ్చరించారు. కేవలం కొన్ని గంటలే మొబైల్ ఫోన్‌లను ఉపయోగించుకోవటానికి అనుమతినిచ్చారు. పోయ్‌పెట్‌లో తొలి వర్కింగ్ డే రోజు 'డిజిటల్ అరెస్ట్'లకు సంబంధించిన ఒక స్క్రిప్ట్‌ను వారికి అందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) కస్టమర్లను ఎలా డిజిటల్ అరెస్ట్ చేయాలో అందులో ఉంటుంది. ఒకవేళ చెప్పినట్టు చేయకపోతే.. కంపెనీ యాజమాన్యాల చేతిలో నరకం అనుభవించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి వెళ్లాలనుకుంటే డాలర్ల రూపంలో డబ్బు చెల్లించాలని బెదిరిస్తారు. భౌతికంగా దాడులు కూడా చేస్తారు. ఇలా వందలాది భారతీయ యువత విదేశీ కంపెనీల చేతుల్లో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. అయితే, కేంద్రంలోని మోడీ సర్కారు ఈ విషయంలో భారతీయ యువతను అప్రమత్తం చేయలేకపోతున్నదని కొందరు విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా.. కేంద్రం దృష్టిని సారించి, భారత యువత మోసపోకుండా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

భారత్‌లో ఉద్యోగం దొరకక..

గతేడాది ఫిబ్రవరిలో ఆరుశ్ గౌతమ్.. కౌలాలంపూర్‌లోని తన మాజీ సహోద్యోగి జితేంద్ర సింగ్ (రోన్ని)ని మలేషియాలో మరో ఉద్యోగం కోసం సంప్రదించాడు. డిగ్రీ పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్న ఆరుశ్ గౌతమ్ స్నేహితులైన అజయ్ కుమార్, సాగర్ చౌహాన్‌లు కూడా తోడయ్యారు. నెలకు రూ.65వేల జీతంతో యాంగ్ కియాన్ గ్రూపు ఉద్యోగులను నియమించుకుంటున్నదని జితేంద్రసింగ్ ద్వారా తెలిసినట్టు తన ఇద్దరు స్నేహితులకు ఆరుశ్ గౌతమ్ తెలిపాడు.

దీంతో ఇంటర్వ్యూ కోసం సన్నద్ధమయ్యారు. వీడియో ఇంటర్వ్యూల ద్వారా వారు తమ ఆంగ్ల భాషా నైపుణ్యాలను పరీక్షించుకున్నారు. భారత్‌లో తమకు సరైన జీతం ఇచ్చే ఉద్యోగం దొరకటం కష్టంగా మారటంతోనే యాంగ్ కియాన్ జాబ్‌కు ఆసక్తి చూపినట్టు గౌతమ్, ఆయన మిత్రులు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసినా ఉద్యోగం లేదని తల్లిదండ్రులు బాధపడటం, ఇంట్లోని పలు పరిస్థితుల కారణంగా సాగర్ జాబ్‌పై ప్రత్యేక ఆసక్తిని చూపెట్టాడని గౌతమ్ చెప్పాడు. అజయ్ కుమార్, ఆరుశ్ గౌతమ్‌లు ఇద్దరూ దళితులు కాగా.. సాగర్ చౌహాన్ ఠాకూర్ సామాజిక వర్గానికి చెందినవారు.

మయన్మార్‌లోని మయవాడ్డీ కేంద్రంగా..

సదరు సంస్థ ఫిక్స్ చేసి షెడ్యూల్ ప్రకారం.. కౌలాలంపూర్‌కు వెళ్లే ముందు గౌతమ్ తొలుత మయన్మార్‌లోని యంగోన్‌కు వెళ్లారు. కుమార్ చౌహాన్‌లు ఇద్దరు మరో రూట్‌లో వెళ్లారు. యంగోన్‌లో గౌతమ్‌ను తెల్ల యూనిఫామ్ ధరించిన ఇద్దరు వ్యక్తులు తీసుకెళ్లారు. వారి ఎస్‌యూవీ కార్‌లోకి ఎక్కిన తర్వాత ఏదో తప్పు జరిగిందని గౌతమ్ తెలుసుకున్నాడు. ఆ ఇద్దరు సాయుధ గ్రూపునకు చెందినవారి వలే రైఫిల్‌ను కలిగి ఉన్నారని గౌతమ్ చెప్పాడు. 24 గంటల ప్రయాణం తర్వాత మయవాడ్డీలోని కాంపౌండ్‌కు వారు చేరుకున్నారు. సాయుధులైన గార్డులు అక్కడ పెట్రోల్ చేస్తూ కనిపించారు. కొన్ని రోజుల తర్వాత బ్యాంకాక్ గుండా గౌతమ్ స్నేహితులు చేరుకున్నారు.

జామియాలో విద్యార్థుల ఆందోళనలు

● 10 మంది అరెస్టు ● భారీగా పోలీసుల మోహరింపు

న్యూఢిల్లీ : గత డిసెంబరులో చేసిన కార్యక్రమం కారణంగా ఇద్దరు పిహెచ్‌డి స్కాలర్లకు తాజాగా షోకాజ్ నోటీసును జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆందోళనకు దిగారు. షోకాజ్ నోటీసులను రద్దు చేయాలని, విద్యార్థులపై 'అణిచివేత చర్యలు' విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో అధికారుల ఫిర్యాదుతో గురువారం తెల్లవారుజామున 4 గంటలకు రంగంలోకి దిగిన పోలీసులు 10 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. క్యాంపస్‌లో భారీగా భద్రతను ఏర్పాటు చేశారు. ఒక కంపెనీ పారామిలటరీ సిబ్బందితో పాటు, 100 మందికి పైగా ఢిల్లీ పోలీసులు మోహరించారు. అయినా విద్యార్థులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. కల్కాజీ పోలీస్ స్టేషన్ వద్ద కూడా విద్యార్థులు బఠాయించారు. 10 మందిని అరెస్టు చేశామని పోలీసులు చెబుతున్నా.. పోలీసు చర్య తరువాత 20 మంది కనిపించకుండా పోయారని విద్యార్థులు విమర్శిస్తున్నారు. కనీసం అరెస్టు చేసిన వారి వివరాలను కూడా పోలీసులు వెల్లడించడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కాగా, ఈ సంఘటన పూర్తి వివరాల ప్రకారం 2019 పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) వ్యతిరేక ఆందోళనలను గుర్తు చేస్తూ గతేడాది డిసెంబరు 15న 'జామియా రెసిస్టెన్స్ డే'ను విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు బాధ్యులుగా పేర్కొంటూ ఇద్దరు పిహెచ్‌డి స్కాలర్లకు విశ్వవిద్యాలయం పరిపాలన విభాగం అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 25న జరిగే క్రమశిక్షణా కమిటీ విచారణకు హాజరు కావాలని, వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ షోకాజ్ నోటీసు వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళనకు దిగారు.

దీంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆందోళనల చేస్తున్న విద్యార్థులు విశ్వవిద్యాలయ ఆస్తులను ధ్వంసం చేశారని కూడా నకిలీ ఆరోపణలు చేశారు. అధికారుల ఫిర్యాదుతో క్యాంపస్‌లో ప్రవేశించిన పోలీసులు విద్యార్థులను చెదరగొట్టారు. 10 మందిని అరెస్టు చేశారు.



అనుకున్న ప్రకారమే
బందీల విడుదల

- ప్రకటించిన హమాస్
- ఒప్పందంలోని ప్రతి అంశమూ అమలు కావాలని స్పష్టీకరణ
- మధ్యవర్తులతో చర్చలు
- గాజాలోకి మొబైల్స్, భారీ పరికరాలపై ఇజ్రాయిల్ అభ్యంతరం

గాజా : కాల్పుల విరమణ ఒప్పందంలో ముందుగా అనుకున్న ప్రకారమే బందీల విడుదల జరుగుతుందని హమాస్ ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందంలోని నిబంధనలు, షరతుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి, కైరోలో ఈజిప్ట్, ఖతార్ మధ్యవర్తులతో తమ ప్రతినిధి బృందం చర్చలు జరిపినట్లు హమాస్ తెలిపింది. గాజాకు తిరిగి వచ్చిన తమవారికి ఇళ్ళు కల్పించడం, అత్యవసరంగా శిబిరాలు (కారవాన్) తెప్పించడం, భారీ పరికరాలు, వైద్య సరఫరాలు, ఇంధనం, ఆహారం, ఇతర సహాయ సదుపాయాలకు సంబంధించిన ప్రతీదీ ఒప్పందంలో పేర్కొన్న విధంగానే అమలు కావడంపై చర్చించామని తెలిపింది. చర్చలు సానుకూల వాతావరణంలోనే సాగాయని, ఇవన్నీ అమలు కావడంలో ఎదురయ్యే అడ్డంకులు, అభ్యంతరాలను తొలగించేందుకు తాము కృషి చేస్తామని మధ్యవర్తులు హామీ ఇచ్చారని తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. ఇంతకుముందు నిర్దేశించిన టైమ్ టేబుల్ ప్రకారమే బందీల విడుదలతో సహా అన్నీ జరుగుతాయని పేర్కొంది.

గాజాలోకి మొబైల్ ఫోన్లు, లేదా భారీ యంత్రాలు, పరికరాలు ప్రవేశించడానికి వీల్లేదని ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు ప్రతినిధి ఒమర్ దోస్త్రి స్పష్టం చేశారు. ఇందుకోసం తమ మధ్య ఎలాంటి సమన్వయం లేదని చెప్పారు. పైగా ఒప్పందం ప్రకారం రాఫా క్రాసింగ్ ద్వారా ఎలాంటి వస్తువులు కూడా గాజాలోకి ప్రవేశించరాదని దోస్త్రి చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ ప్రకటన నేపథ్యంలోనే హమాస్, కైరోలో మధ్యవర్తులతో చర్చలు జరపాల్సి వచ్చింది. శనివారం విడుదల చేయాల్సిన ముగ్గురు ఇజ్రాయిల్ బందీలను విడిచిపెట్టడంలో ప్రతిష్టంభన నెలకొంటే గాజాలో మళ్లీ దాడులు మొదలవుతాయని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ కూడా హెచ్చరించారు. మరోవైపు ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ మాట్లాడుతూ, గాజాను మొత్తంగా ఆక్రమించి అక్కడ బాధ్యత తీసుకుని చర్యలు చేపడుతామని తెలిపారు. ట్రంప్ ప్రతిపాదనను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

గత 16మాసాలుగా జరుగుతున్న దాడుల్లో గాజాలో మరణించిన వారి సంఖ్య 48,239 కాగా, గాయపడిన వారి సంఖ్య 1,11,676గా గాజా ఆరోగ్య శాఖ ధృవీకరించింది. అయితే, ప్రభుత్వ మీడియా కార్యాలయం మృతుల సంఖ్యను సవరించింది. మరణించిన వారి సంఖ్యను 61,709గా పేర్కొంది. శిధిలాల కింద చిక్కుకుపోయి అదృశ్యమైన వారుగా లెక్కిస్తూ వచ్చిన వేలాదిమందిని ఇక మృతులుగా లెక్కగట్టినట్లు మీడియా కార్యాలయం పేర్కొంది. గత 24 గంటల్లో గాజాలో ముగ్గురు పాలస్తీనియన్లు మరణించగా, 14 మృత దేహాలను స్వాధీనం చేసుకున్నారు.

ఎన్‌హెచ్ సర్వేను అడ్డుకున్న గిరిజనం

పోలీసులు, మహిళలకు మధ్య వాగ్వాదం | తోపులాట మానుకోట సాలార్ తండా వద్ద ఉద్రిక్తత

- 300 మంది పోలీసుల పహారాలో సర్వే.. 13 మంది గిరిజనుల అరెస్ట్, విడుదల
- మాజీ ఎమ్మెల్యేల భూములు తప్పించారు
- మా శవాలపై రోడ్లు వేయండి : గిరిజనుల ఆవేదన



నవతెలంగాణ-మహబూబాబాద్

వలిగొండ నుంచి భద్రాచలం వరకు ప్రభుత్వం నిర్మిస్తున్న 930పీ జాతీయ రహదారి సర్వేలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గురువారం ఉదయం మహబూబాబాద్ జిల్లా శివారు కొత్త కలెక్టరేట్ సాలార్‌తండాకు ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ హైవే అధికారులు సర్వేకు రాగా.. గిరిజనులు అడ్డుకున్నారు. దాంతో గిరిజన మహిళలు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. డీఎస్పీ తిరుపతి నేతృత్వంలో 300మంది పోలీసుల పహారాతో 100మందిని హౌస్ అరెస్ట్ చేసి సర్వే కొనసాగించారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు బానోత్ శంకర్‌నాయక్, హరిప్రియనాయక్ భూములను తప్పించేందుకు లంబాడీ గిరిజనుల భూముల పైనుంచి రోడ్డు వేయడానికి సర్వే చేస్తున్నారని గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వలిగొండ నుంచి వయా తిరుమలగిరి, తొర్రూరు, మహబూబాబాద్, ఇల్లందు-కొత్తగూడెం మీదుగా భద్రాచలం వరకు 930పీ నేషనల్ హైవే 2017లో మంజూరైంది. ఈ రోడ్డు కోసం వలిగొండ నుంచి తురుము వరకు భూసేకరణతో పాటు టెండర్లు పూర్తయి పనులు కొనసాగుతున్నాయి. తొర్రూరు వయా నెల్లికుదురు, మహబూబాబాద్, ఇల్లెందు కొత్తగూడెం నుంచి భద్రాచలం వరకు ల్యాండ్ ఆక్విజేషన్ కోసం సర్వే పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిపురం గ్రామం, మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ పక్క నుంచి ఇల్లందు రోడ్డుకు నేషనల్ హైవేను కలుపుతున్నారు. అయితే మానుకోట పట్టణానికి ఎంత దూరం నుంచి హైవే నిర్మించాలనే దానిపై ఇప్పటికే అధికారులు మూడు నాలుగు సార్లు సర్వేలు చేశారు. చివరికి కలెక్టరేట్ పక్క నుంచి తీయాలని నిర్ణయించారు. సర్వేలో భాగంగా గురువారం ఉదయం 5 గంటలకు నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులు.. కలెక్టరేట్ సమీపంలో ఉన్న సాలార్ తండా వద్దకు వచ్చారు. కాగా, భూ సేకరణను వ్యతిరేకిస్తున్న గిరిజనులు సర్వే సమయంలో ఘర్షణకు దిగుతారన్న అనుమానంతో 300 మంది పోలీసులతో అధికారులు గ్రామానికి వచ్చారు. 100 గృహాల వద్ద పోలీసులను కాపలా పెట్టారు. అయినా సర్వేను అడ్డుకోవడానికి 50 మంది గిరిజన రైతులు రాగా.. వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా.. వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని అదుపులోకి తీసుకొని మానుకోట కొరివి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరిని సర్వే అనంతరం 12 గంటల తర్వాత 13మందిపై కేసులు నమోదు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో.. బాదావత్ బాలాజీ, బానోత్ రంజిత్, భూక్య రమేష్, భూక్య రవి, భూక్య సిరి, భూక్య పద్మ, బాధావతి విజయ, బాదావత్ వాష్య, భూక్య కళ్యాణ్, బాదావత్ పంతుల్య, నీరుటి లక్ష్మీనారాయణ, గూగుల్లోతు రాము బాదావత్ యశ్వంత్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేల భూములు తప్పిస్తున్నారు : గిరిజన రైతులు

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు బానోత్ శంకర్ నాయక్, హరిప్రియ నాయక్‌ల భూములను తప్పించడం కోసం గిరిజన తండాల మీదుగా నేషనల్ హైవే తీస్తున్నారని రైతు నీరుటి లక్ష్మీనారాయణ, గిరిజన మహిళ భూక్య పద్మ, బాధావతి విజయ, రైతులు భూక్య రమేష్ భూక్య రవి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. మానుకోట జిల్లాలో అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం ఎమ్మెల్యేలు, ఎంపీల భూములు పోవడం లేదని, కేవలం పేద గిరిజన రైతుల భూములే లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నర్సంపేట, సూర్యాపేట నేషనల్ హైవే కోసం గిరిజన భూములు లాక్కున్నారని, కలెక్టరేట్, మెడికల్ కాలేజీ నిర్మాణం కోసమూ తమ భూములు లాక్కున్నారని తెలిపారు. ఇప్పుడు నేషనల్ హైవే 930 కోసం కూడా గిరిజన తండాలను కూడా లాక్కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో మల్యాలలో నిర్మించే హార్టికల్చర్ కళాశాల కోసం కూడా గిరిజన భూములే సర్వే చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, సీఎం, కేంద్ర మంత్రి గడ్కారీ, బీజేపీ నేతలకు సైతం వినతిపత్రాలు ఇచ్చినా పట్టించులేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఐదు కిలోమీటర్ల దూరం నుంచి నేషనల్ హైవే తీయాలని తీర్మానం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. కేవలం గిరిజన భూములే టార్గెట్‌గా నాలుగో అలైన్‌మెంట్ సర్వే చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై ప్రస్తుత ఎంపీ, ఎమ్మెల్యే చేతులెత్తేయడం శోచనీయమని మండిపడుతున్నారు.

మా శవాలపై రోడ్లు వేయండి : గిరిజన మహిళా రైతులు

తమ సాలార్ తండా గిరిజన రైతుల శవాల మీద నుంచి రోడ్లు వేస్తారా అంటూ గిరిజన మహిళా రైతులు నీరుటి లక్ష్మీ నారాయణ, భూక్య పద్మతో పాటు మరికొంతమంది గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. 2017 నుంచి సర్వే చేస్తున్నారని, అయినా తెగడం లేదని తెలిపారు. తమకు కేవలం 5 నుంచి 6 గుంటల భూమి మాత్రమే ఉండగా అది కూడా లాక్కుంటున్నారని వాపోయారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు వచ్చి మహిళలు పడుకొని ఉండగా నైటీల మీద అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. తాత ముత్తాతల కాలం నుంచి వచ్చిన భూమిలో ఇల్లు కట్టుకుంటే కలెక్టరేట్ రోడ్డు కోసం కూల్చి వేశారని, ఇప్పుడు ఉన్న గుంట భూమిని లాక్కొంటే తామెట్లా బతకాలని అన్నారు. చావనైనా చస్తాం కానీ శవాల మీద రోడ్లు వేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సంపాదకీయం

ఉక్రెయిన్ పోరు ముగిసేనా?



అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ బుధవారం నాడు రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్‌తో గంటన్నరపాటు ఫోన్లో చర్చలు జరిపారు. ఉక్రెయిన్ పోరును ముగించేందుకు సంప్రదింపులు ప్రారంభించాలని ఇద్దరూ అంగీకరించారు. నేతలిద్దరూ సౌదీ అరేబియాలో భేటీ అయ్యే ముందు ఇరు దేశాల ప్రతినిధి వర్గాలు చర్చలు జరుపుతాయి. ఇవీ బుధ, గురువారాల నాటి వార్తల సారాంశం. మరోవైపున అంతకుముందు రోజు ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ ఏమన్నాడు! 'ఉక్రెయిన్ లేకుండా ఉక్రెయిన్ గురించి చర్చలు కుదరవు, తమ భూభాగాలను తిరిగిస్తే దానికి బదులుగా మేము ఆక్రమించుకున్న కురుస్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగిస్తాం' అన్నాడు. ససేమిరా అది కుదిరేది కాదని రష్యా స్పష్టం చేసింది. ఏ సంప్రదింపుల్లోనైనా ఐరోపా, ఉక్రెయిన్‌కు భాగస్వామ్యం ఉండాల్సిందే, ఉక్రెయిన్ భద్రతకు గట్టి హామీ కావాలంటూ బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీతో సహా ఏడు నాటో కూటమి దేశాలు ఒక సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశాయి. ఇదీ తాజా పరిస్థితి.

> ఇంతకాలం జెలెన్‌స్కీ సేనలు రష్యన్లను ఎదుర్కొంటున్నాయంటే అవి ఇచ్చిన ఆయుధాలు, మద్దతే కారణం. ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కార సమస్యలో అమెరికా-ఐరోపా దేశాల మధ్య మిత్ర వైరుధ్యం ఉన్నట్లు ఏడు దేశాల ప్రకటన సూచిస్తున్నది. పుతిన్‌తో చర్చల తరువాత జెలెన్‌స్కీ కూడా ట్రంప్‌తో మాట్లాడినప్పటికీ వివరంగా చర్చ జరిగినట్టు మాత్రమే చెప్పాడు తప్ప ఉత్సాహం కనపడలేదు. ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారు.శాంతి చేకూరాలని కోరుకోవటమే కాదు, దానికి చిత్తశుద్ధితో చేతులు కలపటం కూడా ముఖ్యమే.

'నేను అధికారానికి వచ్చిన ఇరవై నాలుగు గంటల్లోనే ఉక్రెయిన్ పోరును ముగిస్తా' అని ట్రంప్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే అది అంత తేలిక కాదని, ఒక వేళ ముగియాలన్నా కొన్ని నెలలు పడుతుందని అతగాడి యంత్రాంగం చెప్పిన తర్వాతతీరు మారింది. తమ ఆయుధాలు అమ్ముకోవటానికి, లాభాలను కొనసాగించటానికి ఉక్రెయిన్ పోరు కొనసాగాలని అమెరికా ఆయుధ పరిశ్రమ ఒత్తిడి తెస్తున్నది. నిజానికి ఉక్రెయిన్ పోరుతో నిమిత్తం లేకుండానే నాటో కూటమి దేశాలు జీడీపీలో రెండుశాతం మొత్తాలను ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో అమెరికా ఒత్తిడి తెస్తున్నది, ఐరోపా రక్షణకు తామెందుకు మూల్యం చెల్లించాలని తొలిసారి అధికారానికి వచ్చినపుడే ట్రంప్ ప్రశ్నించాడు. ఇప్పుడు కనీసం ఐదుశాతం ఉండాలని చెబుతున్నాడు.అమెరికా 3.4శాతం, బ్రిటన్2.3, రష్యాకు దగ్గరగా ఉన్న పోలాండ్, బాల్టిక్ దేశాలు నాలుగు శాతానికి అటూఇటూగా ఖర్చు చేస్తున్నాయి. ఇదంతా రష్యాను బూచిగా చూపుతున్న ఫలితమే.

ప్రతిదాన్నీ డాలర్లలో కొలుచుకునే ట్రంప్‌కు ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తే అమెరికన్లకు నష్టమే తప్ప లాభముండదు. అందువలన పుతిన్‌తో చర్చలు జరిపినా నిజంగా పరిష్కా రానికి ట్రంప్ ముందుకు వెళతాడా అన్నది సందేహమే. ఇజ్రాయిల్-హమాస్ మధ్య కుదిరిన ఒప్పందానికి విఘాతం కలిగించే విధంగా గాజా ప్రాంతం నుంచి పాలస్తీనియన్లు ఈజిప్టు, జోర్డాన్ వెళ్లి ఆ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని ట్రంప్ కోరటం చూస్తున్నదే.ఒక వైపు 2014కు ముందున్న స్థితి గురించి ఉక్రెయిన్ పట్టుబడితే అది వాస్తవికతకు దూరం అని, కొన్ని ప్రాంతాలను వదులుకోక తప్పదనే సందేశాన్ని అమెరికా ఇస్తున్నది. మరోవైపు విలువైన ఖనిజ సంపదలున్న ప్రాంతాలను తమకు అప్పగిస్తే ఉక్రెయిన్‌కు సాయం చేస్తామని కూడా అది బేరం పెట్టింది. దీనికి ఐరోపాలోని ధనిక దేశాలు అంగీకరిస్తాయా? అంటే లేదని వేరే చెప్పనవసరం లేదు.

చర్చలు జరపాలన్న ట్రంప్ ప్రతిపాదనను రష్యా వ్యతిరేకించదు. చర్చలు, పరిష్కారం తన అజెండా ప్రకారం జరగాలని అది కోరుకుంటున్నది. నాటోను తమ దిశగా విస్తరించకూడదు, ఉక్రెయిన్‌కు చోటు కల్పించకూడదన్న హామీ కావాలని అది తొలినుంచీ డిమాండ్ చేస్తున్నది. దానికి తిరస్కరించిన కారణంగానే గతంలో తన భాగంగా ఉన్న క్రిమియా ప్రాంతాన్ని 2014లో ఉక్రెయిన్ నుంచి విలీనం చేసుకున్నది. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో తలెత్తిన వేర్పాటువాదానికి మద్దతు ఇచ్చి ఇప్పటి వరకు దాదాపు ఇరవై శాతం ప్రాంతాన్ని తమ అదుపులోకి తెచ్చుకుంది. దానితో పోలిస్తే జెలెన్‌స్కీ చెబుతున్న కురుస్కు ప్రాంతాన్ని అసలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరమే లేదు. దాన్నుంచి అది వెనక్కు తగ్గటం తప్ప తురుపుముక్కగా వాడే పరిస్థితిలో లేదు.ట్రంప్, అతని అధికారగణం ఆలోచన ప్రకారం నాటోలో ఉక్రెయిన్ చేరకూడదు. నిజంగా అదే జరిగితే జెలెన్‌స్కీ రాజకీయంగా ఆత్మహత్యకు పాల్పడినట్లే. చర్చలు జరిగి ఒప్పందం అంటూ కుదిరితే, అది కేవలం సైనిక చర్య నిలుపుదలకే పరిమితమైతే ఐరోపా దేశాల పరువూ పోవటం ఖాయం. ఈ మాత్రం దానికి మూడేండ్లు ఎందుకు ప్రతిఘటించినట్లు అని జనం కూడా ప్రశ్నిస్తారు. ఇంతకాలం జెలెన్‌స్కీ సేనలు రష్యన్లను ఎదుర్కొంటున్నాయంటే అవి ఇచ్చిన ఆయుధాలు, మద్దతే కారణం. ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కార సమస్యలో అమెరికా-ఐరోపా దేశాల మధ్య మిత్ర వైరుధ్యం ఉన్నట్లు ఏడు దేశాల ప్రకటన సూచిస్తున్నది. పుతిన్‌తో చర్చల తరువాత జెలెన్‌స్కీ కూడా ట్రంప్‌తో మాట్లాడినప్పటికీ వివరంగా చర్చ జరిగినట్టు మాత్రమే చెప్పాడు తప్ప ఉత్సాహం కనపడలేదు. ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారు.శాంతి చేకూరాలని కోరుకోవటమే కాదు, దానికి చిత్తశుద్ధితో చేతులు కలపటం కూడా ముఖ్యమే.

మహాత్ముడినే కాల్చి చంపిన
మతోన్మాద రాక్షస మూకల
వారసులు వాళ్లు!
గుడిలో అర్చకులు వాళ్లకొక లెక్కనా!

గుళ్ల గోపురాల మీద
ఆధిపత్యం వాళ్ల ఆశయం!
ఉన్నాడో లేడో తెలియని
దేవుడి కండ్లుగప్పి
హుండీని ఖాళీ చేయడమే
వాళ్ల లక్ష్యం!

విద్వత్తుగల పండితులకు
పాదాభివందనం చేయడం ఓ నాటకం!
ప్రశ్నిస్తే పీకలు కోయడం వాళ్ల నైజం!

మూసీని కాదు, మూకలను ప్రక్షాళన చేయాలి..




చదువులు, చర్చలు,
తర్కమంటే వాళ్లకు రోత
మూర్ఖంగా జేజేలు పలికే
వాళ్లే కావాలి వాళ్లకు!
అందుకే పుస్తకాలను చించి
తగలేస్తుంటారు వాళ్లు!

మధ్య యుగాల అనాగరిక సంస్కృతికి
ఆధునికత ముసుగేసుకున్న మూక వాళ్లు!
అంతిమంగా ఈ దేశాన్ని
చీకటి యుగంలోకి నడిపిస్తారు వాళ్లు!

గంగా జమునా తెహజీబ్ తెలంగాణను
ఇప్పటికే కలుషితం చేశారు వాళ్లు!
మూసీ ప్రక్షాళన కాదు, ముందుగా
వీళ్లనుండి తెలంగాణ ప్రక్షాళనకు
నడుం బిగించాలి మనమందరం!

- జనార్ధన్. యస్

అశోకమౌర్య యువరాజు ఎలా అయ్యాడు?




డాక్టర్ దేవరాజు మహారాజు

గతాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో గ్రంథాలు ఎంతటి గణనీయమైన పాత్ర పోషించాయన్నది మాటలకు అందదు. అర్థం చేసుకోవాల్సిందే! ఉదాహరణకు 'అశోక వదన' సంస్కృత గ్రంథం ప్రకారం- అశోకుడు సాధారణ - శకానికి పూర్వం 304వ సంవత్సరం చైత్రమాసం శుక్లపక్షం అష్టమి రోజు పుట్టాడు. అదే సంవత్సరం అశోకుడి తాత చంద్రగుప్త మౌర్య (350- 295 BCE) సిరియా రాజు సెల్యూకస్ భారతదేశంపై చేసిన దండ యాత్రను తిప్పికొట్టాడు. సిరియా ఆక్రమణలో ఉన్న నాలుగు ప్రాంతాలు: హరాత్, కాంధహార్, బెలూచిస్థాన్, హిందూ కుష్‌లు భారత్‌లో అంటే మౌర్య సామ్రాజ్యంలో కలిశాయి. అశోకుడు పుట్టిన శుభసందర్భంలో తమకు ఈ విజయం దక్కిందని మౌర్యులు భావించారు. చంద్రగుప్త - దుర్ధరల కుమారుడు, మౌర్యవంశపు రెండో రాజు బిందుసారుణ్ణి గ్రాము, రోమన్ రచయితలు అమిత్ర ఘాట- అని పిలుచుకున్నారు. అంటే, అమిత్రుల్ని (శత్రువుల్ని) సంహరించే వాడు అని అర్థం! బిందుసారుడికి ఉన్న పదహారు మంది భార్యల్లో శుభద్రాంగి (ధర్మ) ఒకరు. ఈమే అశోకుడి కన్నతల్లి. ఈమె ఏ దేశపు రాజు కుమార్తెనో కాదు, జానపదుల బిడ్డ. అయితే ఆమెకు మాలిష్ చేయడం బాగా వచ్చేది. మాలిష్ చేసి అలసట తీర్చగలిగే ఆమె ప్రతిభకు మెచ్చి, బిందుసారుడు ఆమెను పట్టపురాణిగా ప్రకటించాడు. ఆమె అందరిలోకి పెద్దది కాకపోయినా రాజాజ్ఞ ప్రకారం మిగతా రాణులందరూ ఆమెను పట్టపురాణిగా గుర్తించక తప్పలేదు. గౌరవించక తప్పలేదు.

కొంతకాలం తర్వాత, శుభద్రాంగి (ధర్మ) ఒక కుమారుడికి జన్మనిచ్చింది. ఎక్కడో చిన్న పల్లెలో ఉండే తను, చక్రవర్తికి పట్టమహిషి కావడమేమిటీ? అతని సంతానానికి తల్లి కావడమేమిటీ? జీవితంలో అద్భుతాలు జరుగుతూ ఉండడం వల్ల ఆమె ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. కుమారుడికి ఏ పేరు పెడదామని బిందుసారుడు శుభద్రాంగిని అడిగినప్పుడు - తనకు శోక నివృత్తి జరిగిందనీ, తన కోరికలన్నీ తీరాయనీ చెపుతుంది. ఆమె చెప్పిన విషయం ప్రతిఫలించే విధంగా కుమారుడికి 'అశోక' అని పెట్టాడు తండ్రి బిందుసారుడు. ఇక్కడ అశోక వదన (మహావంశం) గురించి కొన్ని విషయాలు చెప్పుకోవాలి. అశోక ద గ్రేట్ అని పిలువబడ్డ చక్రవర్తికి సంబంధించిన జీవిత చరిత్రే అశోక వదన- అనే సంస్కృత గ్రంథం: మధుర ప్రాంతానికి చెందిన కొందరు బౌద్ధసన్యాసులు సాధారణ శకానికి ముందు నుండే - దీని కూర్పు ప్రారంభించారనీ, కాలానుగుణంగా సాధారణ శకం ఐదవ శతాబ్దం వరకు ఆకూర్పు కొనసాగి, దానికొక సమగ్ర రూపం లభించిందనీ చెపుతారు. అది వెలువడిన తొలిదశలోనే ఆగ్రంథం చీనీ భాషలోకి అనువాదమయింది. ఆ తర్వాత, అనేక ప్రపంచ భాషల్లోకి అనువాదమవుతూ వెళ్లింది. 1983లో జాన్. ఎస్. స్ట్రాంగ్ చేసిన ఇంగ్లీషు అనువాదం మనలాంటి ఆధునికులకు అందింది. దాన్ని పిన్స్టన్ యూనివర్సిటీ ప్రచురించింది. (అశోక వదనతో పాటు అశోక చక్రవర్తిపై... వెలువడ్డ అనేక ఇంగ్లీషు పుస్తకాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయి.. అశోకవదన లోంచి తీసుకున్న అంశాలనే నేను ఈ వ్యాసంలో పొందుపరుస్తున్నాను)

బిందుసారుడికి ఇతర భార్యలతో కలిగిన కుమారులు ఉన్నారు. వారితో పాటుగా అశోకుడికి విద్య - యుద్ధకళలు నేర్చుకునే ఏర్పాటుచేశాడు తండ్రి. కొడుకులందరిలోకి పెద్దవాడు సుశీమ్. అందువల్ల అతడినే తన వారసుడిగా ప్రకటించాలని అనుకున్నాడు బిందుసారుడు. కానీ, చురుకైన స్వభావం, కుశాగ్ర బుద్ధితో అశోకుడు సత్వరమే అన్ని విషయాలలో ఉన్నతంగా రాణిస్తూ వచ్చాడు. దానితో సుశీమ్‌లో అసూయ పెరిగింది. ప్రతి విషయంలో ప్రతిసారి అశోకుణ్ణి చిన్నబుచ్చడం, తక్కువ చేసి మాట్లాడడం, దాసీ పుత్రుడనడం చేస్తూ వచ్చాడు. అశోకుడి ప్రతిభా పాటవాలకు ముగ్ధులైన మంత్రులు అశోకుడే కాబోయే రాజు అని నిర్ణయించుకున్నారు. అదే విషయం రాజు బిందుసారుడికి చెప్పారు. కానీ, ఆయన నిర్ణయం వేరుగా ఉంది. పెద్దవాడు సుశీమ్ ఉండగా రాజ్యాధికారం మరొకరికి కట్టబెట్టడం కుదరదు కదా? అన్నది ఆయన ఆలోచన. ఆమాత్యుల సలహా వేరుగా ఉండడం వల్ల ఆయన సందిగ్ధంలో పడ్డారు. ఎటూ తేల్చుకోలేక చివరకు తనకు నమ్మకమున్న అజీవక సంప్రదాయ సన్యాసులని సంప్రదిం చాలనుకున్నాడు. తన కుమారులందరికీ పరీక్షపెట్టి అందరిలోకి అర్హుడైన వాడెవరో తేల్చమని అప్పటికి తన సభలో ఉన్న పింగల వత్సజీవ్ అనే సాధువును కోరాడు. అందుకు ఆయన సమ్మతించి రాకుమారులందరినీ సువర్ణమండప ఉద్యానవనానికి పిలిపించమన్నాడు. అక్కడయితే తను అందరినీ శ్రద్ధగా పరీక్షించగలనని చెప్పాడు. ఇంకేముంది? రాజాజ్ఞ వెంటనే రాకుమారులందరికీ అందింది.అందరికందరు పరీక్షాస్థలానికి వెళ్లడానికి సంసిద్ధులవుతూ ఉన్నారు. ఆ పిలుపు తనకు కాదన్నట్లు అశోకుడు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు కూర్చున్నాడు. రాజ కుమారులందరూ ఉత్సా హంగా ఉరక లేస్తూ సిద్ధమవుతూ ఉంటే, తన కుమారుడికేమయ్యిందీ? అలా నీరసపడి కూర్చున్నాడూ? అని తల్లి శుభద్రాంగి (ధర్మ) వచ్చి అడిగింది.



> "రాజా! నేను చూసింది. అర్థం చేసుకుంది - చెపుతాను వినండి! రాజ కుమారులందరూ అలంకరించబడ్డ రథాలలో వచ్చారు. అశోకుడు మాత్రం వీరుడిలా ఒంటరిగా ఏనుగుపై స్వారీ అయి వచ్చాడు. రాజుకు ఉండాల్సిన లక్షణం అది! అలాగే రాజకుమారులందరూ ఎత్తయిన మెత్తని ఆసనాల మీద కూర్చుని, వెండి, బంగారు పాత్రల్లో భోజనాలు చేశారు. ఒక్క అశోకుడు మాత్రమే నేలమీద కూర్చున్నాడు. మట్టి పాత్రలో భోజనం చేశాడు. నేలతల్లిని గౌరవించడం అతనికి తెలుసు. మట్టిపాత్ర విలువ అతడికి తెలుసు. ప్రకృతిని, పర్యావరణాన్ని అంతగా ప్రేమించే వాడు, భూమ్మీద కూర్చుని మట్టి పాత్రలో భోజనం చేయగలిగిన వాడు.. తప్పక ప్రజలతో మమేకం కాగలడు! వారి కష్ట సుఖాలు సులభంగా గ్రహించగలడు. వారి దుఃఖాన్ని రూపుమాపగలడు. మట్టి బంధాన్ని వదులుకోలేని వాడు, మట్టితో బాంధవ్యం గల మనుషులందరితో తన బంధాన్ని పదిలంగా చూసుకోగలడు. నిస్సందేహంగా అశోకుడే యువరాజు కావడానికి యోగ్యుడు- అని అన్నాడు ఆచార్య వత్సజీవ్.

"ఇతర రాజకుమారుల వలె తను అందగాణ్ణి కాదని, తన తండ్రి తన ముఖం చూడడానికే ఇష్టపడడనీ, అలాంటప్పుడు ఎందుకు హడావుడి పడి అక్కడికి వెళ్లడం?" అన్నాడు అశోకుడు. 'అందచందాలు ముఖ్యం కాదని, ప్రతిభ ముఖ్యమనీ శక్తి సామర్థ్యాలు ప్రదర్శించడానికి నువ్వెందుకు వెనుకాడుతున్నావని' - ప్రశ్నించింది తల్లి. ఒక జనపదం నుండి వచ్చిన తను, కేవలం ప్రతిభ సేవాభావంతోనే పట్టపురాణి కాగలిగానా లేదా? - అంటూ తన విషయం ఉదహరించి చెప్పింది. ఆశోకుడన్న పేరు తండ్రి పెట్టిందేననీ, పుత్రవాత్సల్యం లేకుండా ఎలా ఉంటుంది? - అని ప్రశ్నించింది. సమాధాన పరిచి అశోకుడిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. తనకు తన కుమారుడి మీద పూర్తి విశ్వాసముందని ఎన్నో విధాలా నచ్చచెప్పింది. తల్లి మనసు కష్టపెట్టగూడదనుకుని, అశోకుడు పరీక్షలకు సిద్ధపడ్డాడు. తల్లి ఆశిస్సులతో స్వర్ణమండప ఉద్యానవనానికి బయలుదేరాడు. తన భోజనం అక్కడికే పంపమని చెప్పుకుంటూ వెళ్లిపోయాడు?

రాకుమారులందరూ మనోహరంగా అలంకరించబడ్డ తమ తమ రథాలలో ముందే అక్కడికి చేరుకున్నారు. రథాలు దిగి, వారు ఏర్పాటు చేసుకున్న రత్న ఖచిత ఆసనాలపై ఆసీనులయ్యారు. అశోకుడు ఏనుగు నెక్కి అక్కడికి చేరుకున్నాడు. అతని కోసం అక్కడ ఆసనమేది లేకపోవడంతో, భుజం మీది కండువా తీసి, నేలమీద పరుచుకుని, కూర్చున్నాడు. రాజకుమారులందరూ బంగారు పళ్లాలలో భోజనాలు చేశారు. అశోకుడి తల్లి శుభద్రాంగి కొడుకు కోసం మట్టి పాత్రలో భోజనం పంపింది - అందరూ భోజనాలు ముగించుకున్న తర్వాత తన కుమారులలో పట్టాభిషేకానికి ఎవరు యోగ్యుడో తేల్చమని రాజు బిందుసారుడు ఆచార్య వత్సజీవ్‌ను అడిగాడు. ఆ సాధువు ఆలోచించి ఇలా చెప్పాడు.

"రాజా! నేను చూసింది. అర్థం చేసుకుంది - చెపుతాను వినండి! రాజ కుమారులందరూ అలంకరించబడ్డ రథాలలో వచ్చారు. అశోకుడు మాత్రం వీరుడిలా ఒంటరిగా ఏనుగుపై స్వారీ అయి వచ్చాడు. రాజుకు ఉండాల్సిన లక్షణం అది! అలాగే రాజకుమారులందరూ ఎత్తయిన మెత్తని ఆసనాల మీద కూర్చుని, వెండి, బంగారు పాత్రల్లో భోజనాలు చేశారు. ఒక్క అశోకుడు మాత్రమే నేలమీద కూర్చున్నాడు. మట్టి పాత్రలో భోజనం చేశాడు. నేలతల్లిని గౌరవించడం అతనికి తెలుసు. మట్టిపాత్ర విలువ అతడికి తెలుసు. ప్రకృతిని, పర్యావరణాన్ని అంతగా ప్రేమించే వాడు, భూమ్మీద కూర్చుని మట్టి పాత్రలో భోజనం చేయగలిగిన వాడు.. తప్పక ప్రజలతో మమేకం కాగలడు! వారి కష్ట సుఖాలు సులభంగా గ్రహించగలడు. వారి దుఃఖాన్ని రూపుమాపగలడు. మట్టి బంధాన్ని వదులుకోలేని వాడు, మట్టితో బాంధవ్యం గల మనుషులందరితో తన బంధాన్ని పదిలంగా చూసుకోగలడు. నిస్సందేహంగా అశోకుడే యువరాజు కావడానికి యోగ్యుడు- అని అన్నాడు ఆచార్య వత్సజీవ్. ఆ నిర్ణయం అమాత్యులందరికీ ఆనందాన్ని చ్చింది. అశోకుడి వినయ విధేయతలు, విషయ పరిజ్ఞానం ఒకపక్క ఆచార్యుడు, అమాత్యుల నిర్ణయం మరొక పక్క - రాజు బిందుసారుడు కాదనలేకపోయాడు. తప్పని సరై, అశోకుణ్ణి యువరాజుగా ప్రకటించి ఉజ్జయినికి వెళ్లమన్నాడు. కానీ, వంశపారంపర్యంగా పెద్దకుమారుడిని యువరాజు చేయడం ఆనవాయితీ గనుక, సుశీమును కూడా యువ రాజుగా ప్రకటించి అతణ్ణి తక్షశిలకు వెళ్లాల్సిందిగా ఆదేశించాడు.

> బిందుసారుడికి ఇతర భార్యలతో కలిగిన కుమారులు ఉన్నారు. వారితో పాటుగా అశోకుడికి విద్య - యుద్ధకళలు నేర్చుకునే ఏర్పాటుచేశాడు తండ్రి. కొడుకులందరిలోకి పెద్దవాడు సుశీమ్. అందువల్ల అతడినే తన వారసుడిగా ప్రకటించాలని అనుకున్నాడు బిందుసారుడు. కానీ, చురుకైన స్వభావం, కుశాగ్ర బుద్ధితో అశోకుడు సత్వరమే అన్ని విషయాలలో ఉన్నతంగా రాణిస్తూ వచ్చాడు. దానితో సుశీమ్‌లో అసూయ పెరిగింది. ప్రతి విష యంలో ప్రతిసారి అశోకుణ్ణి చిన్నబుచ్చడం, తక్కువ చేసి మాట్లాడడం, దాసీ పుత్రుడనడం చేస్తూ వచ్చాడు. అశోకుడి ప్రతిభా పాటవాలకు ముగ్ధులైన మంత్రులు అశోకుడే కాబోయే రాజు అని నిర్ణయించుకున్నారు. అదే విషయం రాజు బిందుసారుడికి చెప్పారు. కానీ, ఆయన నిర్ణయం వేరుగా ఉంది. పెద్దవాడు సుశీమ్ ఉండగా రాజ్యాధికారం మరొకరికి కట్టబెట్టడం కుదరదు కదా? అన్నది ఆయన ఆలోచన.

అశోకుడు తన పరివారాన్ని, సైన్యాన్ని తీసుకుని ఏనుగు మీద ఉజ్జయినీకి బయలుదేరాడు. మార్గమధ్యంలో విదిశానగరం వచ్చింది. అక్కడ విశ్రమించి వెళదామని ఆగాడు. విడిది ఏర్పాటు చేసుకున్నాడు. విదిశా చాలా అందమైన నగరమే కాదు, ధ వంతుల నగరం కూడా! యువరాజు అశోకుడు బసచేశాడని తెలిసి, నగరంలోని ధనిక స్వాములందరూ అతని దర్శనం కోసం రాసాగారు. ముఖ్యంగా నగర ప్రముఖుడైన వ్యాపారి ధనిరామ్ తన కూతురు దేవిని వెంటబెట్టుకుని వచ్చాడు. యువరాజును పరిచయం చేశాడు. అశోకుడు, దేవి ఒకరిపై ఒకరు మనసు పారేసుకున్నారు. విషయం గ్రహించి ధనిరామ్ సంతోషంగా వారి పెండ్లి చేశాడు. యువరాజుతో పెళ్లి - అంటే, ఇంకా ఆలోచించేది ఏముంటుంది? ఆ రోజుల్లో - మాటల్లో తెలిసిందేమంటే దేవి శాక్యగణానికి చెందిన కన్యనే. ఆమె పూర్వీకులెప్పుడో విదిశాకు వచ్చి స్థిరపడి, వ్యాపారస్తులుగా మారారు. దేవి అప్పటికే బౌద్ధధర్మం ఆచరించేది, అశోకుడు బౌద్ధం స్వీకరించడం వెనక రెండు కారణాలున్నాయని చెపుతారు. ఒకటి: కళింగ యుద్ధ బీభత్సంతో మనసు వికలం కావడం. రెండవది: బౌద్ధమతావలంబి అయిన భార్య దేవి ప్రభావం- విదిశలో కొంతకాలం ఆగిన అశోకుడు తన రాణి విదిశా మహాదేవిని వెంటబెట్టుకుని తన పరివారగణంతో సహా ఉజ్జయినీ చేరుకున్నాడు. అక్కడ అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థల్ని తన బుద్ధి కుశలతతో చక్కదిద్దాడు.

అశోకుడి వివాహం దేవితో జరిగి సంవత్సరం తిరిగింది. వారికి ఒక పుత్రుడు కలిగాడు. అతని పేరు మహింద (మహేంద్ర) అని పెట్టారు. రెండేండ్ల తర్వాత వారికి ఒక కూతురు పుట్టింది. ఆమె పేరు సంఘమిట్ట (సంఘమిత్ర) అని పెట్టారు. వీరిద్దరు పెరిగి పెద్దవారై, బౌద్ధభిక్షులుగా మారారు. తండ్రి ఆదేశంతో శ్రీలంక వెళ్లి అక్కడ బౌద్ధాన్ని వ్యాపింపచేశారు. చివరకు దేశాన్నే బౌద్ధదేశంగా మార్చారు. వారు బౌద్ధ ప్రచారకులుగా మారడానికి వారి మీద వారి తల్లి దేవి ప్రభావం ఉండడం సహజం. లేకపోతే రాజభోగాలు, రాజ్యాధికారం వదులుకుని, బౌద్ధానికి జీవితం ఎందుకు అర్పిస్తారు? బౌద్ధంలోని ముఖ్యసూత్రం- శీలం! ఆ బౌద్ధాన్ని పాటించే దేశాన్ని 'శిలాన' అని అన్నారు. కాలక్రమంలో అదే 'సిలోన్' అయ్యింది. ఇటీవలి కాలంలోనే మనం దాన్ని శ్రీలంక - అని అంటున్నాం!

- కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)

కార్పొరేటీకరణే లక్ష్యంగా 'యూజీసీ' దూకుడు



కె.వేణుగోపాల్
9866514577

యూనివర్సిటీల ఏర్పాటుకు ఇదివరకున్న నిబంధనలను సడలిస్తూ కొత్తగా రూపొందించడానికి నిపుణులతో నియమించిన కమిటీ సిఫార్సులను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇటీవల విడుదల చేసింది. "కొత్తగా యూనివర్సిటీని స్థాపించేందుకు కనీసం ఇరవై ఎకరాలు అవసరం. కనీసం మూడువేల మంది విద్యార్థులు ఉండాలి. ఒకవేళ స్థలాన్ని లీజుకు తీసుకోవాలంటే ఆ కాలవ్యవధి కనీసం ముప్పై సంవత్సరాలుం డాలి. అందులో నలభై శాతం ఖాళీ ప్రదేశం ఉండాలి. యూనివర్సిటీ స్థాపించే ప్రాంతం మెట్రోపాలిటన్ నగరం లేదా పర్వత ప్రాంతమైతే పదెకరాల భూమి సరిపోతుంది. వాటిలో మూడెకరాల ఖాళీ స్థలం ఉండాలి. చట్టం అనుమతిస్తే బహుళ అంతస్తుల భవనాలను నిర్మించుకోవచ్చు. ఒకే యాజమాన్యం లేదా వేర్వేరు యాజమాన్యాలకు చెందిన విద్యాసంస్థలు దగ్గరగా ఉంటే క్రీడా మైదానం, జిమ్, గ్రంథాలయం తదితర వాటిని పరస్పరం వినియోగించుకోవచ్చు. ఓపెన్ యూనివర్సిటీకి ఐదెకరాల స్థలం చాలు. ఆఫ్ క్యాంపస్ పెట్టాలనుకుంటే కనీసం ఐదెకరాల విస్తీర్ణం అవసరం" అనే అంశాలు ఆ సిఫార్సుల్లో ఉన్నాయి.

2035 నాటికి 18 నుంచి 25 ఏండ్ల వయసున్న యువతలో యాభై శాతం మంది ఉన్నత విద్యలోకి ప్రవేశించాలనేది నూతన జాతీయ విద్యా విధానం-2020 లక్ష్యం. ప్రస్తుతం ఉన్న స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) 26.3 శాతం. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే మరిన్ని యూనివర్సిటీలు, కళాశాలలు అవసరమనే సాకుతో యూజీసీ ఈ ప్రతిపాదనలను ముందుకు తెచ్చింది. ఈలక్ష్య సాధనకు ప్రభుత్వమే తగినన్ని యూనివర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలి. కానీ ఈ సిఫార్సులు ప్రయివేటు రంగంలో మరిన్ని విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు కావలసిన నిబంధనలను సరళీకృతం చేసినట్లున్నాయి. వీటి ద్వారా ప్రయివేటు రంగంలో మరిన్ని విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావడానికి దోహదం అవుతుంది. దీనివల్ల ఉన్నత విద్య అంగట్లో సరుకయ్యే ప్రమాదం ఉంది. ఎందుకంటే ప్రయివేటు రంగంలోని యూనివర్సిటీలు, డీమ్డ్ యూనివర్సిటీలన్నీ విద్యార్థుల నుంచి పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేయడంతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉంది.



ప్రపంచ వాణిజ్య సంస్థ తెచ్చిన జనరల్ అగ్రిమెంట్ ఆన్ ట్రేడ్ ఇన్ సర్వీసెస్ (గ్యాట్స్) ఒప్పందాలను అమలు చేసే క్రమంలోనే నూతన జాతీయ విద్యా విధానం ముందుకొచ్చింది. అందులో విద్యారంగాన్ని వాణిజ్యీకరణకు కావలసిన సూచనలు, సిఫార్సులు ఎన్నో ఉన్నాయి. అందులో భాగంగానే ఇటీవల యూజీసీ దూకుడుగా అనేక ముసాయిదాలను, రిపోర్టులను ప్రకటిస్తూ విద్యా వాణిజ్యానికి కావలసిన రంగాన్ని సిద్ధం చేస్తోంది. దేశంలో మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల కొరతను పేర్కొంటూ సంస్థలను మూసివేయటానికి అధికారం కలిగి ఉన్న 'హెచ్‌ఈసీఐ'ను ఏర్పాటు చేయాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. "ప్రతిపాదిత భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్‌ఈసీఐ-హెకీ) బిల్లు గణనీయమైన అధికారాలను కలిగి ఉంటుంది. ఇందులో డిగ్రీ ప్రదానం చేసే అధికారాన్ని మంజూరు చేయటం, ప్రమాణాలను పాటించటంలో విఫలమైన సంస్థలను మూసివేయటం వంటివి ఉంటాయి. ఇది ఉన్నత విద్యపై రాష్ట్రాల నియంత్రణను తొలగిస్తుంది. మౌలిక సదుపాయాలు లేదా అధ్యాపకుల కొరతతో బాధపడుతున్న గ్రామీణ ప్రాంతాల్లోని సంస్థలను మూసివేయటానికి అధికారం వస్తుంది. దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో పరోక్షంగా ప్రయివేటీకరణకు ఆజ్యం పోస్తుందని" పార్లమెంటరీ ప్యానల్ వ్యతిరేకిస్తోంది.

ఇటీవల యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) యూనివర్సిటీలు, కాలేజీలలో టీచర్లు, అకడమిక్ సిబ్బంది నియామకం, ప్రమోషన్, ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణకు కనీస అర్హతలు పేరిట కొత్త నిబంధనల ముసాయిదా విడుదల చేసింది . దేశంలోని ఉన్నత విద్యా సంస్థలపై అదుపు పెంచుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మరో ప్రయత్నమిది. దేశంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామకం ఎలా జరగాలో ఈ ముసాయిదా నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. వీసీల పరిశీలన, ఎంపిక కమిటీల ఏర్పాటు నిబంధనలను మార్చడం కోసం ఇవి ఉద్దేశించబడ్డాయి. ప్రస్తుతం ఈ కమిటీలలో ముగ్గురు సభ్యులు-యూజీసీ ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనగా ఛాన్సలర్ ప్రతిపాదించిన సభ్యులు, యూనివర్సిటీ సిండికేట్-సెనేట్/ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతినిధి వుంటున్నారు. ఈ మార్పులు రాష్ట్ర ప్రభుత్వానికి ఏ పాత్ర లేకుండా చేసేవిగానూ ఉంటూ, కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు సంక్రమించేలా ఉన్నాయి.

మోడీ సర్కారు ప్రతిపాదించిన భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్‌ఈసీఐ-హెకీ) బిల్లుపై పార్లమెంటరీ ప్యానెల్ ఆందోళనను వ్యక్తం చేసింది. ఈ బిల్లు.. విద్యపై రాష్ట్రాల నియంత్రణను తొలగిస్తుందనీ, ప్రయివేటీకరణకు ఆజ్యం పోస్తుందని వివరించింది. ఏకీకృత నియంత్రణ సంస్థకు సంబంధించి అన్ని రాష్ట్రాలకూ తగిన ప్రాతినిథ్యం ఉండేలా విద్యా మంత్రిత్వ శాఖ నిర్ధారించాలనీ, అదనపు కేంద్రీకరణ ఉండొద్దని ప్యానెల్ సూచించింది. తొంభై శాతం కంటే ఎక్కువమంది విద్యార్థులను విద్యావంతులను చేసే రాష్ట్ర విశ్వవిద్యాలయాలు జాతీయ, రాష్ట్ర స్థాయి నిబంధనల మధ్య ఎలా చిక్కుకున్నాయో కమిటీ నొక్కి చెప్పింది.

విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉపాధ్యాయుల నియామకం అంశంలో యూజీసీ ముసాయిదా నిబంధనలపై ఆరు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల విద్యా మంత్రులు ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలలో వైస్-ఛాన్సలర్ల(వీసీ) నియామకంలో రాష్ట్రాలకు కీలక పాత్రను అప్పగించాలని వారు కేంద్రాన్ని, యూజీసీని కోరారు. ఈ మేరకు తెలంగాణ, కేరళ, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, జార్ఖండ్ మంత్రులు బెంగళూరులో సమావేశమై.. సహకార సమాఖ్యవాదం స్ఫూర్తితో రాష్ట్రాల సహకారంతో నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలనీ, నియమాలను రూపొందించాలని డిమాండ్ చేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. తెలంగాణ విద్యా కమిషన్ కూడా ఉన్నత విద్యలో మార్పులు చేసే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని సమర్థించిన విషయం గమనించాలి.

విద్యా వ్యాపారం సజావుగా జరగడానికి విద్యా పెట్టుబడిదారులకు ఎటువంటి నిబంధనలు, ఆంక్షలు, చట్టాలు ఉండకూడదు. అధ్యా పకులు, విద్యార్థులకు ఎటువంటి హక్కులు ఉండరాదు. భవిష్యత్తులో ప్రజా ఉద్యమాల ఒత్తిడికి లొంగి ప్రభుత్వాలు నిబంధనలు, ఆంక్షలు పెట్టకుండా స్వతంత్ర నియంత్రణ సాధికార సంస్థకు అప్పగించాలని జాతీయ విద్యావిధానం సూచిస్తోంది. అలాగే ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలను సమానంగా చూడాలని, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఇచ్చే రాయితీలను ప్రయివేటు విద్యాసంస్థలకు కూడా ఇవ్వాలని కూడా చెప్తోంది. ఇక విద్యా వ్యాపారానికి అవసరమైన చట్టాలు, యంత్రాంగాలు తయారు కావాలి. విద్యా ప్రయోజనాలను, పరిశోధనలను మార్కెట్ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చాలి. అందుకే ఇప్పుడున్న చట్టాలు, నిబంధనలు, వ్యవస్థలను మార్చాల్సి ఉంటుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం దూకుడుగా ఉన్నత విద్యలో అనేక మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలను ముందుకు తెస్తోంది.

ప్రపంచీకరణకు అధికార కేంద్రీకరణ అవసరం. ఇంకా ప్రభుత్వ విద్యాసంస్థలను, ప్రయివేటు విద్యాసంస్థలను సమానంగా చూడాలని, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఇచ్చే రాయితీలను ప్రయివేటు విద్యాసంస్థలకు ఇవ్వాలని, దేశీయ విద్యాసంస్థలకు ఇచ్చే రాయితీలు అన్ని విదేశీ విద్యాసంస్థలకు ఇవ్వాలనేది జాతీయ విద్యా విధానం చెప్తోంది.ప్రయివేటు విశ్వవిద్యాలయాలు, విదేశీ విశ్వవిద్యాలయాలు సామాజిక న్యాయం, సమానత్వం పట్టించుకోవనే విమర్శలు వస్తాయనే ఆలోచనతోనే స్కాలర్‌షిప్పులు, రుణాల భావన తెస్తోంది.

యునెస్కో,ప్రపంచ బ్యాంకు నియమించిన టాస్క్‌ఫోర్స్ నివేదిక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఉన్నతవిద్యను పరిశీలించింది. అభివృద్ధి చెందిన దేశాల్లో ఉన్న ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలు వెనుకబడిన దేశాల్లో నాణ్యతలేని కోర్సులు అందిస్తున్నాయని తెలిపింది. అంటే విదేశీ విశ్వవిద్యాలయాలు దేశంలోకి వస్తే అవి ఈ విద్యనే ఇస్తాయని అర్థమవుతుంది. అయినా మన పాలకులు పట్టించుకోకుండా నాణ్యత గల విద్యను విదేశీ సంస్థలే ఇస్తాయని నమ్మ పలుకుతున్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ఆకర్షణీయమైన పదజాలం, మభ్యపెట్టే లక్ష్యాలతో జాతీయ విద్యా విధానం -2020ని ముందుకు తెచ్చింది ఈ పాలసీ మొత్తం విద్యారంగాన్ని ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ చేసి విద్యార్థులను వినియోగదారులను చేస్తుంది. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులు, విద్యావేత్తలు, విద్యార్థులు అధ్యాపకులు ఉమ్మడిగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

> విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉపాధ్యాయుల నియామకం అంశంలో యూజీసీ ముసాయిదా నిబంధనలపై ఆరు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల విద్యా మంత్రులు ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలలో వైస్-ఛాన్సలర్ల(వీసీ) నియామకంలో రాష్ట్రాలకు కీలక పాత్రను అప్పగించాలని వారు కేంద్రాన్ని, యూజీసీని కోరారు. ఈ మేరకు తెలంగాణ, కేరళ, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, జార్ఖండ్ మంత్రులు బెంగళూరులో సమావేశమై.. సహకార సమాఖ్యవాదం స్ఫూర్తితో రాష్ట్రాల సహకారంతో నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలనీ, నియమాలను రూపొందించాలని డిమాండ్ చేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. తెలంగాణ విద్యా కమిషన్ కూడా ఉన్నత విద్యలో మార్పులు చేసే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని సమర్థించిన విషయం గమనించాలి.

దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

24 గంటల్లో బీహార్ గ్యాంగ్ అరెస్ట్

- రంగంలోకి టాస్క్‌ఫోర్సు బృందాలు ● నిందితుల సీడీఆర్ డేటా పరిశీలన ● 1.40కిలో బంగారు ఆభరణాలు, 710క్యారెట్ల డైమండ్స్,215గ్రాముల సిల్వర్, నగదు స్వాధీనం ● వివరాలు వెల్లడించిన సీపీ ఆనంద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో సంచలనం రేపిన దోపిడీ కేసును నారాయణగూడ, ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు ఛేదించారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 1.40కిలోల బంగారు ఆభరణాలు, 710క్యారెట్ల డైమండ్స్, 215గ్రాముల సిల్వర్‌తోపాటు విదేశీ కరెన్సీ, రూ.20లక్షలు స్వాధీనం చేసుకున్నారు. గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సీసీసీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. బీహార్‌కు చెందిన మోల్ను ముఖియా, సుశీల్ ముఖియా పాత నేరస్తులు. సులువుగా డబ్బులు సంపాదించాలన్న ఆశతో పథకం ప్రకారం మార్వాడీలు, జైన్‌లతోపాటు సంపన్నులను టార్గెట్ చేస్తారు. వారివద్ద సర్వెంట్స్‌గా, సెక్యూరిటీ గార్డులుగా, వంటమనిషిగా లేదా చిన్నచిన్న పనివాళ్లుగా చేరుతున్నారు. యజమానుల నమ్మకాన్ని సంపాదించి ఆ తర్వాత అదును చూసుకుని దోపిడీలకు పాల్పడుతున్నారు. అవసరమైతే హత్యలకు వెనుకాడరు. దోపిడీ సొమ్ముతో సొంత గ్రామాలకు పారిపోతారు. ఇదే తరహాలో హిమాయత్‌నగర్ మినర్వా హోటల్ గల్లీలో నివాసముంటున్న రోహిత్ కేడియా అనే వ్యాపారిని టార్గెట్ చేశారు. అతని ఇంట్లో మోల్ను ముఖియా, అభయక్ కేడియా సర్వెంట్స్‌గా చేరారు. కొన్నాళ్లపాటు నమ్మకంగా పనిచేసిన నిందితులు కొద్దినెలల కిందట పని మానేసి వెళ్లిపోయారు. ఆ తర్వాత తిరిగి హైదరాబాద్‌కు వచ్చిన నిందితులు బసంతి అర్కి అనే స్నేహితునితో కలిసి రోహిత్‌ను కలిశారు. అప్పటికే రోహిత్ తన దగ్గరి బంధువు పెండ్లి పనుల్లో బిజీగా ఉన్నారు. ఇంట్లో మరికొంత మంది పనివారున్నారు. ఈ క్రమంలో బీహార్ నుంచి వచ్చిన వారిని(నిందితులను) పెండ్లి పనులు చూసుకోండని చెప్పాడు. పెండ్లికి హాజరయ్యేందుకు రోహిత్ కేడియా కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్‌కి వెళ్లారు. అదే అదనుగా భావించిన మోల్ను ముఖియా దోపిడీకి స్కెచ్ వేశాడు. ఈనెల 11న తెల్లారుజామున ఇంట్లోని బంగారు ఆభరణాలు, డైమండ్స్, విదేశీ కరెన్సీతోపాటు విలువైన వస్తువులను, రూ.20లక్షలు ఎత్తుకెళ్లారు. ఇంట్లో దోపిడీ జరిగినట్టు గుర్తించిన రోహిత్ మేనేజర్ అభయ్ కేడియా విషయాన్ని దుబాయ్‌లో ఉన్న రోహిత్‌కు చెప్పాడు. అతని సూచనలతో నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న సీపీ నారాయణగూడ సివిల్ పోలీసులతోపాటు టాస్క్‌ఫోర్స్ బృందాలను రంగంలోకి దించారు.



దోపిడీ జరిగిన పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలతోపాటు నిందితుల సీడీఆర్(సెల్‌ఫోన్ డేటా)ను పరిశీలించారు. నిందితులు సికింద్రాబాద్ నుంచి రైలులో పారిపోతున్నట్టు గుర్తించి వారిని పట్టుకునేందుకు ప్రత్యేకంగా మరో మూడు బృందాలను అప్రమత్తం చేశారు. అందులో ఒక టీమ్‌ను భూపాల్, మరో టీమ్‌ను నాగ్‌పూర్, ఇంకో టీమ్‌ను పట్నాకు విమానంలో పంపించారు. రైల్వే జీఆర్‌పీ టీమ్స్‌ను సైతం అప్రమత్తం చేసి నిందితులను నాగ్‌పూర్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఈ బీహార్ ముఠాసభ్యులు 2024లో దోమల్‌గూడలో ఓ వృద్ధురాలిని హత్యచేసి దోపిడీకి పాల్పడిన కేసులో ప్రధాన నిందితులు. అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్నారు. దోపిడీ చేసిన వస్తువుల విలువ మార్కెట్‌లో దాదాపు రూ.5కోట్లకుపైగా ఉంటుంది. 24గంటల్లో నిందితులను పట్టుకుని, కేసును ఛేదించినందుకు నారాయణగూడ సివిల్ పోలీసులను, టాస్క్‌ఫోర్సు పోలీసులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. నగరంలో ఇండ్లను, దుకాణాలను అద్దెకిచ్చే వారితోపాటు ఇంట్లో పనివారిగా పెట్టుకునే వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని, వారి పూర్తి వివరాలు తీసుకోవాలని సీపీ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామీ, అదనపు డీసీపీలు ఏ.శ్రీనివాస్, జే.నర్సయ్య, ఏసీపీ శంకరయ్య, నారాయణగూడ, టాస్క్‌ఫోర్స్ సీఐలు తదితరులు పాల్గొన్నారు.

INCON ENGINEERS LIMITED

B-6/3, I.D.A., UPPAL, HYDERABAD-500039. CIN : L74210TG1970PLC001319

31, డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసినత్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసినతొమ్మిది నెలలు 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసినవార్షికం 31-03-2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	24.27	3.88	31.55	11.51	24.06
2	కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (పన్నుకు ముందు మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలు)	(7.00)	(13.60)	(31.50)	(38.34)	(47.17)
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల ముందు)	(7.00)	(13.60)	(31.50)	(38.34)	(47.17)
4	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(7.00)	(13.60)	(31.50)	(38.34)	(47.17)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(7.00)	(13.60)	(31.50)	(38.34)	(47.91)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	432.71	432.71	432.71	432.71	432.71
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ / డైల్యూటెడ్	(0.16)	(0.31)	(0.73)	(0.89)	(1.09)

ముఖ్యాంశాలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌తో దాఖలుచేయబడిన ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం. త్రైమాసిక ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com, www.cse-india.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.incon.in వద్ద అందుబాటులో ఉంటాయి. దిగువ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి కూడా వివరాలను పొందవచ్చును.
2. పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 13, ఫిబ్రవరి, 2025 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
సం/-
హిమ బిందు సాగల
డైరెక్టర్
DIN:09520601

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-02-2025

STEADFAST CORPORATION LIMITED

Regd. Office: 8-2-293/82/J/B-60, Journalist Colony, Jubilee Hills, Hyderabad - 500033 Telangana
CIN: L74999TG1995PLC037139, Website: www.steadfastcorp.in, Email ID: steadfastcorp@gmail.com.

31.12.2024తో ముగిసిన 3వ త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం 31st Dec, 2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన తొమ్మిది నెలలు 31st Dec, 2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31st Dec, 2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31st Dec, 2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన తొమ్మిది నెలలు 31st Dec, 2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31st Dec, 2023 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	20.89	67.73	6.88	20.89	67.73	8.15
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు / లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	-0.55	3.54	-21.91	-0.55	3.54	-21.92
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల & / లేదా అసాధారణ ఐటెంల తరువాత)	-0.55	3.54	-21.91	-0.55	3.54	-21.92
4	పన్నుకు తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంల తరువాత)	-0.77	2.17	-21.99	-0.77	2.17	-22.00
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-0.77	2.17	-21.99	-0.77	2.17	-22.00
6	ఈక్విటీ వాటా మూలధనం	713.10	713.10	713.10	713.10	713.10	713.10
7	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	345.97			349.81		
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
	(ఎ) బేసిక్	-0.01	0.03	-0.31	-0.01	0.03	-0.31
	(బి) డైల్యూటెడ్	-0.01	0.03	-0.31	-0.01	0.03	-0.31

గమనికలు:
1) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 13 ఫిబ్రవరి, 2025న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.steadfastcorp.in పై అందుబాటులో వుంటాయి.

బోర్డు ఆదేశాల మేరకు
For Steadfast Corporation Limited
సం/-
కీసర వివేక్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 07907507

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-02-2025


19న ముట్టడి కార్యక్రమం రద్దు

- విడుదలైన టీవీవీపీ ఆస్పత్రుల కాంట్రాక్ట్ కార్మికుల బడ్జెట్ : ఏఐటీయూసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీవీవీపీ ఆస్పత్రుల కాంట్రాక్ట్ కార్మికుల బడ్జెట్ రిలీజ్ అయినందున 19న ముట్టడి కార్యక్రమం రద్దు చేసుకున్నట్టు ఏఐటీయూసీ తెలిపింది. ఈ మేరకు గురువారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎం. నరసింహ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టు శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల ఏడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నందున కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఫిబ్రవరి 10న నోటీసు అందజేసినట్టు తెలిపారు. గురువారం కార్మికుల జీతాల కోసం ఆరు నెలల బడ్జెట్‌ను విడుదల చేయడంతో ముట్టడి కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నట్టు వివరించారు.

Vijay TEXTILES LIMITED



www.vijaytextiles.in

FURNISHINGS | UPHOLSTERY | BED-LINEN

Registered Office: Surya Towers, Ground Floor, 104, Sardar Patel Road, Secunderabad, Telangana - 500 003.
Tel: 27848479 / 27844086. Facsimile: +91 40 2784 6849
E-Mail: info@vijaytextiles.in
CIN: L18100TG1990PLC010973

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు మూడు నెలల కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1.	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	231.90	308.15	436.14	1398.96
2.	పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/ (నష్టం)	(418.58)	(838.96)	(348.87)	(1344.56)
3.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	(418.58)	(1917.90)	(331.73)	(2352.24)
4.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(418.58)	(1895.06)	(331.73)	(2329.40)
5.	ఈక్విటీ వాటా మూలధనం (రూ.10/- చొప్పున)	1830.05	1830.05	1830.05	1830.05
6.	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-
7.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ. 10/- చొప్పున) 1) బేసిక్: 2) డైల్యూటెడ్:	(2.29) (2.29)	(10.48) (10.48)	(1.81) (1.81)	(12.85) (12.85)
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తర్వాత) (రూ. 10/- చొప్పున) 1) బేసిక్: 2) డైల్యూటెడ్:	(2.29) (2.29)	(10.48) (10.48)	(1.81) (1.81)	(12.85) (12.85)

గమనిక: 1) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: (www.bseindia.com) పై అందుబాటులో ఉన్నాయి. 2) గత త్రైమాసికాలు/ సంవత్సరం యొక్క అంకెలు అనువైన ప్రస్తుత సంవత్సరపు ప్రజెంటేషన్‌కు సంబంధించి అవసరమైనచోట రీగ్రూప్ మరియు రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.

సం/-
విజయ్ కుమార్ గుప్త
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 13-02-2025

KERNEX MICROSYSTEMS (INDIA) LTD.

(AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY CIN:L30007TG1991PLC013211)
Regd. Office: Plot No.38 (part) to 41, Hardware Park, TSIIC Layout, Survey No.1/1, Kancha Imarat, Raviryal Village, Maheswaram Mandal, Ranga Reddy Dist, Hyderabad – 501 510. Tel: +91 8434-667600, Email: acs@kernex.in

31,డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితికి ఆడిట్‌చేయని (స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్) ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9నెలలు 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9నెలలు 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి
1.	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	3,729.91	10,807.71	924.76	3,713.73	10,752.87	881.19
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	708.02	1,819.42	(345.05)	707.16	1,730.49	(851.01)
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	708.02	1,819.42	(345.05)	707.16	1,730.49	(851.01)
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	714.37	1,840.78	(350.49)	713.51	1,751.85	(856.45)
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	714.37	1,840.78	(350.49)	715.93	1,754.19	(759.14)
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1,675.94	1,675.94	1,675.94	1,675.94	1,675.94	1,675.94
7.	గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	---	12,380.26	---	---	---	---
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున) (ఎ) బేసిక్	4.26	10.98	(2.24)	4.29	10.53	(5.44)
	(బి) డైల్యూటెడ్	4.26	10.98	(2.24)	4.29	10.53	(5.44)

గమనికలు: 1) పై పేర్కొన్న ఫలితాలు 13,ఫిబ్రవరి,2025 తేదీన ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 13,ఫిబ్రవరి,2025 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం/ తొమ్మిది నెలల కాలపరిమితికి సంబంధించిన స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి సంబంధించిన వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com నందు మరియు ఎన్ఎస్ఇ యొక్క లిమిటెడ్: www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.kernex.in నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For KERNEX MICROSYSTEMS (INDIA) LIMITED
సం/-
ఎం.బి.నారాయణ రాజు
పూర్తికాలిక డైరెక్టర్
DIN - 07993925

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-02-2025

CUBEX TUBINGS LIMITED

CIN: L27109TG1979PLC002504
Registered Office:1-7-27 to 34, 2nd Floor, Shyam Towers, United Building Complex, Sarojini Devi Road, Secunderabad - 500003 Telangana, India. Email:info@cubextubings.com

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR QUARTER & NINE MONTHS ENDED 31st December, 2024

(₹ in Lakhs)

Particulars	3 months Ended current year 31.12.2024 Unaudited	Year to date Figures 31.12.2024 Unaudited	Corresponding 3 Months ended in the previous year 31.12.2023 Unaudited
Total income from operations (net)	7276.37	18289.52	17101.04
Net Profit/(Loss) for the period (Before tax, Exceptional and/or extraordinary items)	234.40	528.50	433.00
Net Profit/(Loss) for the period (after Exceptional and/or Extraordinary items)	234.40	528.50	433.00
Net Profit/(Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	214.44	435.41	297.28
Total comprehensive income for the period [comprising profit/(Loss) for the period (after tax) And other comprehensive income (after tax)]	214.44	435.41	297.28
Equity Share Capital	1431.89	1431.89	1431.89
Reserves (excluding Revaluation Reserve as shown in the balance sheet of previous year	5493.55	5493.55	5043.89
Earning per Share (of ₹ 10/- each) (for continuing and discontinued operations)			
Basic:	1.50	3.04	2.08
Diluted:	1.50	3.04	2.08

1. The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and other Disclosure Requirements) Regulations, 2015
2. The above Unaudited Financial Results have been reviewed by the Audit Committee and taken on record by the Board of Directors at their meeting held on 13th February, 2025
3. The above results for the quarter ended on 31st December, 2024 are in compliance with the Indian Accounting Standards (Ind-AS) as notified by Ministry of Corporate Affairs. Consequently, results for the quarter ended on 31st December, 2023 have been restated to comply with Ind-AS to make comparable
4. The full format of the Financial Results is available on the Stock exchange websites and on **www.cubextubings.com**

For **CUBEX TUBINGS LIMITED**
Sd/-
VIRENDRA BHANDARI
MANAGING DIRECTOR
DIN: 00062228

Place: Hyderabad
Date: 13th February 2025

SSPDL LIMITED

SSPDL Limited — Building the big picture

(CIN: L70100TG1994PLC018540)
Regd. Office : 3rd Floor, Serene Towers, 8-2-623/A, Road No. 10, Banjara Hills, Hyderabad, Telangana - 500 034.
Telephone No. 040 - 6663 7560, E-mail: investors@sspdl.com, website: www.sspdl.com.

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED DECEMBER 31, 2024 (₹ .in Lakhs)

Particulars	Standalone						Consolidated					
	For the Quarter Ended 31-12-2024 Unaudited	For the Quarter Ended 30-09-2024 Unaudited	For the Quarter Ended 31-12-2023 Unaudited	For the Nine Months Ended 31-12-2024 Unaudited	For the Nine Months Ended 31-12-2023 Unaudited	For the Year Ended 31-03-2024 Audited	For the Quarter Ended 31-12-2024 Unaudited	For the Quarter Ended 30-09-2024 Unaudited	For the Quarter Ended 31-12-2023 Unaudited	For the Nine Months Ended 31-12-2024 Unaudited	For the Nine Months Ended 31-12-2023 Unaudited	For the Year Ended 31-03-2024 Audited
Total income from operations (net)	28.39	164.21	848.89	252.68	2,528.69	2,658.15	28.39	164.40	848.80	252.87	2,528.59	2,658.05
Net Profit / (Loss) for the Period (before Tax, Exceptional items)	(127.03)	(83.25)	272.00	(300.89)	(29.82)	(281.16)	(159.58)	(83.08)	271.39	(346.81)	(32.21)	(283.75)
Net Profit / (Loss) for the Period before tax (after Exceptional items)	(127.03)	(83.25)	272.00	(300.89)	(29.82)	(281.16)	(159.58)	(83.08)	271.39	(346.81)	(32.21)	(283.75)
Net Profit / (Loss) for the Period after tax (after Exceptional items)	(127.03)	(83.25)	272.00	(300.89)	(29.82)	(281.16)	(159.58)	(83.08)	271.39	(346.81)	(32.21)	(283.75)
Total Comprehensive Income for the Period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(127.03)	(83.25)	272.00	(300.89)	(29.82)	(281.16)	(159.58)	(83.08)	271.39	(346.81)	(32.21)	(283.75)
Equity Share Capital	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93
Other Equity (excluding Revaluation Reserve)	-	-	-	-	-	(1,343.44)	-	-	-	-	-	(896.05)
Earnings Per Share (after Extraordinary items) (Face Value of ₹ 10/- each)												
Basic	(0.98)	(0.64)	2.10	(2.33)	(0.23)	(2.17)	(1.23)	(0.64)	2.10	(2.68)	(0.25)	(2.19)
Diluted	(0.98)	(0.64)	2.10	(2.33)	(0.23)	(2.17)	(1.23)	(0.64)	2.10	(2.68)	(0.25)	(2.19)

Note: Note: The above is an extract of the detailed format of Quarterly Standalone and Consolidated Financial Results filed with the Stock Exchange under regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Standalone and Consolidated Financial Results are available on BSE Limited website www.bseindia.com and company's website www.sspdl.com

1. The above financial results were reviewed by the Audit Committee and approved and taken on record by the Board of Directors at their respective meeting held on 13th of February, 2025 and the financial results for the quarter and nine months ended December 31, 2024 have been reviewed by the Statutory Auditors of the Company.
2. Figures for the prior period / year have been regrouped and / or reclassified wherever considered necessary.

For **SSPDL LIMITED**
Sd/-
PRAKASH CHALLA
CHAIRMAN AND MANAGING DIRECTOR
(DIN 02257638)

Place: Hyderabad
Date : 13.02.2025

కలిసి పనిచేద్దాం

వాషింగ్టన్ : అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్ వాల్ట్జ్, ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్‌తో ప్రధాని నరేంద్రమోడీ సమావేశమయ్యారు. ఫ్రాన్స్‌లో రెండు రోజుల పర్యటన ముగించుకుని గురువారం ఆయన అమెరికా చేరుకున్నారు. ఈ పర్యటనలో ఆయన అధ్యక్షుడు ట్రంప్‌తో పాటూ ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామిలతో సహా పలువురు నేతలతో భేటీ అయ్యే అవకాశముంది. వరుస ద్వైపాక్షిక సమావేశాల్లో భాగంగా మైఖేల్ వాల్ట్జ్, తులసి గబ్బార్డ్‌తో మోడీ విడివిడిగా సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య గల వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఇరు దేశాల మధ్య తీవ్రవాద నిరోధక కార్యకలాపాల్లో నిఘా సహకారాన్ని మరింత పెంచాల్సిన అంశంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. సైబర్ భద్రతతో సహా ముంచుకువస్తున్న పలు ముప్పులను ఎదుర్కొనడంలో కూడా సహకారం వుండాలని పేర్కొన్నారు. అమెరికా అత్యున్నత నిఘా అధికారిగా బాధ్యతలు చేపట్టిన హిందూ అమెరికన్ తులసి గబ్బార్డ్‌ను మోడీ ఈ సందర్భంగా అభినందించారు. ఈ మేరకు మోడీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని కోరారు. అమెరికా అధ్యక్షుడి అతిథి గృహమైన బ్లెయిర్ హౌస్‌లో బస చేసిన మోడీ భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 2 గంటలకు అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అవుతున్నారు. అనంతరం ఇరువురు నేతలు కలిసి సంయుక్త పత్రికా సమావేశంలో పాల్గొంటారని వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది.

సంకెళ్లువేసితీసుకొస్తున్నాపట్టదా?

ప్రధాని మోడీ తమాషాగా చూడటం దుర్మార్గం

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలో ఏఐపీఎస్ఓ జాతీయ నేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అమెరికాలో బతకడానికి ఏజెంట్లు, దళారుల ద్వారా వెళ్లి మోసపోయిన భారతీయులను యుద్ధ ఖైదీల మాదిరిగా కాళ్లకు, చేతులకు సంకెళ్లు వేసి తీసుకొచ్చి ఇక్కడ వదిలేస్తుంటే ప్రధాని మోడీ తమాషాగా చూడటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్సీ, ఏఐపీఎస్ఓ జాతీయ నేత కె.యాదవరెడ్డి, ఏఐపీఎస్ఓ జాతీయ అధ్యక్ష వర్గసభ్యులు దిడ్డి సుధాకర్ విమర్శించారు. ఉక్రెయిన్‌లో యుద్ధం ఆపి భారతీయులను విమానాల్లో తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రధాని మోడీ.. అమెరికాలో ఇన్‌లీగల్‌గా ఉంటున్న ఐదారు వేల మందిని గౌరవంగా తీసుకురాలేరా? అని నిలదీశారు. అక్కడకు బతకడానికి వెళ్లిన వారిపై బీజేపీ వాళ్లు క్రిమినల్స్ అని ముద్ర వేయడమేంటని ప్రశ్నించారు. అక్కడకు వెళ్లిన వారిలో ఎక్కువగా అప్పులు చేసిన వెళ్లినవారు, గుజరాతీయులు ఉన్నారని తెలిపారు. వారికి బేడీలు వేసి తీసుకు రావడాన్ని తప్పుబట్టారు. అమెరికాలోని మన ఎంబసీ ద్వారా దేశానికి తీసుకొచ్చే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను కాపాడాలని కోరారు. గురువారం హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో ట్రంప్ సర్కారు తీరుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలెన్ మస్క్ సంస్థల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఐదారు లక్షల మంది పనిచేస్తున్నారనీ, వారిని సగానికి కుదించడంలో భాగంగా వలసదారులను తిరిగి పంపాలని ట్రంప్‌పై ఒత్తిడి తీసుకొచ్చారని తెలిపారు. అందులో భాగంగానే భారతీయులను అక్కడ నుంచి క్రిమినల్స్ మాదిరిగా తరలిస్తున్నారని వాపోయారు. భారతీయ యువత 30,40 ఏండ్లుగా అమెరికా దేశ అభివృద్ధికి దోహద పడుతున్న తీరును వివరించారు. బతకడానికి అమెరికా వెళ్లిన భారతీయులను అవమానకరంగా తిరిగి పంపుతుంటే కొందరు బీజేపీ తొత్తులు ట్రంప్ చర్యలను సమర్థించడం దుర్మార్గమన్నారు. వారంతా ఏజెంట్లు, దళారులను నమ్మి మోసపోయిన వారేనని చెప్పారు. వారు క్రిమినల్స్ కాదనీ, ఈ దేశంలో తాము చదువుకున్న చదువులకు సరైన వసతులు లేక ఉపాధిని వెతుక్కుంటూ అమెరికా వెళ్లినవారని గుర్తుచేశారు. వారికి సరైన సౌకర్యాలు, వసతలు కల్పిస్తే విదేశాలకు పోవాల్సిన అవసరం ఏమొస్తుందని ప్రశ్నించారు. స్టీలు, అల్యూమినియం పన్ను వేసి మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే కుట్రకు ట్రంప్ పూనుకున్నారని విమర్శించారు. దీన్ని ఖండించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ నిరసనలో ఏఐపీఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్, ప్రధాన కార్యదర్శి జి.నాగేశ్వర్‌రావు, కాచం సత్య నారాయణ, రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, రాష్ట్ర నాయకులు వి.జయలక్ష్మి, ఉమా మహేశ్, జేకే.శ్రీనివాస్, పోలగాని రవికిషోర్, కిరణ్, హసన్, నరేంద్ర ప్రసాద్, రజాక్, అర్షద్, సమత, జగన్‌మోహన్, ఎమ్‌డీ.జావిద్, వైవీ.సుధావన్ కుమార్ పాల్గొన్నారు.

ఆసియా కుబేర కుటుంబాల్లో అంబానీ టాప్

ముంబయి : ఆసియాలోనే అత్యంత కుబేరుల్లో ముకేశ్ అంబానీ కుటుంబం టాప్‌లో ఉంది. అగ్రశ్రేణి 20 మంది కుబేరుల్లో భారత్‌కు చెందిన ఆరు కుటుంబాలు ఈ జాబితాలో చోటు సంపాదించుకున్నాయని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఈ జాబితాలో మిస్త్రీ, జిందాల్, బిర్లా, బజాజ్, హిందుజా కుటుంబాలు ఉన్నాయి. అంబానీ ఫ్యామిలీ సంపద ఏకంగా 90.5 బిలియన్ డాలర్లు (రూ.7.86 లక్షల కోట్లు)గా ఉంది. రెండో స్థానంలో థాయ్‌లాండ్‌కు చెందిన చీరావనోండ్ కుటుంబం రూ.3.70 లక్షల కోట్లుగా నమోదయ్యింది. కాగా.. అంబానీ కుటుంబ సంపదలో దాదాపు ఇది సగం కంటే తక్కువ. ఈ జాబితాలో నాలుగు, ఏడు, తొమ్మిదవ స్థానాల్లో భారత్ నుంచి మిస్త్రీ కుటుంబం, జిందాల్ ఫ్యామిలీ, బిర్లా కుటుంబాలు ఉన్నాయి. బజాజ్, హిందుజా కుటుంబాలు వరుసగా 14, 19వ స్థానాలను దక్కించుకున్నాయి.

సంత్ రవిదాస్ జీవితం సమాజానికి మార్గదర్శకం

బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి ముఖేశ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సంత్ రవిదాస్ సమాజ సేవకుడనీ, దేశంలో అస్పృశ్యత నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడని బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ ముఖేశ్ కుమార్ కొనియాడారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. తన కవితల ద్వారా సమాజంలో సమానత్వాన్ని పెంపొందించే సందేశాన్ని ఇచ్చాడని గుర్తుచేశారు. సంత్ రవిదాస్ జీవితం, ఆయన బోధనలు భారతీయ సమాజానికి ఎల్లప్పుడూ మార్గద ర్శకంగా ఉంటాయని చెప్పారు. ఆయనను స్మరించుకునేలా కేంద్ర ప్రభుత్వం సంత్ రవిదాస్ జయంతిని ఘనంగా నిర్వహిస్తోం దన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు జన్ ధన్ ఖాతాలు, విశ్వకర్మ యోజన, ఉపాధి అవకాశాల కల్పన వంటి పథకాలను మోదీ ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. రానున్న ఆరు రోజుల పాటు ప్రతి జిల్లా, మండల స్థాయిలో ఆయన బోధనలను ప్రచారం చేయనున్నట్టు తెలిపారు. సమావేశంలో ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. అంబేద్కర్, చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, ఎస్సీ మోర్చా నాయకుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పల్లె, బస్తీ దవాఖానాల్లో ఓపీ ఎందుకు పడిపోయింది?

- ప్రాథమిక వైద్య సేవలందించడంలో కాంగ్రెస్ సర్కారు విఫలం : వైద్యారోగ్యశాఖ మాజీమంత్రి హరీశ్‌రావు ఆగ్రహం




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పల్లె, బస్తీ దవాఖానాల్లో ఓపీ ఎందుకు పడిపోయింది? అని వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రాథమిక వైద్య సేవలందించడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, దమ్మాయిగూడ మున్సిపాల్టీ కీసర హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌కు తాళం వేసే దుస్థితి వస్తే ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ ఏం చేస్తున్నట్టు? హైదరాబాద్ సహా నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో బస్తీ దవాఖానాల పనితీరు దుర్భరంగా ఉన్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు? అని ప్రశ్నించారు. గతంలో ప్రజల సుస్తీని పల్లె, బస్తీ దవాఖానాలు పోగొడితే వాటికే సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలో 500 బస్తీ దవాఖానాలు, అదే విధంగా గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసిందనీ, బస్తీ దవాఖానాలకు 15వ ఆర్థిక సంఘం ప్రశంసలు వచ్చాయని గుర్తుచేశారు. అదే విధంగా 134 రకాల ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా వైద్యారోగ్య శాఖ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం, వైద్యాధికారుల అలసత్వం, వైద్యులు సమయానికి రాకపోవడం, సాయంత్రం 4 గంటల వరకు సేవలందించాల్సిన బస్తీ దవాఖానాలు మధ్యాహ్నం వరకే మూతపడటం, కొన్ని చోట్ల వైద్యులు వారానికి ఒకసారి మాత్రమే రావడం, ఆదివారం బస్తీ దవాఖానాలకు వైద్య సిబ్బంది రాక తాళం వేసి ఉండటం, బస్తీ దవాఖానాల ద్వారా వచ్చే రోగులకు టెస్టులు నిర్వహించడంలో అలసత్వం, కొన్ని చోట్ల ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడం, మరికొన్ని చోట్ల సర్వర్ సమస్యలు, బీపీ, డయాబెటిస్, థైరాయిడ్ మెడిసిన్స్ సరఫరా చేయకపోవడం తదితర సమస్యలతో ఓపీ తగ్గిందని తెలిపారు. దీంతో పేదలు అనివార్యంగా ప్రయివేటు డయాగ్నస్టిక్ సెంటర్లు, ఆస్పత్రులకు వెళుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించి పేద ప్రజలకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

మిర్చి కనీస మద్దతు ధర రూ.25 వేలివ్వాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ రైతు సంఘం లేఖ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో మిర్చికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.25వేలు ఇవ్వాలని తెలంగాణ రైతుసంఘం కోరింది. ఆ ధరను వ్యాపారులు రూ.12వేలకు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని పేర్కొంది. ఫలితంగా ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఈమేరకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి. సాగర్ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా ఒత్తిడి చేయాలని కోరారు. అంతర్జాతీయంగా ఎగుమతి లేదంటూ వ్యాపారులు ప్రచారం చేస్తూ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు. వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుంచి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెండింతలు చేస్తున్నారని పేర్కొన్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరపపంట క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.15వేలు ఇస్తామని ప్రకటించారనీ, తాజాగా వ్యవసాయ ఖర్చులు పెరగడం వల్ల కనీస మద్ధతు ధరను రూ.25వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది మిరప దిగుబడులు బాగా తగ్గాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎకరాకు 30,40 క్వింటాళు దిగుబడి రావాల్సి ఉండగా క్రిమి, కీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ళకు తగ్గిందని గుర్తు చేశారు. ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చు పెట్టారని తెలిపారు. ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, వరంగల్, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, నల్లగొండ జిల్లాల్లో రైతులు ఆందోళనలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. రైతులు నిల్వ చేసుకునేందుకు తగినన్ని శీతల గిడ్డంగులు రాష్ట్రంలో లేవనీ, ఈ పరిస్థితిని గమనించి ప్రయివేటు శీతల గిడ్డంగులు అధిక రేట్లతో రైతులను దోపిడీ చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలనీ, మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.25,000కు కొనుగోలు చేయాలని కోరారు. నాణ్యతా ప్రమాణాలను నిర్ణయించి అమలు చేయాలనీ, రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

- పురుగుల మందు డబ్బాతో ఎండిన పొలంలో రైతు నిరసన



నవతెలంగాణ-సూర్యాపేట

నీళ్ల లేక పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీటిని విడుదల చేయాలని రైతు, సింగిల్‌విండో మాజీ చైర్మెన్ వేములకొండ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని కుడకుడలోని తన ఎండిన పొలంలో గురువారం పురుగుల మందు డబ్బా పట్టుకుని ఆయన నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా సమయానికి నీటిని ఇచ్చారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నీరు రాక నాలుగెకరాల పొలం ఎండిపోవడం చూసి తట్టుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

600 కిలోల కుళ్లిన చికెన్ స్వాధీనం

- కంటోన్మెంట్‌లో చికెన్ షాప్‌లపై ఆహార భద్రత అధికారుల దాడులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రెండోవార్డు అన్నానగర్‌లోని చికెన్ దుకాణాల్లో ఆహార భద్రత, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా గురువారం దాడులు చేశారు. దాదాపు 600 కిలోల కుళ్లిన చికెన్‌ను నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్టు గుర్తించారు. పూర్తిగా కుళ్లి పాడైపోయిన స్థితిలో ఉన్న చికెన్ విక్రయిస్తున్నట్టు విచారణలో తేలింది. అన్నానగర్‌లో ఎస్ఎస్ఎస్, రవి చికెన్ దుకాణాల్లో 600 కిలోల చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రెండు మూడు నెలలపాటు నిల్వ ఉంచిన చికెన్‌ను తక్కువ ధరకు మద్యం దుకాణాలు, బార్లకు విక్రయిస్తున్నట్టు అధికారులు తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించిన కంటోన్మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులు పాడైపోయిన చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని నియమించాలి

- టీచర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి : టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల సమయంలో విద్యాశాఖ అభివృద్ధికి, టీచర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో నేటికీ విద్యా మంత్రిని నియమించకపోవడాన్ని తప్పుబట్టారు. అలాంటి వాళ్లు విద్యాశాఖను ఏం బాగు చేస్తారని ప్రశ్నించారు. త్వరలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల పరిధిలో యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరారు. పెండింగ్ డీఏలు, మెడికల్ బిల్లులు, ఇతర బకాయిలు రిలీజ్ చేయాలని విన్నవించారు. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ టీచర్ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు.

రైతు కుటుంబాలకు రిజర్వేషన్ కల్పించాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులకు రాజకీయాల్లో, వారి పిల్లలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది. తద్వారా రైతులు తలెత్తుకుని తిరిగేటట్లు చేయాలని కోరింది. గురువారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమాఖ్య నాయకులతో కలిసి అధ్యక్షులు దూదిపాల విజయ్‌పాల్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. రైతులకు కిసాన్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కూలీల కొరత నేపథ్యంలో వ్యవసాయం చేయాలంటే యంత్ర పరికరాలను అవసరమవుతున్నాయని తెలిపారు. ట్రాక్టర్లు, టిల్లర్లను సగం ధరకు సబ్సిడీపై అందజేయాలని డిమాండ్ చేశారు. డ్రిప్, స్ప్రింక్లర్లు సబ్సిడీపై ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. రైతు భరోసా రెండు పంటలకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం...వానాకాలానికి ఎగ్గొట్టిందని విమర్శించారు. సన్నవడ్లకు బోనస్ ఇచ్చి ప్రభుత్వ చేతులు దులుపుకుంటున్నదనీ, దొడ్డు వడ్లకు కూడా ఇవ్వాలని కోరారు. రైతులకు గిట్టుబాటుధర కల్పించాలన్నారు.

ఓఆర్ఆర్ లోపల సదుపాయాల కల్పనకు ప్రణాళిక

సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న కోర్ అర్బన్ ఏరియాను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు, నగరవాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళి కాబద్ధంగా ముందుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన డ్రోన్ సర్వేను కోర్ అర్బన్ ఏరియా మొత్తం నిర్వహించాలని అధికారులకు సూచించారు. నగరంలో గృహాలు, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, మురుగునీటి వ్యవస్థకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని కోరారు. తద్వారా నగరంలో నివాస ప్రాంతాలకు మౌలిక సదుపాయాల విషయంలో అవసరాలకు తగిన విధంగా ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేసే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైతే గూగుల్ సాంకేతిక సహకారాన్ని తీసుకుని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. చెరువుల పునరుద్ధరణ, నాలాల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రధానమైన ఏడు కూడళ్లలో ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేపట్టేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. త్వరలోనే వీటికి టెండర్ల ను పిలువాలని ఆదేశించారు. భూసేకరణ, ఇతర పనులను పూర్తి చేసి వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని అధికారులకు సీఎం సూచించారు.

క్షయ వ్యాధి నియంత్రణకు కృషి

- రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్ కార్యక్రమాలు
- చికిత్స కాలంలో న్యూట్రిషన్ కిట్స్ అందజేస్తున్న ఫార్మా కంపెనీలు : మంత్రి దామోదర రాజనర్సింహ
- ఆయా కంపెనీల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్షయ వ్యాధి విస్తరించకుండా రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఎనిమిది ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులతో వ్యాధిగ్రస్తులకు చికిత్సా కాలంలో న్యూట్రిషన్ కిట్స్‌ను ఉచితంగా అందిస్తున్నాయని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయా కంపెనీల ప్రతినిధులకు మంత్రి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఉచితంగా మందులు, ప్రతి నెలా చికిత్స కోసం రూ.1,000 నగదు అందజేస్తున్నట్టు తెలిపారు. ఆ వ్యాధి నిర్మూలనకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను, యాక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. వంద రోజుల పాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను ప్రభుత్వం నిర్దేశించిన 9 జిల్లాలలో ఉధతంగా కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు.



న్యూట్రిషన్ ఫుడ్‌ను అందిస్తున్న కార్పొరేట్ ఫార్మా కంపెనీలైనా ఆరాజన్ ఫౌండేషన్, ఆప్టిమస్ డ్రగ్స్, బయోలాజికల్-ఈ, గ్లాండ్ ఫార్మా మెట్రో కెమ్, నాట్కో ఫార్మా, గ్రాన్యూల్స్, సన్ ఫార్మాసిటికల్ కంపెనీలను మంత్రి అభినందించారు. ఆ కంపెనీలు రూ.2.80 కోట్ల విలువైన ఫుడ్ బాస్కెట్ (కిట్స్)ను అందిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో (9 జిల్లాలు) 100 రోజులపాటు క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన, యాక్టివ్‌నెస్ ఫైండింగ్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డి, టీబీ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

'వక్ఫ్' బిల్లుపై రగడ

(మొదటిపేజీ తరువాయి)

అభ్యంతరమేమీ లేదని ప్రకటించారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా ప్రతిపక్ష సభ్యులిచ్చిన అసమ్మతి నోట్‌లను జేపీసీ నివేదికకు జత చేయాలని సూచించారు. అనంతరం లోక్‌సభను మార్చి 10 (సోమవారం)కి వాయిదా వేశారు.

రాజ్యసభలోనూ ఇదే వివాదం

రాజ్యసభ ప్రారంభం కాగానే బిల్లుపై నివేదికను రాజ్యసభ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి సభలో ప్రవేశపెట్టారు. నివేదికలో తమ అసమ్మతి నోట్‌లను తొలగించారంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దీంతో సభను చైర్మెన్ జగదీప్ ధన్కర్ 20 నిమిషాలు వాయిదా వేశారు. అనంతరం సభ కార్యకలాపాలు ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాలు నిరసనను కొనసాగించాయి. వారి నిరసనల మధ్యే నివేదిక రాజ్యసభ ఆమోదం పొందింది. దీంతో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.రాజ్యసభలో జేపీసీ నివేదికపై ప్రతిపక్షాల ప్రశ్నలకు కిరణ్ రిజిజు సమాధానమిచ్చారు. తన మంత్రిత్వ శాఖ సభ్యులు జేపీసీ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యారని, ప్రతిపక్షాలు నివేదికను చదివి, ఆపై స్పందించాలని కోరారు. ప్రశ్నలు లేవనెత్తే వారు కూడా జేపీసీ సభ్యులేనన్నారు. అన్ని అసమ్మతి నోట్‌లను నివేదికలో జతచేశామని, నియమాలు ఉల్లంఘించకుండా నివేదికను సభలో పూర్తిగా ప్రవేశపెట్టినట్టు తెలిపారు.

ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ వక్ఫ్ బిల్లుపై సభలో ప్రవేశపెట్టిన జేపీసీ నివేదికను ప్రతిపక్షం అంగీకరించబోదని, ఏ పార్టీ అభిప్రాయాన్నీ పరిగణనలోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. చర్చ కోసం బిల్లును వెనక్కి పంపాలని చైర్మెన్‌ను అభ్యర్థించారు. సభ్యుల అసమ్మతి నివేదిక లేకుండానే జేపీసీ వక్ఫ్ (సవరణ) బిల్లు తుది నివేదికను సమర్పించారన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, అలాంటి నకిలీ నివేదికలను ఎప్పటికీ అంగీకరించబోమని స్పష్టం చేశారు..డీఎంకే ఎంపీ, వక్ఫ్ జేపీసీ సభ్యుడు మహ్మద్ అబ్దుల్లా మాట్లాడుతూ విధివిధానాలు పక్కకు పెట్టి అన్ని సమావేశాలు హడావుడిగా నిర్వహించారన్నారు. ప్రతిపక్షాల సవరణల్లో ఒక్కటి కూడా ఆమోదించలేదని తెలిపారు. జేఎంఎం ఎంపీ మహువా మాంఝీ మాట్లాడుతూ జేపీసీ పక్షపాతంతో వ్యవహరించిందని విమర్శించారు. ప్రభుత్వం వక్ఫ్ భూములపై కన్నేసిందని, ఇదిలాగే కొనసాగితే అన్య మతాల ఆస్తులను సైతం లాగేసుకునే ప్రమాదం ఉందని ఆరోపించారు. ఈ నివేదికకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ వాకౌట్ చేసిందని తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదికను పునఃపరిశీలించి, దానిని నిలిపివేయాలని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు ఇచ్చిన అన్ని సూచనలు తిరస్కరించి, అధికార పార్టీ సూచనలు అంగీకరిస్తే జేపీసీ వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. ఎస్పీ ఎంపీ డింపుల్ యాదవ్ మాట్లాడుతూ ఈ నివేదికకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉన్నాయన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- మద్యం మత్తులో బైక్‌ను ఢీ కొట్టిన లారీ డ్రైవర్
- ఇద్దరి మృతి
- మృతదేహాలతో రోడ్డుపై 3 గంటల పాటు కుటుంబ సభ్యుల ఆందోళన
- పోలీసుల చొరవతో విరమణ



నవతెలంగాణ-దుమ్ముగూడెం

మద్యం సేవించి లారీని నడుపుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో వాహనంపై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం భద్రాచలం-చర్ల ప్రధాన రహదారి భైరగులపాడు గ్రామ శివారులో గురువారం ఉదయం జరిగింది. రెండు రోజుల వ్యవధిలో ముగ్గురు మృతి చెందడంతో గ్రామస్తులు రహదారిపై ఆందోళన చేపట్టారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని సుజ్ఞాపురం గ్రామానికి చెందిన భూక్య హరిబాబు(40) తన ద్విచక్రవాహనంపై భూక్య సోమ్లా (38)ను తీసుకొని చుంచుపల్లిలో జరిగే తమ బంధువులకు చెందిన దశదిన కార్యక్రమాలకు వెళ తున్నారు. ఈక్రమంలో బైరాగులపాడు గ్రామ శివారులో భద్రాచలం నుంచి చర్ల వైపు వస్తున్న లారీ(టీఎస్ 36 టిఏ 0435) డ్రైవర్ మద్యం మత్తులో లారీని అ జాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. దాంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. రోడ్డు ప్రమాదంతో అప్రమత్తమైన లారీ డ్రైవర్ పారిపోయే ప్రయత్నం చేయగా.. స్థానికులు అతన్ని వెంబడించి పట్టుకున్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకోవడంతో పాటు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ మద్యం సేవించి ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలుపుతున్నారు. ఈ ఘటనకు ముందు రోజు మండలంలోని జెడ్ వీరభద్రపురం గ్రామానికి చెందిన కొమరం రాంబాబును చర్ల మండలం రాళ్ల గూడెం వద్ద ఇసుక లారీ ఢీకొని మృతి చెందాడు.

రోడ్డుపై ధర్నాకు దిగిన బాధిత కుటుంబాలు

ఇసుక లారీలు ఢీకొట్టిన ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులు భద్రాచలం-చర్ల ప్రధాన రహదారి రామచంద్రపురం వద్ద ధర్నాకు దిగారు. లారీ యజమానులు ఇక్కడికి రావాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ సుమారు మూడు గంటల పాటు రోడ్డుపై బైటాయించడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సీఐ బొడ్డు అశోక్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలకి చట్టపరంగా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యూరియా ఏదయా..?

(మొదటిపేజీ తరువాయి)

కూడా వ్యవసాయశాఖ అంచనాలు తప్పుతున్నాయి. ఉదాహరణకు ఖమ్మం జిల్లాకు రబీ సీజన్ మొత్తానికి 65వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కావాల్సి ఉండగా ఇప్పటికే 58,056 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశారు. ఫిబ్రవరి ప్రణాళిక ప్రకారం 15వేల మెట్రిక్ టన్నుల యూరియా ఈ నెలలో సరఫరా కావాల్సి ఉండగా 10వ తేదీ నాటికే 6,900 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు. రైతుల నుంచి డిమాండ్ బాగా ఉండటంతో సెలవు దినాల్లోనూ యూరియా విక్రయాలు చేపడుతున్నారు. రోజుకు 600 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా జిల్లాకు సరఫరా అవుతున్నా.. పలుచోట్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

మూడో రైల్వేలైన్‌తో మూడు జిల్లాలకు బ్రేక్

విజయవాడ నుంచి సికింద్రాబాద్ వరకు మూడో రైల్వేలైన్ నిర్మాణం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని రేక్ పాయింట్‌ను మార్చడంతో సమస్య తీవ్రమైంది. జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ ఎరువుల దుకాణాలకు చింతకాని మండలం పందిళ్లపల్లి నుంచి ఎరువులు సరఫరా చేయటంలో రవాణాపరమైన సమస్యలున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్, మే నెలలో రేక్ పాయింట్‌ను మార్చాలని ఎరువుల డీలర్లు కోరినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. ఫలితంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు ఎరువుల సరఫరా ఇబ్బందికరంగా మారింది. ఒక్కరోజు సరఫరా నిలిచినా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు వరంగల్ నుంచి రోడ్డుమార్గంలో తెప్పించుకుంటున్నారు.

ఎక్కడ దొరుకుతుందంటే అక్కడకు..

యూరియా ఎక్కడ లభిస్తుందంటే అక్కడికి రైతులు పరుగులు పెడుతున్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం పీఏసీఎస్‌కు గత రెండు నెలలుగా వివిధ జిల్లాల నుంచి రైతులు వస్తున్నారు. అటు ఉమ్మడి నల్లగొండ, ఇటు వరంగల్ జిల్లాల నుంచి వచ్చి యూరియా కొనుగోలు చేసుకుని వెళ న్నారు. వరి, మొక్కజొన్న, పెసర వంటి పంటలు ఎక్కువగా సాగు చేయడంతో రైతులు అధికంగా యూరియా కోసం ఎగబడుతున్నారు.

ఈ పంటలకు ఎకరానికి అరకట్ట చల్లాల్సిన యూరియాను రెండు కట్టల వరకు రైతాంగం వినియోగిస్తోంది. ఈ సొసైటీకి చుట్టుపక్కలున్న ఏదులాపురంలో విక్రయాలు లేకపోవడం, చేగొమ్మ సొసైటీకి ఎక్కువగా యూరియా సరఫరా కాకపోవడంతో తిరుమలాయపాలెం పీఏసీఎస్‌కు రైతులు క్యూ కడుతున్నారు. మిర్యాలగూడెం, వరంగల్ నుంచి కూడా ఇక్కడికి వస్తుండటంతో రెండు నెలల్లో రూ.2.50 కోట్ల విలువైన యూరియాను ఈ ఒక్క సొసైటీ నుంచే విక్రయించారు. గత ఏడాది మొత్తం ఈ సొసైటీలో 130 లారీల (లారీకి 440 సంచులు) ఎరువులు అమ్మగా జనవరి నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకే ఒక్క యూరియానే 60 లారీలకు పైగా విక్రయించటం గమనార్హం. రోజుకు 200 మంది వరకు యూరియా కోసం వస్తున్నారు. రోజుకు రెండు లారీల యూరియా ఈ సొసైటీకి దిగుమతి అవుతోంది.

ఫామ్‌హౌస్‌లో జరిగిన ఘటనలో తనకు ఎలాంటి సంబంధం లేదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-మొయినాబాద్

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని తొల్కట్టలో జరిగిన ఘటనకు, తనకు సంబంధం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మొయినాబాద్ పోలీసులు నోటీసులిచ్చినందున పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరిస్తానని తెలిపారు. కాగా, ఫామ్‌హౌస్‌లో మంగళవారం అర్ధరాత్రి భారీ ఎత్తున నిర్వహించిన కోడి పందేల వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. పోలీసులు నిర్వహించిన దాడుల్లో మొత్తం 61 మందిని అదుపులోకి తీసుకోగా, వారి వద్ద నుంచి రూ.30లక్షల నగదు, క్యాసినోలో ఉపయోగించే రూ.కోటి విలువైన బెట్టింగ్ కాయిన్లతో పాటు 50 కార్లు, 80 పందెం కోళ్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఎక్కువ మంది వ్యాపారులే. కాగా, ఈ ఘటనకు సంబంధించి ఆయన ప్రకటన విడుదల చేశారు. 2018లో కొనుగోలు చేసిన భూమికి సంబంధించి అన్ని వ్యవహారాలు తన మేనల్లుడు జ్ఞాన్‌దేవ్‌రెడ్డి చూసుకుంటున్నారని పేర్కొన్నారు. అక్కడ ఫామ్‌హౌస్ లేదని, కేవలం మామిడి, కొబ్బరి తోట ఉందని, అక్కడ పనిచేసే వారి కోసం రెండు గదులు ఉన్నాయని తెలిపారు. తోటను తన ప్రమేయం లేకుండా మేనేల్లుడు.. వర్రా రమేశ్ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చినట్టు ఈ ఘటన తర్వాత తెలిసిందన్నారు. వర్రా రమేశ్ అనే వ్యక్తి ఆ తోటను మరో వ్యక్తి ఎం. వెంకటపతి రాజుకు కౌలుకు ఇచ్చినట్టు తెలిసింది. ఈ ఘటన గురించి తెలిసి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తానే ఫిర్యాదు చేశానని తెలిపారు. ఘటన జరిగిన రోజు తాను వరంగల్‌లో ఎల్లమ్మ పండుగలో ఉన్నానని చెప్పారు. రాజకీయంగా తనను ఇబ్బంది పెట్టడానికి కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. 20 ఏండ్ల రాజకీయ జీవితంలో ఒక్క చిన్న కేసు లేకుండా ప్రజాసేవకే అంకితమయ్యాయని, చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోనని తెలిపారు. తాను భూమి యజమాని కావున తనకు పోలీసులు నోటీసులు ఇచ్చారని, పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరిస్తానని తెలిపారు.

అర్చకుడిపై దాడి కేసులో మరో ఏడుగురి అరెస్ట్

నవతెలంగాణ-మొయినాబాద్

'చిలుకూరు' అర్చకులు రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో మరో ఏడుగురిని అరెస్టు చేసినట్టు సీఐ పవన్ కుమార్ రెడ్డి గురువారం తెలిపారు. నిందితుల్లో ఐదుగురు దేవి రెడ్డి వీరబాబు, రేఘన మూర్తి, జలపాల గోవిందరావు, లకోజి వెంకటరమణ, ముప్పిడి వెంకటరమణ శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారని, మిగితా ఇద్దరు ముప్పాల వెంకటేశ్వరరావు, కోపేల లక్ష్మణరావు తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వారని తెలిపారు.

న్యాయమూర్తిపై చెప్పు విసిరిన నేరస్థుడు


- నేడు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలకు న్యాయవాదుల పిలుపు

నవతెలంగాణ-హాయత్‌నగర్

న్యాయమూర్తిపై ఓ నేరస్థుడు చెప్పు విసిరిన ఘటన ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా కోర్టులో గురువారం జరిగింది. ఎల్బీ నగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ సిక్ విలేజ్‌కు చెందిన కరణ్‌సింగ్ అలియాస్ సర్దార్ చీమకొర్తి పలు కేసుల్లో నిందితుడు. కాగా, కొన్నేండ్లుగా చర్లపల్లి జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. మరో కేసు విచారణలో భాగంగా ఈ నెల 12న రంగారెడ్డి జిల్లా 9వ అడిషనల్ సెషన్స్ జడ్జి హరిశ.. అతనికి జీవితఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు. మళ్లీ ఇంకో కేసులో గురువారం కరణ్‌సింగ్‌ను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఈ క్రమంలో అతను జైలులో తనకు ఎదురవుతున్న ఇబ్బందులపై జడ్జికి వివరించే ప్రయత్నం చేసినట్టు చేసి.. ముందుకు వెళ్లి ఒక్కసారిగా తన చెప్పు తీసి మహిళా జడ్జిపై విసిరాడు. ఈ పరిణామంతో జడ్జి సహా అందరూ షాక్‌కు గురి కాగా పోలీసులు వెంటనే నేరస్థున్ని అదుపులోకి తీసుకుని పక్కకు తీసుకెళ్లారు. జడ్జిపై జరిగిన దాడిని జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. నిరసనగా శుక్రవారం అన్ని కోర్టుల్లో విధులు బహిష్కరిస్తున్నట్టు తెలిపింది. న్యాయమూర్తిపై దాడిని న్యాయవ్యవస్థపై దాడిగా పరిగణిస్తూ.. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల్‌రెడ్డి కోరారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్‌లలో నిరసన, ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

తహసీల్ ఎదుట వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- రేషన్ కార్డు రాలేదని మనస్థాపం



నవతెలంగాణ-నిజాంసాగర్

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన గడ్డమీది సందీప్ గౌడ్ (29) మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నం చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. సందీప్‌గౌడ్‌కు 2019లో వివాహం కావడంతో ఉమ్మడి కుటుంబం నుంచి విడిగా ఉంటున్నారు. ఫ్యామిలీ రేషన్ కార్డు నుంచి తన పేరును తొలగించి కొత్త రేషన్ కార్డు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నాడు. అనంతరం మీ-సేవలో కూడా దరఖాస్తు చేసుకున్నాడు. ఇప్పటివరకు రేషన్‌కార్డ్ రాకుండా స్థానిక నాయకులు అడ్డుకుంటున్నారని మనస్తాపం చెంది తహసీల్దార్ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. వెంటనే స్పందించిన అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. వెంటనే ఎమ్మార్వో సందీప్‌గౌడ్ దగ్గర పూర్తి వివరాలు తీసుకొని రేషన్ కార్డ్ వచ్చేలా ప్రయత్నం చేస్తామని అన్నారు.

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ

- కరీంనగర్ బరిలో పట్టభద్రులు 56 మంది
- ఉపాధ్యాయులు 15 మంది
- నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం పోటీలో 19 మంది

నవతెలంగాణ - కరీంనగర్/నల్లగొండ

రాష్ట్రంలో జరగనున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది. మెదక్- నిజామాబాద్- కరీంనగర్-ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు సంబంధించి 12 మంది పట్టభద్రుల అభ్యర్థులు, ఒక్కరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గవ్వల లక్ష్మి, ఎడ్ల సాయికృష్ణప్రియ, కావూరి సత్యనారాయణగౌడ్, ఆలగొండ కృష్ణహరి, నాలకంటి యాదగిరి, బడే నరసయ్య, లింగాల శ్రీనివాస్, రేకల సైదులు, మదనం గంగాధర్, లింగం కృష్ణ, సోమగాని నరేందర్, దార మనోహర్ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి గవ్వల శ్రీకాంత్ ఉపసంహరించుకున్నారు. దీంతో పట్టభద్రుల ఎమ్మెల్సీకి మొత్తం 56మంది, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 15మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో 19 మంది

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19మంది అభ్యర్థులు నిలిచారు. ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించు కున్నట్టు రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఉపసంహరించుకున్న వారిలో స్వతంత్ర అభ్యర్థులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, బండారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి ఉన్నారు. ఈనెల మూడు నుంచి పదో తేదీ వరకు జరిగిన నామినేషన్లలో మొత్తం 23 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఈ నామినేషన్ల పరిశీలనలో స్వతంత్ర అభ్యర్థి తుండు ఉపేందర్ సంతకాలు చేయకపోవడంతో తిరస్కరణకు గురైంది. చివరకు 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని రిటర్నింగ్ అధికారి ప్రకటించారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆగాపుర ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హాజ ఆధ్వర్యంలో గురువారం గాంధీభవన్ ప్రభుత్వ పాఠశాల, ఎంఏఎం ప్రభుత్వ కళాశాలలో రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థుల రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త పరీక్షలు వల్ల విద్యార్థుల్లో హెచ్‌బీ తక్కువ ఉన్నట్టు గుర్తించామన్నారు. వారికి బలమైన ఆహారం, పండ్లు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉచితంగా విద్యార్థులకు మందులను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆగాపుర ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎఎన్ఎంలు జ్యోత్స్న, భాగ్య లక్ష్మి, ఎల్‌టి స్వాతి, ఆశ వర్కర్లు పర్వీన్, చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

19న కమిషనర్ కార్యాలయం ముట్టడి రద్దు..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కార్మికుల వేతనాలను విడుదల చేసినందుకు గాను 19న కమిషనర్ కార్యాలయం ముట్టడిని రద్దు చేస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎం.నరసింహ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో పనిచేయుచున్న కాంట్రాక్టు శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల ఏడు నెలల వేతనాలు జీతాలు పెండింగ్‌లో ఉన్నందున్న 19న కమిషనర్ కార్యాలయం ముట్టడిస్తామని ఏఐటీయుసీ ఆధ్వర్యంలో కమిషనర్‌కు ఈనెల 10న నోటీసు అందజేశాము. గురువారం కార్మికుల ఆరు నెలల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినందువల్ల 19న చేపట్టనున్న కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థులు డిజిటల్‌లో రాణించడం ప్రాముఖ్యం

- సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్
- సిటీ కళాశాలలో టీఎన్ఎస్ ఇండియా ఫౌండేషన్ కాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా విద్యార్థులు డిజిటల్‌లో రాణించడం ప్రాముఖ్యమని సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బాల భాస్కర్ అన్నారు. ఈ డిజిటల్ శిక్షణ అందించేందుకు సిటీ కళాశాల టీఎస్ఎస్ ఇండియా ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా ప్రణాళికలు, పరిశ్రమ అవసరాల మధ్య గల అంతరాన్ని తగ్గించి, విద్యార్థులు వారు ఎంచుకున్న భవిష్యత్ కెరీర్లకు సిద్ధం చేయడానికి ఈ శిక్షణ రూపొందించబడింది. దీనిలో భాగంగా ఫౌండేషన్ ప్రతినిధులు బీకాం, బీబీఏ విద్యార్థులకు గత నవంబర్ నుండి 200 గంటల డిజిటల్ శిక్షణ అందించారు. ఈ ఒప్పందంలో భాగంగా, కళాశాలలో బీకాం, బీబీఏ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. నియో గ్లోబల్ సోల్యూషన్స్, మహీంద్రా ఫైనాన్స్, ఐ ప్రాసెస్, ఆక్సిస్ బ్యాంక్ వంటి 13 సంస్థలు ఈ డ్రైవ్‌లో పాల్గొన్నాయి. మూడు రౌండ్లుగా జరిగిన ఇంటర్వ్యూలలో సిటీ కళాశాల విద్యార్థులలో 55 మంది ఉద్యోగ ఆఫర్ లెటర్లు పొందారని తెలిపారు. ఇదే తరహాలో మిగిలిన విద్యార్థులకు కూడా దశలవారీగా శిక్షణ ఇప్పిస్తామని ఆయన తెలిపారు. శిక్షణ ఇవ్వడంతో పాటు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించిన టీఎస్ఎస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులైన దీపక్ కాంబ్లే, ప్రోగ్రామ్ మేనేజర్ రంగిణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని, ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను సమన్వయం చేసిన కామర్స్ విభాగ అధ్యక్షులు డాక్టర్. కె.మల్లికార్జునరావు, డాక్టర్. ఝాన్సీ రాణిని అభినందించారు. డిగ్రీ చదువుతూనే ఉద్యోగ ఆఫర్ లెటర్ పొందడం ఆనందంగా ఉందని, ఇది తమకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని విద్యార్థులు తెలిపారు.

రాష్ట్రంలో శిక్షణ కళాశాలల్లో ఉపాధ్యాయులను భర్తీ చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

తెలంగాణ రాష్ట్రంలోని శిక్షణ కళాశాలల్లో ఉపాధ్యాయులను భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళీకృష్ణని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.విజయ భాస్కర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.గిరివర్ధన్‌లు అన్నారు. టీఎస్టీయు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అహ్మద్, జీటీఏ నగరం నాయకులు శ్రీనివాస్ గౌడ్, నరసింహలతో కలిసి గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని శిక్షణ కళాశాలైన డైట్, బీ.ఎడ్, ఎస్సీ ఆర్టీఈ, సీటీఈలలో ఉపాధ్యాయులు గత రెండు దశాబ్దాలుగా లేక ఉపాధ్యాయ శిక్షణ నామ మాత్రంగా మారిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య కోసం వెంటనే ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో ఉపాధ్యాయులను భర్తీ చేయాలని వారు కోరారు.

యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

యోగ సాధనతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చునని ఆయుర్వేద పాలి క్లినిక్ సీనియర్ ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం కింగ్ కోఠిలోని జిల్లా ఆస్పత్రి ఆవరణలో గల ప్రభుత్వ ఆయుర్వేద పాలి క్లినిక్ యోగా సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ.. యోగ చేయడం వల్ల రోగాలు దరిదాపులోకి కూడా రావని ఆయన తెలిపారు. యోగ చేయడం వల్ల బీపీ, షుగర్ కొన్ని వ్యాధులు అదుపులో ఉంటాయన్నారు. పురుషులు, మహిళలు యోగా పట్ల అవగాహన పెంచుకొని యోగ సాధన నేర్చుకుంటే కుటుంబం మొత్తం ఆరోగ్యవంతమైన కుటుంబం, ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. ప్రకృతికి ఎంత దగ్గర ఉంటే రోగాలు అంత దూరంగా ఉంటాయని సూచించారు. యోగసాధకులు ముఖ్యంగా శ్వాస మీద దృష్టి సారిస్తే యోగ సాధన నేర్చుకోవడం సులభతరం అవుతుందన్నారు. యోగ సాధన వల్ల ఆత్మవిశ్వాసం పెరిగి ఏ సమస్యనైనా లౌక్యంగా పరిష్కరించుకునే మార్గం మనిషికి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగ ఇన్ స్ట్రక్టర్లు నరేష్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలి'

- నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, ధర్నాలు
- మాల మహానాడు జాతీయ కమిటీ గౌరవ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్క ర్ విగ్రహాల వద్ద నిరసన, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మాల మహానాడు (డా.వి.ఎల్.రాజు వర్గం) జాతీయ కమిటీ గౌరవ అధ్యక్ష లు, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎస్సీ జాబితాలోని 57 కులాల కు రిజర్వేషన్ అవకాశాలు లేకుండా కాంగ్రెస్ సర్కార్ మెజార్టీ దళిత కులాలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. మాలలను తక్కువ జనాభాగా చూపించి, ఐదు శాతం కేటాయించి మాలలకు తీవ్ర ద్రోహం చేశారన్నారు. జరిగిన అన్యాయంపై, కోల్పోయిన రిజర్వేషన్ హక్కులను పెద్ద ఎత్తున పోరాటం, తిరుగుబాటు చేసి సాధించుకోక పోతే మాల జాతికి బానిసత్వం తప్పదన్నారు. నేడు హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్, డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 11 గంటలకు నిరసన ప్రదర్శ న, ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమానికి మాలలు, మాల మహానాడు సంఘాలు, జేఏసీ నేతలు, మాల అడ్వకేట్లు, మహిళా విభాగం కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి, విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'ఏఐవైఎఫ్ ఖైరతాబాద్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక'

అధ్యక్షుడిగా కాంపల్లి కళ్యాణ్, కార్యదర్శిగా మామిడి చెట్ల భగత్ సింగ్





నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఏఐవైఎఫ్ ఖైరతాబాద్ నియోజకవర్గ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కాంపల్లి కళ్యాణ్, కార్యదర్శిగా మామిడి చెట్ల భగత్ సింగ్, ఉపాధ్యక్షులుగా ఎం.చంద్ర శేఖర్ ఆజాద్, రమేష్, కే.జీ.రవి, సహాయ కార్యదర్శులుగా కె.నాగ రాజు, బాలపేరు, మల్లేష్, సభ్యులుగా నవీన్ కుమార్, రాముడు, కె.నర్సింహాలతో పాటు 13 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన కంపల్లి కళ్యాణ్, మామిడి చెట్ల భగత్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అను సరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై డివిజన్ బస్తీలలో నెలకొన్న సమస్యలపై, అక్కడి యువతను చైతన్య పరిచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం వహించొద్దు

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం వహించరాదని పనులు త్వరగా పూర్తి చేయాలని అందుకు బాధ్యత సంబంధించిన అధికారుల, కాంట్రాక్టర్‌పైన ఉందని అధికారులు దృష్టి సారించి త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని మసీద్‌లైన్‌లో రూ.22 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ బీ.పద్మ వెంకట్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బస్తీలల్లో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ప్రస్తుతం చేపడుతున్న సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. డ్రయినేజీ సంబంధిత సమస్యలు, స్ట్రీట్ లైట్లు, రాబోయే ఎండాకాలంలో మంచినీటి సమస్య తదితర అంశాలు ప్రజలతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, నాయకులు మిర్యాల రవీందర్, రమేష్ నాయక్, తల్వీర్ శ్రీనివాస్ యాదవ్, నాని, మిరియాల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పరీక్షలంటే టెన్షన్ వద్దు..!

- ఆందోళన, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి
- సెంటర్ లోకేటర్ యాప్‌తో సులువుగా సెంటర్‌కు..
- ఇంటర్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం :
- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.ఒడ్డెన్న

నవతెలంగాణ-సిటీబ్యూరో

"పరీక్షలంటే భయం వద్దు.. విద్యార్థులు ఎలాంటి టెన్షన్‌కు గురికాకుండా నచ్చిన విధానంలో చదువుకొని.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యా, వైద్య, ఆరోగ్య, పోలీస్, ఆర్టీసీ, పోస్టల్ డిపార్ట్‌మెంట్లను సమన్వయం చేస్తూ చర్యలు తీసుకుంటున్నాం.." అని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.ఒడ్డెన్న తెలిపారు. మార్చి 5వ తేదీ నుంచి 25 వరకు జరగనున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగిస్తున్నాం.. మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.. స్టూడెంట్స్ పరీక్ష కేంద్రాలకు సులువుగా చేరుకునేందుకు సెంటర్ లోకేటర్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాం. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నాం. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు చివరి దశకు చేరుకున్న క్రమంలో వార్షిక పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మరిన్ని విషయాలు ఆయన నవతెలంగాణకు వివరించారు.

నవతెలంగాణ: జిల్లాలో పరీక్షల నిర్వహణకు ఎలా సన్నద్ధమయ్యారు?

డీఐఈవో: హైదరాబాద్ జిల్లావ్యాప్తంగా మొత్తం 401 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేట్, ఇతర కళాశాలల్లో కలిపి మొత్తం 1,59,180 మంది విద్యార్థులు పరీక్షలు రాయ బోతున్నారు. వీరిలో మొదటి సంవత్సరం 78,100, సెకండియర్ 81,080 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందుకోసం 244 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాం. సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. విద్యార్థులకు రవాణా ఇబ్బందులు లేకుండా టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడిపించనుంది.

నవతెలంగాణ: పరీక్ష విధులకు ఎంత మందిని నియమించారు?

డీఐఈవో : జిల్లావ్యాప్తంగా సుమారు 6,367 మంది ఇన్విజిలేటర్లు విధుల్లో ఉంటారు. ప్రతి సెంటర్‌లో ఒక చీఫ్ సూప రింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారి పని చేస్తారు. 244 చీఫ్ సూపరింటెండెంట్లు, 244 డిపార్టుమెంట్ ఆఫీ సర్లు, 10 సిట్టింగ్ స్క్వాడ్స్, అయిదు ఫ్లైయింగ్ స్క్వాడ్స్, హైపవర్ కమీటీలు, జిల్లా పరీక్షల విభాగం కమిటీలు పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తారు.

నవతెలంగాణ: విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి ఎన్ని గంటలకు అనుమతిస్తారు?

డీఐఈవో : పరీక్ష ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుంది. గంట ముందు నుంచే విద్యార్థులను పరీక్ష హాల్లోకి అనుమతిస్తాం. విద్యార్థులు సమయ పాలన తప్పనిసరిగా పాటించాలి. ఒక్క నిమిషం ఆలస్యం నిబంధనతో సంబంధం లేకుండా ముందుగానే వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి.

నవతెలంగాణ: మాస్‌కాపీయింగ్ నియంత్రణకు తీసుకునే చర్యలేమిటీ?

డీఐఈవో: ప్రతీ పరీక్ష కేంద్రంలో నిబంధన ప్రకారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా ఉంచుతాం. సీసీ కెమెరాల వద్ద సీల్ చేసిన ప్రశ్నపత్రాలు ఓపెన్ చేసి.. తిరిగి జవాబు పత్రాలను ప్యాక్ చేసేలా చర్యలు తీసుకుంటాం. సమస్యాత్మక సెంటర్లపై అదనపు నిఘా ఉంటుంది. ఎక్కడైనా మాల్ ప్రాక్టీస్ జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాం. పరీక్ష జరిగే సమయాల్లో స్థానికంగా 144 సెక్షన్ అమలులో ఉంటుంది. సమీప జిరాక్స్ కేంద్రాలు తెరిచి ఉండకుండా చూస్తాం. సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణ చూసుకుంటాయి.

నవతెలంగాణ: విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

డీఐఈవో: విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నాం. వేసవిని దృష్టిలో ఉంచుకొని కేంద్రాల్లో తాగునీటి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతాం. విద్యుత్తు సరఫరా, మరుగుదొడ్ల సదుపాయం, కళాశాల, వాటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండేలా జీహెచ్ఎంసీ చూసుకుంటుంది. ఎవరైనా అస్వ స్థతకు గురైతే తక్షణ వైద్య సేవలందించేందుకు ఒక ఏఎన్ఎం లేదా ఒక ఆశా వర్కర్ అందు బాటులో ఉంటారు. అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతాం.



నవతెలంగాణ: సెంటర్ లోకేటర్ యాప్ అందుబాటులోకి తెచ్చారా?

డీఐఈవో: విద్యార్థుల సౌలభ్యంతో పాటు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రం ఎక్క డుంది.. ఎంత సమయంలో చేరుకుంటారు వంటి వివరాలు తెలుసుకునేందుకు సెంటర్ లోకేటర్ యాప్ అందుబాటులోకి తెచ్చాం. విద్యార్థులు తమ స్మార్ట్‌ఫోన్ ద్వారా దీన్ని డౌన్‌లోడ్ చేసు కోవచ్చు. గూగుల్ ప్లేస్టోర్‌లో లొకేషన్ యాప్ అని టైప్ చేసి ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుంటే సరిపోతుంది. యాప్‌లో హాల్‌టికెట్ నంబర్ టైప్ చేసి సెర్చ్ చేస్తే.. విద్యార్థి ఉన్నచోటికి పరీక్ష కేంద్రం ఎంత దూరంలో తెలుస్తుంది. పరీక్ష కేంద్రానికి ఏ రూట్‌లో ఎలా చేరుకోవాలో కూడా తెలుసుకునే అవకాశముంది. ఈ యాప్ ద్వారా హాల్ టికెట్లనూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇలా ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం అవసరంలేదు.

నవతెలంగాణ: పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించేలా చర్యలు తీసుకున్నారా?

డీఐఈవో: విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రతి కళాశాలలో ఒక అధ్యాప కుడితో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహింప జేశాం. పరీక్షలంటే భయాన్ని తొలగించేందుకు వీరు చైతన్యం కల్పిస్తున్నారు. తీవ్ర ఒత్తిడి, ఆందోళనకు గురైతే టెలీమానస్ టోల్ నంబర్ 14418 లేదా 1800914416ను సంప్రదిస్తే కౌన్సెలింగ్ చేస్తారు. విద్యార్థులు స్వేచ్ఛగా, సానుకూల దృక్పథంతో పరీక్ష రాయాలి.

నవతెలంగాణ: విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మీరిచ్చే సలహాలు?

డీఐఈవో: పరీక్షల సమయంలో విద్యార్థులు ఆందోళనకు గురైతే.. తల్లిదండ్రులు ధైర్యం చెప్పాలి. వారు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాలి. ప్రశాంతంగా పరీక్షలు రాసేలా ప్రోత్సహించాలి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల్లో మంచి వాతావరణం ఉండేలా చూస్తున్నాం. విద్యార్థులు ఎవరూ భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షకు హాజరయ్యేలా చూస్తాం. ప్రశ్నపత్రం ఇచ్చిన తర్వాత కొన్ని నిమిషాల పాటు క్షుణంగా చదువు కోవాలి. ప్రశ్నపత్రంపై హాల్‌టికెట్ నంబరు రాయాలి.



ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు



నవతెలంగాణ-మెహిదీపట్నం

గోల్కొండ ఇబ్రహీం బాగ్ రాందేవ్ గూడా చౌరస్తా వద్ద ఫుట్‌పాత్‌ను ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలను ఖైరతాబాద్ జోన్ సర్కిల్ 13 టౌన్ ప్లానింగ్ అధికారులు సెక్షన్ అధికారి పీవీ. ప్రకాష్ నేతృత్వంలో కూల్చివేశారు. ఈ సందర్భంగా పీవీ ప్రకాష్ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు. అక్రమ నిర్మాణాలను సహించేది లేదని అలాంటివి ఎక్కడ ఉన్న తొలగిస్తామని స్పష్టం చేశారు. ఈ కూల్చివేతలో ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ గాంధీనగర్ డివిజన్ వివేక్ నగర్ హనుమాన్ టెంపుల్ దేవాలయం హుండీని ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. రూ.2,37,606లు భక్తులు స్వామివారికి సమర్పించుకున్నారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ చైర్మెన్ జానకి సుధాకర్, ఈవో దేవానందం, ప్రధాన అర్చకులు బుగ్గ లక్ష్మీకాంత్ శర్మ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



కేఎల్ యూనివర్సిటీలో మాస్టర్ క్లాస్ సెమినార్ నిర్వహణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ అజీజ్ నగర్‌లోని కేఎల్ విశ్వవిద్యాలయంలో గురువారం మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా- యూపీఎస్సీ మాస్టర్ క్లాస్' అనే అంశంపైన సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ పి. కృష్ణ ప్రదీప్ విద్యార్థులతో మాట్లాడుతూ.. 'మీరు సమాజం పట్ల అంకితభావం, ఇష్టం తో పనిచేసినప్పుడు ప్రకతి కూడా మీ మంచి పనికి మద్దతు ఇస్తుంది. యూపీఎస్సీలో అర్హత సాధించడం ద్వారా సమాజానికి మంచి చేయడం సాధ్యమవుతుంది" అని ఆయన అన్నారు. తన వ్యక్తిగత నిధులు, ప్రజా సహకారాలను ఉపయోగించి మణిపూర్‌లోని మారుమూల ప్రాంతంలో 100 కిలోమీటర్ల రహదారి నిర్మించిన 'మిరాకిల్ మ్యాన్'గా ప్రసిద్ధి చెందిన ఆర్మ్‌స్ట్రాంగ్ ఫేమ్ ఐఏఎస్ స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని ఉదాహరణగా చెబుతూ ప్రతి విద్యార్థి ఆయనలా ఆలోచించాలన్నారు. 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ డిగ్రీతో పాటు యూపీఎస్సీ కోసం ఎలా ప్రిపేర్ కావాలి, దీని ఎలా బాలన్స్ చేసుకోవాలో విద్యార్థులకు చెప్పారు. ఉన్నత విద్యాసంస్థల విద్యార్థులు మాత్రమే యూపీఎస్సీలో విజయం సాధిస్తారనే అపోహను ఆయన తోసిపుచ్చారు. క్రమశిక్షణతో చదివితే ఎవరికైనా సివిల్స్ సాధించడం తేలిక అని అన్నారు. ఈ సదస్సులో 21వ సెంచరీ అకాడమీ రచించిన పుస్తకాలను ఆవిష్కరించి విశ్వవిద్యాలయ లైబ్రరీలో అందుబాటులో ఉంచారు. మూడో సంవత్సరం విద్యార్థులు ప్రవళిక, షహ్నా విద్యార్థులకు స్వాగతం పలికారు. స్టూడెంట్ ప్రోగ్రెషన్ అండ్ ట్రైనింగ్ అసోసియేట్ డీన్ డాక్టర్ బి.రవి, స్టూడెంట్ ప్రోగ్రెషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అండ్ కోఆర్డినేటర్ డాక్టర్ సుబ్రాంగీనీ దాస్, వింగ్స్ మీడియా జీ-5 మీడియా నుంచి గిరి ప్రకాష్,గణేష్ పాల్గొన్నారు.

సరోజినీ నాయుడు జయంతి.. విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్ అందజేత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

స్వాతంత్ర సమరయోధులు సరోజినీ నాయుడు చూపిన దేశభక్తిని నేటి యువకులు, విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశ సమైక్యతకు అభివృద్ధికి పాటుపడాలని వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ చైర్మెన్ రామ్‌గోపాల్ రెడ్డి అన్నారు. సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా సుల్తాన్ బజార్ లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. సుల్తాన్ బజార్‌లో నిర్మించిన నూతన భవ నానికి సరోజినీ నాయుడు పేరు పెట్టాలని ఈభవనం 22న ప్రారంభోత్సవం ఉందన్నారు. ఈకార్యక్రమంలో దినేష్ పంచాల్ ఉపాధ్యాయురాలు హెలెన్ పద్మజ, సుష్మ ఉపాధ్యాయులు స్టూడెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని సరోజిని నాయుడుకు నివాళులర్పించారు.

'మూడు రోజుల పాటు ఆనంద మార్గ యోగ సాధన'

- ఆనంద మార్గ ప్రచార సంఘం హైదరాబాద్ కార్యదర్శి దివ్యేన్మేశానంద



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హైదరాబాద్‌లోని ఆనంద మార్గ ఆశ్రమ పాఠశాలలో నేటి నుండి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు యోగ అభ్యాసం, సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆనంద మార్గ ప్రచార సంఘం హైదరాబాద్ కార్యదర్శి దివ్యేన్మేశానంద తెలిపారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా యోగ శిక్షకుడు ఆచార్య సంపూర్ణానంద పాల్గొని, యోగ అభ్యాసం చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పౌరులకు ఉదయం 6 గంటల నుంచి 7 వరకు యోగాసనాలు నేర్పిస్తారని, సన్యాసిని దీదీ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు, 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహిళలకు యోగ శిక్షణ ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. 16న కోరిక, నిర్లిప్తత, వ్యక్తీకరణ, ప్రతీక, నీటి సంరక్షణ, ప్రాథమిక విధులు, ప్రభాత సాంగీత, నియో హ్యూమనిజం అనే అంశాలపై ఉపన్యాసాలు ఉంటాయన్నారు. సంఘం హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ భుక్తి ప్రధాన్ హన్మంతు జీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమంలో భుక్తి హైదరాబాద్ అభ్యాసకులందరూ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సంగారెడ్డి జనరల్ సెక్రటరీ విజయ్ సింగ్ జీ, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ బికాష్ పటేల్ జీ తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ సీఐకి శుభాకాంక్షలు తెలిపిన విఠల్ నాయక్



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్‌ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ విఠల్ నాయక్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు శేఖర్, వెంకన్న , హెచ్‌బీ కాలనీ కాంగ్రెస్ నాయకులు ఇక్బాల్, ప్రకాష్‌రెడ్డి, తదితరులున్నారు.

శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజ్



నవతెలంగాణ- మేడ్చల్

పదో తరగతి విద్యార్థి అఖిల మృతికి కారణమైన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ నడికోప్పు ఉమా నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజుల విషయం కేవలం తల్లిదండ్రులతో మాత్రమే చర్చించాలన్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పదో తరగతి విద్యార్థి అఖిలను ఫీజు గురించి ఒత్తిడి చేసి ఆత్మహత్యకు కరకులయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మేడ్చల్ ప్రాంతంలో కోకొల్లలుగా చోటుచేసుకుంటున్నా విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడటం లేదని విమర్శించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి స్కూల్ యాజమాన్యం ఫీజుల అంశం విద్యార్థులతో చర్చించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిల కుటుంబానికి శ్రీచైతన్య స్కూల్ యజమాన్యం న్యాయం చేయాలని కోరారు.

షాబ్ ఏ భారత్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తాం



- చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ-ఉప్పల్

మైనార్టీల షాబ్‌ఏ భారత్ పండుగకు అన్ని ఏర్పాటు చేస్తామని, మైనార్టీల అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తానని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాలగీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. గురువారం మైనారిటీ కబరస్థాన్‌లో కబరస్థాన్ కమిటీ అధ్యక్షులు అబ్బూ భాయ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎండీ హనీఫ్, (బిల్డర్), ఎండీ మొహమ్మద్, ఎండీ మహమూద్, ఎండీ పెద్ద కాశీం తదితరులు కబరస్థాన్‌లో గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఎలక్ట్రికల్ లైట్స్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ గీత దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ బన్నాల జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సూపర్వైజర్ జగన్, ఎలక్ట్రికల్ డీఈ రవీందర్ మాట్లాడి కబరస్థాన్‌లో మొక్కలు, గడ్డి తొలగించి శానిటేషన్ గ్యాంగ్ వర్క్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ షాబ్ ఏ భారత్ పండుగకు ముస్లింలు నమాజ్‌తో పాటు వారి పెద్దలకు కబర్ల వద్ద పూలతో చాదర్లు ఏర్పాటు చేస్తారని, రాత్రి అంతా జాగారం చేస్తారని తెలిపారు. అనంతరం కబరస్థాన్‌లో చేపట్టిన క్లీనింగ్ పనులను కార్పొరేటర్ గీత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకుండా జగన్, షఫీ, గౌస్ శానిటేషన్ సూపర్వైజర్ జగన్, ప్రఖ్యాత్, శ్రీరామ్, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

అఖిలది ఆత్మహత్య కాదు..
శ్రీచైతన్య స్కూల్ యజమాన్యం చేసిన హత్య

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్
- శ్రీచైతన్య స్కూల్ ఎదుట ఎస్ఎఫ్ఐ, బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన
- ఎంఈవో ఆఫీసులో ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందజేత
- ఎంఈవో, డీఈవో కనబడట్లేదని పోలీసులకు ఫిర్యాదు





నవతెలంగాణ- మేడ్చల్

పదో తరగతి విద్యార్థి అఖిలది ఆత్మహత్య కాదని, శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం చేసిన హత్య అని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ ఆరోపించారు. మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో ఫీజు చెల్లించలేదని ప్రిన్సిపాల్ ఒత్తిడి చేయడంతో పదో తరగతి విద్యార్థి మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యకు యత్నించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా గురువారం యజమాన్యం స్కూల్‌కు సెలవు ప్రకటించింది. అయినప్పటికీ ఎస్ఎఫ్ఐ, బీజేవైఎం ఆధ్వర్యంలో పలువురు నాయకులు స్కూల్ ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతకుముందు స్కూల్‌లోని కిటికీ అద్దాలు, పూలకుండీలు, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మానసికంగా ఒత్తిడి గురి చేస్తుందన్నారు. ఇటీవల క్రీక్ ప్లానెట్ స్కూల్‌లో ఫీజుల కోసం ఒత్తిడి చేసి విద్యార్థిని ఇబ్బందులకు గురి చేసిన ఘటన మరువక ముందే ఈ ఘటన జరగడం బాధాకరమన్నారు. వెంటనే ప్రభుత్వం శ్రీ చైతన్య స్కూల్ గుర్తింపు రద్దు చేసి అఖిల ఆత్మహత్యకు కారకులైన స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఎంఈవో, డీఈవో కనబడట్లేదని పోలీసులకు ఫిర్యాదు



అఖిల ఆత్మహత్యకు కారకులైన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీ చైతన్య స్కూల్ నుంచి ఎంఈవో ఆఫీసు వరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ ఆధ్వర్యం లో నిరసన ర్యాలీ చేపట్టారు. ఎంఈవో రంగాచారి ఆఫీసులో లేకపోవడంతో ఆయన ఛాంబర్ లో ఖాళీగా ఉన్న కుర్చీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంఈవో రంగాచారి, డీఈవో విజయలక్ష్మి కనబడట్లే దని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్, మండల ఉపాధ్యక్షులు సంపత్, ప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, చరణ్, సాయిరాం, శంకర్, శ్రీనివాస్, భూపతి, వెంకటేష్, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మంచినీటి సరఫరా పైప్‌లైన్‌కు మరమ్మతులు



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ మెయిన్ రోడ్డులో మంచినీరు సరఫరా రిజర్వాయర్ మెయిన్ పైప్‌లైన్ లీకేజీ కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌లు అధికారులతో పరిశీలించారు. పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మత్తు పనులను దగ్గరుండి చేయించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ చీఫ్ జనరల్ మేనేజర్ నాగేందర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్, ఏఈ వేణుగోపాల్, నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, దండెం నరేందర్, నిస్సార్, అహ్మద్ గోరి, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ స్టాక్ యార్డు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్
- రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులను పర్మిట్ చేసిన ఘనత సీఐటీయూదే
- సీఐటీయూ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.గణేష్
- మల్లాపూర్‌లో డంపింగ్ స్టాక్ యార్డు కార్మికుల జనరల్ బాడీ సమావేశం



నవతెలంగాణ - చర్లపల్లి

డంపింగ్ స్టాక్‌యార్డు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్, ఉపాధ్యక్షులు పి.గణేష్ అన్నారు. గురువారం మల్లాపూర్ ఏరియాలోని డంపింగ్ స్టాక్ యాడ్ సమస్యల పరిష్కారం కోసం మల్లాపూర్‌లో యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథులుగా సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు పి.గణేష్‌లు హాజరై మాట్లాడుతూ.. రెండేండ్లక్రితం డంపింగ్ యార్డ్‌లో యూనియన్ ఏర్పాటు చేసి 600 పైగా కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేశామని, రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి కాంట్రాక్ట్ కార్మికులను పర్మిట్ చేసిన ఘనత సీఐటీయూ సంఘానికి దక్కుతుందన్నారు. యాజమాన్యం కార్మికులపై వేధింపులకు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 42చోట్ల స్టాక్ యార్డులలో సీఐటీయూ జెండాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో కార్మికుల సమస్యలను పరిష్కారానికి నిరసన తెలిపి సస్పెండ్ అయిన 36 మంది కార్మికులను విధుల్లోకి తీసుకునేలా సీఐటీయూ పోరాటలు నిర్వహించిందన్నారు. 2000 మంది కార్మికులలో 1200 మందికి పైగా కార్మికులు సభ్యత్వం తీసుకున్నారన్నారు. కార్మికుల ఐక్యతను దెబ్బతీసేలా యజమాన్యం వ్యవహరించి బీఎంఎస్ సంఘాన్ని కొత్తగా ఏర్పాటు చేసి, ఈ సంఘంలో కొంతమంది బీఎంఎస్ నాయకులు యాజమాన్యానికి తొత్తులుగా మారి మధ్యలో ఎన్నికలు పెట్టాలని యజమాన్యం కోరిందన్నారు. సీఐటీయూ నాయకత్వం వేతన ఒప్పందం తర్వాత ఎన్నికలు పెట్టుకుందామని చెప్పినా వినకుండా వేతన ఒప్పందం మధ్యలో ఆపేసి కాలయాపన చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఐటీయూ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసిన చరిత్ర సీఐటీయూ సంఘానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు భాస్కర్, రమేష్, సమ్మన్న, రాజేష్, అశోక్, గణేష్, మాధవ్ పాల్గొన్నారు.

బీజేపీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడిగా చెల్లా ప్రభాకర్



నవతెలంగాణ-కాప్రా

బీజేపీ చర్లపల్లి డివిజన్ నూతన అధ్యక్షుడిగా కుషాయిగూడకు చెందిన చెల్లా ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ గురువారం ప్రభాకర్ కు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చెల్లా ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రమశిక్షణగా పని చేసే ప్రతి ప్రతి కార్యకర్తకు బీజేపీలో ప్రాధాన్యత లభిస్తుందన్నారు. తనకు డివిజన్ బాధ్యతను అప్పగించిన ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాలనుసారం తన నాయకత్వంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరినీ కలుపుకొని ముందుకెళ్తానన్నారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలలో చర్లపల్లి డివిజన్ బీజేపీ విజయ ఢంకా మోగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాథం, ఆనంద్ గౌడ్, నర్సింగ్ రావు, లక్ష్మణ్ గౌడ్, వెంకుల్, సహదేవ గౌడ్, శ్రీకాంత్, నవీన్, బోలె శ్రీనివాస్ ముదిరాజ్, రాంబాబు, నాగమణి, రామకృష్ణ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

బండారి వెంకట్‌రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల మృతిచెందడంతో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ గురువారం సైనిక్‌పురిలోని వెంకట్‌రెడ్డి నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ఓదార్చి ప్రగఢ సానుభూతి తెలిపారు. వారి వెంట యువనేత జయ సింహా, తదితరులున్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నవతెలంగాణ - చర్లపల్లి

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అన్నారు. గురువారం అంబేద్కర్ నగర్ నుంచి కార్తికేయ నగర్‌కు వెళ్లే దారిలో పోచమ్మ గుడి వద్ద ఉన్న పాత వంతెన స్థానంలో సుమారు రూ.70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కొత్త వంతెన స్లాబ్ నిర్మాణ పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యమంలో డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, భాను, స్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకుడు పండాల శివకుమార్ గౌడ్ సోదరుడు నవీన్ గౌడ్ కుమారుడు ధనుష్‌గౌడ్ గ్రీష్మిక వివాహం గురువారం నాగోల్‌లోని కల్యాణలక్ష్మి కన్వెన్షన్‌లో జరిగింది. ఈ వివాహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నవతెలంగాణ,కాప్రా

శరవేగంగా రోడ్ల మరమ్మతు పనులు



- గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్

నవతెలంగాణ - చర్లపల్లి

రోడ్ల మరమ్మతుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. గురువారం మల్లాపూర్ డివిజన్‌లోని స్వామి వివేకానంద నగర్ కాలనీలో జరుగుతున్న రోడ్ల మరమ్మతుల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారుల సహాయంతో మల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలలో మరమ్మతుల పనులను శరవేగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగిలిన కాలనీలలో అతి త్వరలో పనులు పూర్తి చేస్తామన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

- శైలజ హరినాథ్, కానుకంటి వంశీ విజయ్



నవతెలంగాణ- మేడ్చల్

పదో తరగతి విద్యార్థిని అఖిల ఆత్మహత్యకు కారకులైన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షుడు కానుకంటి వంశీ విజయ్‌లు డిమాండ్ చేశారు. గురువారం స్కూల్ ఎదుట బైటాయించి నిరసన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం గుర్తింపును రద్దు చేసి, ఆత్మహత్యకు కారకులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనపై ఎంఈవో, డీఈవో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రోజురోజుకు శృతిమించుతున్న ప్రయివేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టి విద్యార్థుల తల్లితండ్రులకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీ.వీ.కిషన్ రావు, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, పాతూరి సుధాకర్ రెడ్డి,బీజెవైఎం నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి,అర్జున్, అవినాష్ చారీ, మహేష్, శశాంక్, అభినవ్, గోలి సుమంత్ గుప్త, కొండం ఆంజనే యులు ముదిరాజ్, లవంగ శ్రీకాంత్, చెర్వుకొమ్మి శ్రీనివాస్ గౌడ్, కృష్ణ ప్రియ, జకట బాబు దాస్, డీ.సాయి, శోభారాణి, తోట అనిత, రమేష్ నాయక్, విజయ్, మామిళ్ల నర్సింగ్ రావు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

వార్డు కార్యాలయ భవన నిర్మాణ పనులు పరిశీలన



నవతెలంగాణ - చర్లపల్లి

వార్డు కార్యాలయంపైన నిర్మిస్తున్న అదనపు భవనంలో మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలకు, కాలనీ వాసుల అవసరాలకు ఉపయోగంగా ఉంటుందని కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి అన్నారు. జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంపైన రూ.33 లక్షలతో రెండవ అదనపు అంతస్తు భవన నిర్మాణ స్లాబ్ పనులను కార్పొరేటర్ పన్నాల పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..చాలా కాలనీల వారికి, వివిధ కుల సంఘాలకు వారికి సమావేశాలు చేసుకోవాలంటే, కనీస సౌకర్యాలు లేవని తెలిపారు. ఈ వార్డు కార్యాలయంపైన రెండవ అంతస్తులో నిర్మిస్తున్న భవనం అందుబాటులోకి వస్తే స్థానిక కాలనీ సంఘాల వారికి, కుల సంఘాల వారికి చాలా ఉపయోగకరంగ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు భిక్షపతి, రామారావు, స్థానిక నాయకులు, పైళ్ల ప్రవీణ్, దుల్మిట్ట దయాకర్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమోదిత ఫార్మసిస్ట్స్‌లకు అనురాగ్ విశ్వవిద్యాలయంలో శిక్షణ పూర్తి



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని అనురాగ్ విశ్వ విద్యాలయం లో ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌లో ఫిబ్రవరి 10 నుండి 13 వరకు నిర్వహించిన రెండో బ్యాచ్ "నమోదిత ఫార్మసిస్టుల సర్టిఫికేషన్ ప్రోగ్రామ్" ట్రైనింగ్ గురువారం పూర్తయింది. ఈ కార్యక్రమం ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద ప్రామాణికత, నైపుణ్య వృద్ధి, అప్‌స్కిల్లింగ్ లక్ష్యంగా అమలు చేయబడింది. మొదటి బ్యాచ్ శిక్షణ డిసెంబర్ 5 నుండి 8 మధ్య నిర్వహించారు. ఈ శిక్షణలో ఫార్మసిస్టుల నైపుణ్యాలను పెంచడం, వారి ఉపాధి అవకాశాలను విస్తరించడం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించారు. భారత ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేయబడుతున్న ప్రధాన పథకం. ఈ కార్యక్రమం జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా జీవశాస్త్ర రంగ నైపుణ్య అభివృద్ధి మండలితో కలిసి నిర్వహించబడుతుంది. మొదటి, రెండో బ్యాచ్‌ల లో 40 మంది ఫార్మసిస్టులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం వారికి పరీక్ష నిర్వహించి అర్హతను నిర్ధారించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో డా. బాబా శంకర్‌రావు (కన్వీనర్), డా. వసుధ భక్షి , వెంకటేశ్వర రావు (కోఆర్డినేటర్) కీలక పాత్ర వహించారు.

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కార్పొరేటర్ చర్యలు



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ 134వ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ రైల్వే స్టేషన్ రోడ్డు, రాజీవ్ వీకర్ సెక్షన్ వద్ద డ్రయినేజీ సమస్యను పరిష్కరించేందుకు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి చర్యలు చేపట్టారు. గురువారం అధికారులతో కలిసి డ్రయినేజీ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పాత డ్రయినేజీ వ్యవస్థను తొలగించి కొత్త లైన్ వేయాలని స్థానికులు కోరారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్, సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, ఇబ్రహీం, స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, సాజిద్, భాస్కర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

16న సర్.సివి.రామన్ అవార్డుల ప్రదానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ సామాజిక సేవాసంస్థ సుచిరిండియా ఫౌండేషన్ 32వ సర్.సి.వి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించింది. దేశ వ్యాప్తంగా, తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన 32వ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో 20 మందికి గోల్డ్ మెడల్స్, 40 మంది ర్యాంకర్స్‌కు, 400 డిస్ట్రిక్ ర్యాంకర్స్ కి, 20 మందికి గురుబ్రహ్మ, ఛత్రలయా పురస్కార్ అవార్డ్స్, రాష్ట్ర స్థాయి మెడల్స్, జిల్లా స్థాయి ర్యాంక్స్ వచ్చిన యువ టాలెంట్ విద్యార్థులకు పురస్కారాలను పబ్లిక్ గార్డెన్స్, లలితా కళా తోరణంలో ప్రదానం చేయనున్నట్టు సూచిరిండియా ఫౌండేషన్ నిర్వహకులు లయన్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా డా"లయన్ కిరణ్, సూచిరిండియా అధినేత, (కాన్సల్ జనరల్ రిపబ్లిక్ ఆఫ్ బల్గేరియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) సినీనటుడు రావు రమేష్ పాల్గొనున్నారు.

కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను ఆయన నివాసం వద్ద కొంపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ క్రిష్టారెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రజలకు, కొంపల్లి అభివద్ధికి కషి చేయాలని కోరారు.కాంగ్రెస్ కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.

బాలిక మృతిపై అనుమానాలు..!

- రోడ్డు ప్రమాదంలోనే ఆమె మృతి చెందింది : ఏసీపీ శ్రీనివాసరావు
- సీసీటీవీ వీడియోలు విడుదల



నవతెలంగాణ - కూకట్ పల్లి

మూసాపేట్ మెట్రో సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలిక మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే ఆ బాలిక ఉద్యోగం చేస్తున్న కార్యాలయ యజమాని కొందరు బాలికలకు మద్యం అలవాటు చేసి కార్లలో తిప్పుతున్న వీడియోలు వైరల్‌గా మారడంతో బాలిక మృతి పై అనుమానాలు వ్యక్తమయ్యాయి. బాలిక మతిపైన తమకు అనుమానాలు ఉన్నాయని ఆమె తల్లి ఆరోపించింది. అలాగే ఈ ఘటన పైన బీజేపీ, జనసేన నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాంతో పోలీసులు స్పందించారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన, సీసీటీవీ వీడియోలను విడుదల చేశారు. మీడియాతో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రమాదంలో బాలిక మమత బైక్ పై వెళ్తుండగా, లారీ ఢీకొనడంతోనే మృతి చెందిందని వెల్లడిం చారు. మమత ఉద్యోగం చేస్తున్న కార్యాలయానికి సంబంధించిన యజమాని బాలికలకు మద్యం అలవాటు చేసి కార్లలో తిప్పుతున్న వీడియోలు వైరల్‌గా మారడంతో దానిపై కూడా పోలీసుల స్పందించారు. దానిపై కూడా సమగ్ర విచారణ జరిపించి, నిర్ధారణ అయితే ఓనర్ పైన చర్యలు చేపడతామని ఏసీపీ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాపై కొనసాగుతున్న దాడులు



- స్పెషల్ డ్రైవ్‌తో 71 కు చేరిన కేసులు
- దాడులు కొనసాగుతాయి : రాచకొండ సీపీ సుధీర్‌బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో రాచకొండ పోలీసులు మరోసారి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై రాచకొండ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.

గత కొన్ని రోజులుగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా మీద పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో రెండో రోజు కొనసాగిన స్పెషల్ డ్రైవ్ తో నమోదయిన కేసుల సంఖ్య 71 కి చేరుకుంది. ఎల్బీనగర్ జోన్‌లో 26 కేసులు, మల్కాజిగిరి జోన్‌లో 23 కేసులు, యాదాద్రి- భువనగిరి జోన్‌లో 10 కేసులు, మహేశ్వరం జోన్‌లో 12 కేసులు నమోదయ్యాయి. ఇలా నాలుగు జోన్లలో మొత్తం 107 మంది నిందితుల మీద 71 కేసులు నమోదు చేయడంతో పాటు 44 ఇసుక డంపులలోని 58 లక్షల 72 వేల రూపాయల విలువైన 3762 టన్నుల ఇసుకను సీజ్ చేసి 9 లారీలు, 5 టిప్పర్లు, ఒక మినీ వ్యాన్ మరియు 8 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్‌సుధీర్ బాబు, మాట్లాడుతూ.. ఇసుక మాఫియాను అరికట్టడంలో రాచకొండ పోలీసులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక ముందు కూడా తమ దాడులు ఇలాగే కొనసాగుతాయని, నేరస్తులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

క్రీడా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి



- జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ కె .వెంకటేశ్వర్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విశ్వవిద్యాలయంలో క్రీడా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని జేఎన్టీయూ హెచ్ రిజిస్ట్రార్ కె .వెంకటేశ్వర్ రావు అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వారోత్సవాల సందర్భంగా గురువారం క్రీడా ఉత్సవాలను జేఎన్టీయూహెచ్‌లో ఆయన పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల మాల వేసి పూజ చేసి ప్రారంభించారు. క్రీడా ఉత్సవాలలో భాగంగా వాలిబాల్ ఆటను రిజిస్ట్రార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి క్రికెట్,చదరంగం, క్యారం,షాట్ పుట్, త్రో బాల్,హ్యాండ్ బాల్, వ్యాసరచన, ముగ్గుల పోటీలు తదితర ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ హెచ్ఓడీ డాక్టర్ రాంజీ నాయక్, ప్రొఫెసర్ గిరిధర్ , ఎస్సీ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ ప్రో. మాధవికుమారి, బంజారా విద్యార్థి సంఘం చైర్మెన్ ధారావత్ సరేందర్ నాయక్, వ్యవస్థాపకులు భూక్యా రాజ్ కుమార్, జేఎన్టీయూహెచ్ పూర్వ అధ్యక్షులు లకావత్ భానుప్రకాష్ నాయక్ , జేఎన్టీయూహెచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధారావత్ వినోద్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ ఆకాశ్ నాయక్,సింహాద్రి నాయక్ గేమ్స్ కోఆర్డినేటర్స్ బాయ్స్ శశికుమార్, గౌతమ్, సురేష్, జీవన్, మోహిత్, రాహుల్, తిరుపతి, గర్ల్స్ గేమ్స్ కోఆర్డినేటర్లు ప్రణీత,అనుష,లైలా, సంధ్య, వైశాలి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎండోమెంట్ అధికారులకు రామాలయ కానుకలు అప్పజెప్పిన ఎమ్మెల్యే





నవతెలంగాణ-కూకట్‌పల్లి

రామాలయం అందరిదీ.. అందరికీ సమానంగా పూజలు జరిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థా నంలో కూకట్‌పల్లి స్థానికులు, దాతలు ఇచ్చిన బంగారం, వెండి (బంగారు కిరీటములు/ఆభరణాలు) వస్తువులు అందరి సమక్షంలో ఎండోమెంట్ కమిటీ వారికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుమారుగా 637 గ్రాముల బంగారం, సుమారు 500 గ్రాములు వెండి వస్తువులు అప్పగించినట్టు తెలిపారు. వీటిని ప్రతి పండుగలకు స్వామివారికి అలంకరించటం జరుగుతుందని, అలాగే రామాలయం పక్కన ఉన్న స్థల యజమానులతో మాట్లాడి, వాటికి సంబంధించి, బ్రాహ్మణు లకు నివాసయోగ్యం కోసం, వంటశాలగా ఉపయోగించడం కోసం ఏర్పాట్లు చేసే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. అలాగే 20 అడుగుల హనుమంతుడి విగ్రహం ఏర్పాటు చేయటానికి శిల్పుల నుంచి డ్రాయింగ్స్ తెప్పించామని, ఇప్పటికే రామాలయానికి దాతల ద్వారా ఇచ్చినట్టు చెప్పారు. ప్రతి పండుగలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, మొదటగా వచ్చిన వారికి పూజలు జరిపించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులకు తలెత్తకుండా చూడాలని ఈవోకు ఎమ్మెల్యే సూచించారు. రామాలయంలో ఇంతక ముందు కన్నా ఆదాయం పెరిగిందని, కాబట్టి శ్రీరామనవమి ఇతర పర్వదినాలలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి, ఎక్కువ నిధులు వచ్చేటట్టుగా ప్రయత్నించాలని ఈఓకు తెలిపారు. ప్రసాదం ప్రతిరోజు భక్తులకు అందించాలని సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ. తులసీరామ్, సూర్యరావు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తప్పిపోయిన బాలుడిని తల్లికి అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సూరారం 129 డివిజన్ శివాలయ నగర్ కు చెందిన ఆనంది, అనితల ఐదేండ్ల కుమారుడు ప్రీతం కుమార్ బుధవారం మధ్యాహ్నం శివాలయం నగర్‌లో ఆడుకోవడానికి వెళ్లి తప్పిపోయాడు. బాలుడు మియాపూర్ రోడ్డులో ఏడుస్తూ ఉండడంతో అటుగా వెళుతున్న భౌరంపేట్ నివాసి రమేష్ , చంద్రగిరినగర్ కు చెందిన సిద్ధప్పలు చేరదీశారు. ఆచూకీ చెప్పకపోవడంతో బాబును బుధవారం రాత్రి వాళ్ల దగ్గర ఉంచుకున్నారు. సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకొని సూరారం పోలీస్ స్టేషన్‌లో బాబుని అప్ప గించారు. బాలుని క్షేమంగా అప్పగించిన రమేష్, సిద్ధప్పలను సూరారం సీఐ ఎస్.భరత్ కుమార్ అభినందించారు. బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

ఫ్రీడం ఆయిల్ అధినేతను సత్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

ఫ్రీడం ఆయిల్ అధినేత ప్రదీప్ చౌదరి సేవలు అభినందనీయమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఫ్రీడం ఆయిల్ కంపెనీ ఎండీ ప్రదీప్ చౌదరిని ఎమ్మెల్యే కలిసి శాలువాతో సత్కరిం చారు. గతంలో తనకు మద్దతు ఇవ్వడం. అలాగే వారి సీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక అభివద్ధి పనులు చేయడం, బాలాజీనగర్‌లో సుమారు 2.5 ఎకరాలలో ఫ్రీడం పార్క్‌ను అభివద్ధి చేయడం గొప్ప విషయమని తెలి పారు. అనంతరం రెయిన్‌బో విస్తా పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో స్కూల్ ఏర్పాటు చేయవలసిందిగా వారిని కోరడంతో వారు సానుకూలంగా స్పందిస్తూ కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధిలో తాము కూడా భాగస్వామ్యమ వుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ - కూకట్‌పల్లి

నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో, సుమారు రూ.20 లక్షల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బం దులు తలెత్తకుండా, ముందస్తు ప్రణాళికలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, మహేష్, బషీర్, ఖలీమ్, పుట్టం దేవి, రాజు, శ్రీను, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా శ్రేయస్సే నా లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ప్రజా శ్రేయస్సే తన లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం ఆయన పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నియోజవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కషి చేస్తానన్నారు. ఇది ప్రజా పాలన ప్రభుత్వమని, ప్రజల మేలుకోరే ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరానికి విశేష స్పందన





నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

శ్రీ అష్టలక్ష్మి సహిత గాయత్రి మహాపీఠం, బాలానగర్ లయన్స్ చారిటబుల్ ట్రస్ట్, ప్రగతి లయన్స్ క్లబ్, సంయుక్త ఆధ్వర్యంలో కూకట్‌పల్లి వివేకానం దనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత గాయత్రి మహాపీఠం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆలయ అధ్యక్షులు లయన్ డాక్టర్.చిల్లా రాజశేఖర్ రెడ్డి,ఆలయ పీఠాధిపతి వీరబాబు,వెంగలాస్ క్యాటరర్స్ అధినేత లయన్ ఎల్లా సుబ్బారెడ్డి,ప్రముఖ పారిశ్రామికవేత్త లయన్ జి. మాధవ రెడ్డి, లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ గా భావిస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు దాతలు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం వెంగలాస్(బాలాజీ నగర్) లయన్ ఎల్లా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రగతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శేషయ్య,సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి,భాస్కర్ రావు, జీవిఆర్.గౌడ్, రాఘవరెడ్డి, నాయుడు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఏసీపీ హనుమంత్ రావు



నవతెలంగాణ - కూకట్ పల్లి

హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట అంజయ్యనగర్ లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ వ్యవస్థాపకులు పులి అరవింద్, గుల్ల నాగరాజ్‌ల ఆహ్వానం మేరకు బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు, జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ నరసింహ, ఎస్సై రాజేష్ లు హాజరై రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రోగులకు రక్తం ఎంత అవసరమో అందరికీ తెలుసన్నారు. రక్త దానం చేస్తే ప్రాణాలు కాపాడి కొన్ని కుటుంబాల్లో వెలుగులు నింపినట్టేనని, ఇలాంటి గొప్ప కార్యక్రమంలో,హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఆధ్వర్యంలో చేయడం అభినందించదగ్గ విషయమని నిర్వాహకులను ఏసీపీ అభినందించారు. అనంతరం నిర్వాహకులు పులి అరవింద్ మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న దష్ట్యా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం, బాధితులకు సహాయం అందించాలనే సదుద్దేశంతో, హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఫౌండేషన్‌ను, 2022 వ సంవత్సరంలో స్థాపించినట్టు తెలిపారు. ఇప్పటికే తమ ద్వారా, కొన్ని వేల మంది సైబర్ క్రైమ్ బాధితులకు సహాయం అందించామని తెలియజేశారు. ఫౌండేషన్ మూడో వార్షికోత్సవం సందర్భంగా సమాజ శ్రేయస్సు కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రక్త దాన శిబిరంలో 50 మంది రక్త దానం చేశారన్నారు. హెచ్ఎఫ్‌సీవీ ఫౌండేషన్ అధ్యక్షుడు గుల్ల నాగరాజు, దుండిగల్ ఎస్సై రంజిత్, సనత్ నగర్ ఎస్సై అబ్దుల్ హయ్యాం, గుల్ల కల్పన, అడ్వకేట్ శ్వేత, సాయి సేవా సమితి అధ్యక్షురాలు యర్రం శాంతి గుప్త, కొందరు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, వెంకటేష్, సోమాగోని శశి, జాన్వేష్, వంశీ, అరవింద్, గుల్ల భాగ్య, సోనీ, సిరి, మానస, దివ్య, సతీష్ కుమార్, అఖిల తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్వే సత్యనారాయణ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఓబీసీ సెల్ చైర్మెన్ తూము సంతోష్ కుమార్ అన్న కూతురు వివాహానికి కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, పలువురు నాయకులు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. నాయకులు బి సంజీవరావు, మేకల మైకల్, శ్రీనివాస్ రెడ్డి, సునీల్ యాదవ్, కరుణాకర్ నాయుడు, తమ్మినేని ప్రవీణ్ కుమార్, రాజు ముదిరాజ్, కే బాబు, రామకష్ణారెడ్డి, గిరి నాయుడు, అక్బర్, చిటకూరు కృష్ణ, పార్టీ నాయకులు మిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సభ్యులు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, సంఘంలోని ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉంటూ ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సలహా దారులు ఎడుకుల కృష్ణమూర్తి గుప్త, గౌరవ అధ్యక్షులు గోపన్న మురళీకష్ణ గుప్త, అధ్యక్షులు జూలూరి విజయ గుప్త, మన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజ్ గుప్త, కోశా ధికారి కృష్ణ కుమార్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ జూలూరి వీరేం దర్ గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముడికి సిద్ధి రాములు గుప్త, కార్యవర్గ సభ్యులు ఎర్రం రమేష్ గుప్త, ఎర్రం రాజ య్య గుప్త, సత్యప్రసాద్ గుప్తా, భద్రయ్య గుప్త, శ్యామల రాజు గుప్త, శ్రీరాములు రమేష్ గుప్త పాల్గొన్నారు

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారి నివాసానికి గురువారం మహిళానాయకురాలు సబిత జలంధర్ రెడ్డి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్



ఘనంగా సోమన్నగారి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



కాంగ్రెస్ సుభాష్ నగర్ 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి వరకు వేడుకలు ఘనంగా సాగాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకలకు హాజరయ్యారు. ప్రత్యేకంగా పలువురు కేకులను తీసుకొచ్చి కట్ చేయించి ఆయనకు తినిపించారు. జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, హరికిరణ్, గురువారెడ్డి, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, కరణ్, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రాజు చారి, రవీందర్ ,శ్యామేల్, సత్తి రెడ్డి, భరత్, ఆనంద్, సీతారామ్ రెడ్డి, శ్యామ్, అంజి రెడ్డి, శైలజ , కుల సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



మేడా శ్రీనివాస్ రావుకు కొలన్ జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 22 వార్డ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడా శ్రీనివాస్ రావు తన పుట్టినరోజు సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని బాచుపల్లి లోని కాంగ్రెస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు . అనంతరం మేడ శ్రీనివాసరావుని హనుమంత్ రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సేఫ్టీపై అవగాహన



నవతెలంగాణ-ఓయూ

యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, నెహ్రూ యువ కేంద్రం వారు సంయుక్తంగా రహదారి అవగాహన (రోడ్ సేఫ్టీ అవేర్నెస్) కార్యక్రమాన్ని గురువారం తార్నాకలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రొ.కె. రవీంద్రనాథ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త డా.జె.కృష్ణయ్య, డా.లలిత, డా.సుజాత, బోధనా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బాక్సర్ వర్షితకు ఎమ్మెల్యే ప్రశంసలు



నవతెలంగాణ-ఓయూ

నగరానికి చెందిన మహిళా బాక్సర్ సిల్వరి వర్షిత బాక్సింగ్ ఛాంపియన్షిప్‌ను సాధించి తెలంగాణా రాష్ట్ర ఉత్తమ మహిళా బాక్సర్‌గా షీల్డును కైవసం చేసుకున్న నేపథ్యంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ఆమెను అభినందించారు. గురువారం మోండా మార్కెట్‌లోని తన నివాసంలో కలుసుకున్న వర్షితను అభినందించి, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని, మున్ముందు రోజుల్లో మరింతగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. వర్షితకు తన వంతు ప్రోత్సహం ఉంటుందని పేర్కొన్నారు. బాక్సింగ్ కోచ్ మనోజ్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఓయూ జేఏసీ చైర్మెన్



నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు అయిన సందర్భంగా మంత్రి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి మినిస్టర్ వసతి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అంశంపై గత 30 ఏండ్లుగా ఉద్యమాలు చేసామన్నారు. ఉద్యమాన్ని గుర్తించిన గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని రాష్ట్రాలకు ఇచ్చిన ఆదేశాలను కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదం తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు ముఖ్యంగా మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో తీర్మానించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణకు కావలసిన నివేదికను ఇచ్చిన ఓయూ ప్రొఫెసర్ మల్లేశంకి, మాదిగ ఎమ్మెల్యేలకు, ఉద్యమ సంఘాలకు, విద్యార్థి సంఘాలకు, కుల సంఘాలకు ధన్యవాదాలు తిరుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, సతీష్, శ్రీనివాస్, రవి, కుమార్, సంతోష్, ప్రశాంత్, అరుణ్, చరణ్ పాల్గొన్నారు.

పట్టుదలతో కృషి చేస్తే విజయం కష్టమేమీ కాదు



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

పట్టుదలతో కృషి చేస్తే ఎంతటి విజయాన్ని అయినా సరే సాధించడం కష్టమేమీ కాదని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్ పేటకు చెందిన సిల్వరి పరమేష్ కూతురు వర్శిత రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయన వర్షితను అభినందించారు. జగద్గిరిగుట్టలోని ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న వర్షిత ఈ నెల 11న లాలాపేటలోని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడమే కాకుండా మార్చి నెలలో ఉత్తర ప్రదేశ్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ కాలేజీలో చదువుతూ బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో అభినందనీయం అన్నారు. జాతీయ స్థాయిలో కూడా గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షించారు. బాక్సింగ్‌లో మరింత ఉన్నతంగా రాణించేలా కృషి చేయాలని, అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వర్షిత వెంట బీఆర్ఎస్ బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు కుమార్ యాదవ్, దేశపాక శ్రీనివాస్, అరుణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

సివిల్ సర్వీస్ అకాడమీలో ఎక్స్టెన్షన్ లెక్చర్

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ సివిల్ సర్వీస్ అకాడమీలో నేడు మధ్యాహ్నం రెండు గంటలకు ఎక్స్టెన్షన్ లెక్చర్ జరగనుంది. రిటైర్డ్ ఐఏఎస్ విష్ణు 'అంతర్జాతీయ వ్యవహారాలు-వివిధ దృక్పదాలు' అనే అంశంపై ప్రసంగిస్తున్నట్టు సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సివిల్స్, వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని, వివిధ అంతర్జాతీయ అంశాల పట్ల ఒక అవగాహనను ఏర్పరుచుకోవాలని కొండా తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మధ్యాహ్నం 1.50 లోపు సివిల్ సర్వీస్ అకాడమీకి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఓఎస్డీకి ఓయూ విద్యార్థులు వినతి



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ మొదటి సెమిస్టర్ విద్యార్థులందరిని పరీక్షకు అనుమతివ్వాలని ఓయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ఓఎస్డీ ప్రొ.జితేందర్ నాయక్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కొంత మంది విద్యార్థులు అడ్మిషన్ లాస్ట్ ఫేస్ రావడంతో అటెండెన్స్ లోపం, ఆరోగ్యసమస్యలు వుండటంతో కళాశాలకు రాలేకపోయారని, విద్యార్థులు ఓఎస్డీకి తెలియజేశారు. తప్పకుండా ప్రతి విద్యార్థికి న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకొని ప్రతి విద్యార్థి ఫీజు చెల్లించుకొనే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు విద్యార్థి సంఘాల నాయకులు శరత్ నాయక్, అవినాష్, వికాస్, సాయి, రాకేష్, మధు, శ్రీధర్, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఫీజుల పేరుతో వేధిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలు



- జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ

పరీక్షల సమయంలో ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ స్కూల్స్, కళాశాలల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా కార్పొరేట్ టెక్నో, ఒలంపియాడ్ వంటి స్కూలల్లో, కాలేజీలో ఇలాంటి ఘటనలు తరచూ ప్రత్యక్షమౌతున్నాయని, విద్యాశాఖ అధికారులు చూచి చూడనట్టుగా వ్యవహరించడమే దీనంతటికి కారణమని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రయివేట్ స్కూల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుకుంటూ పోవడం వల్ల సామాన్య, మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఫీజులు చెల్లించే విషయంలో కొద్దిగా జాప్యం జరిగిన విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను ఎక్కడపడితే అక్కడ అడిగి విద్యార్థులను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాయని వాపోయారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన యువజన పరిషత్ స్టేట్ ప్రెసిడెంట్ బూర శ్రీనివాస్, మాల విద్యార్థి సంఘం స్టేట్ ప్రెసిడెంట్ చంద్ర మోహన్ రాయ్, ట్రైబల్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శ్రీను నాయక్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీంద్ర, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరగా పరిష్కరించాలి

- ఎమ్మెల్యే శ్రీ గణేష్, అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎస్సీ, ఎస్టీ కేసులను వేగంగా పర్కిరించాలని, ఆ కేసులను వాదించే పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అదే సామాజిక వర్గానికి చెందిన వారినే నియమించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి కోరారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్, ప్రివెన్షన్ ఆఫ్ ఆన్ ఎస్సీ అండ్ ఎస్టీ డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మే 2022 నుంచి డిసెంబర్ 2024 వరకు జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసులపై జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన పలు అంశాలు, బాధితులు లేవనెత్తిన పలు అంశాలపై అడిషనల్ డీసీపీ సంబంధిత ఏసీపీలతో వివరణ తీసుకున్నారు. పలు సూచనలు చేశారు. ముఖ్యంగా దాడులకు గురైన బాధితులు ధైర్యం చేసి కేసు నమోదు చేయడమే కష్టంగా ఉంటుందని అలాంటి సమయంలో వారిని ఇబ్బంది పెట్టకుండా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. లేట్ అయితే నిందితులు బాధితులను భయపెట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. కొన్ని సందర్భాలలో బాధితులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రా లు లేక ఆలస్యమవుతుండటంతో ఎమ్మెల్యే సూచన మేరకు ఏసీపీలు, ఆర్డీవోలు సమన్వయం చేసు కోవాలని, అట్రాసిటీ కేసులకు సంబంధించి వారం లోగా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయా లని అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే అట్రాసిటీ కేసులలో త్వరిత గతిన దర్యాప్తు పూర్తిచేయాలని, ఛార్జిషీట్ దాఖలు చేయాలని బాధి తులకు త్వరగా న్యాయం అందేలా చూడాలని ఎమ్మె ల్యే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, అడిషనల్ డీసీపీ మనో హర్, హైదరాబాద్ జిల్లాలోని అందరు ఏసీపీలు, హైదరాబాద్, సికింద్రాబాద్ ఆర్డీవోలు, డీవీఎమ్‌సీ కమిటీ సభ్యులు రాంప్రసాద్, సుదర్శన్ బాబు, ఇటిక గోపి, పులి కల్పన, బాధితులు పాల్గొన్నారు.

లేబర్ అడ్డాల మీద కార్మికుల ఎదురుచూపులు

- సీఐటీయూ జోన్ కన్వీనర్ జే స్వామి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

హైదరాబాద్ నగరంలో అనేక లేబర్ అడ్డాల మీద వేలాదిమంది కార్మికులు పని కోసం ఎదురుచూస్తున్నారని జూబ్లీహిల్స్ సీఐటీయూ జోన్ కన్వీనర్ జే స్వామి అన్నారు. గురువారం రహమత్ నగర్ డివిజన్ కమిటీ ఎస్పీఆర్ హిల్స్ చౌరస్తాలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ సీఐటీయూ జోన్ కన్వీనర్ జే స్వామి హాజరై మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో అనేక లేబర్ అడ్డాల మీద వేలాదిమంది కార్మికులు పని కోసం ఎదురుచూస్తున్నారని, వారికి రోజువారీగా సరైన పని దొరకక కుటుంబాలను పోషించుకోవడం అలాగే పిల్లలను చదివించడం రోజు రోజుకి చాలా భారంగా మారింది అని ఆయన తెలిపారు. ప్రభుత్వం పనికి ఆహార పథకాన్ని హైదరాబాద్ నగరంలో భవనిర్మాణ కార్మిక రంగంలో పనిచేసే కార్మికులకు కూడా వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జనరల్ బాడీ అనంతరం లేబర్ ఇన్సూరెన్స్ కార్డులని కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది. సమావేశంలో ముఖ్యమైన డిమాండ్స్, మహిళకు మేటర్నిటీ బెనిఫిట్స్ ప్రస్తుతం ఇస్తున్న 30 వేలను లక్షకు పెంచాలని, మ్యారేజ్ గిఫ్ట్ ఇప్పుడు ఇస్తున్న 30 వేలను లక్షకు పెంచాలని, సహజ మరణానికి ఇప్పుడు ఇస్తున్న రూ.1.30 వేలుని ఐదు లక్షలకు పెంచాలని, యాక్సిడెంట్ జరిగితే ఇప్పుడు ఇస్తున్న రూ.6.30 లక్షలను 10 లక్షలకు పెంచాలని, 60 ఏండ్లు దాటిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని, అన్ని లేబర్ అడ్డాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసి మంచినీరు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీఐటీయూ అధ్యక్షులు బి.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బి దేవదాస్, నాయకులు బి బాలయ్య, ఆర్ జైపాల్, ఏ ఆర్ నరసింహ, టి భాగ్యరావు పాల్గొన్నారు.

బూటకపు సర్వేను మార్చి రీసర్వే చేయాలి

- డా. కొండ దేవయ్య పటేల్



నవతెలంగాణ-బంజారాహిల్స్

సర్వే పేరుతో మరో సారి బీసీలను ప్రభుత్వం మోసం చేయాలని చూస్తే సహించేది లేదని, పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని బీసీ సాధికారత సంఘం గౌరవ అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్ అన్నారు. బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే బీసీల సంఖ్య తగ్గించిందని, ఆధార్, ఓటరు కార్డు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల సంఖ్య కలిపి మొత్తం 1.2కోట్ల జనాభా ఉండగా, తాజాగా విడుదల చేసిన కులగణన జాబితాలో కేవలం 3.64 లక్షలు చూపడం కుట్రగా భావిస్తున్నామన్నారు. తెలంగాణలో 80 శాతానికి పైగా బీసీలుంటే 46 శాతానికి తీసుకవచ్చారని, సుమారు 25 లక్షల మంది బీసీలను జనాభాను అధికారికంగా మాయం చేశారని, మరో పది రోజుల్లో 3.1శాతం మిగిలిన కులగణన చేపడుతామని చెబుతున్న ప్రభుత్వం అది సక్రమంగా నిర్వహిస్తారన్న నమ్మకం బీసీలకు లేదన్నారు. ఇప్పటికే విద్య, ఉద్యోగాల్లో తీవ్రంగా ఎంతో నష్టపోయమనీ ఎస్సీ వర్గీకరణలో ఒక్క శాతం తగ్గితేనే మందకృష్ణ మాదిగ ఆందోళనకు తలొగ్గి ఇంటికి పిలిపించుకొని బుజ్జగించారని, రెండు కోట్లకు పైగా ఉన్న బీసీలు నష్టపోయామని ఆందోళన చేస్తుంటే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. తమిళనాడు మాదిరిగా బీసీల రిజర్వేషన్లు పెంచి 9వ షెడ్యూల్లోకి చేర్చి చట్టబద్దత కల్పించి, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేయాలని, ఢిల్లీని బీసీల తరపున అఖిలపక్ష కమిటీని తీసుకెళ్లాలన్నారు. మరో సారి బీసీలకు అన్యాయం చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల తడాకా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, సర్పంచ్ల సంఘం వ్యస్థాపక అధ్యక్షులు సాదామి భూమన్న యాదవ్, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, ఆరె కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చలపతి రావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పి. వాసు, బేరి రాంచందర్ యాదవ్, మున్నూరు కాపు సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్వీ మహేందర్, నాయకులు పెరుక రమేశ్ పటేల్, జె. వెంకటేశ్వర్ రావు, వేల్పురి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

కనువిందులుగా కంట్రీ క్లబ్ డార్లింగ్స్ డే వేడుక



నవతెలంగాణ-బంజారాహిల్స్

వయసుతో సంబధం లేకుండా ఇటు టీనేజర్లు..అటు సీనియర్ సిటిజన్లు మోడల్స్‌ను తలపించేల అదరగొట్టరు. బేగంపేట్ కంట్రీ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ఆవరణలోనే ఆసియాస్ బిగ్గెస్ట్ డార్లింగ్స్ డే వేడుకలు నిర్వహించారు. దానిలో భాగంగా ఫ్యాషన్ షోను ఏర్పాటు చేశారు. భార్య భర్తలు, అన్నాచెల్లలు, తాత మనమలు, అమ్మమ మనవడు, ఇలా వినూత్న రీతిలో పలు సీకెవన్స్‌లో వాక్ చేస్తూ.. అందరిని అలరించారు. సందర్భంగా కంట్రీ క్లబ్ గ్రూఫ్ చైర్మెన్ వై.రాజీవ్ రెడ్డి డార్లింగ్స్ డే వేడుక ఫోస్టర్‌ను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు. కంట్రీ క్లబ్ ప్రతి ఏడాది హైదరాబాద్‌తో పాటు ముంబాయ్, ఢిల్లీ, కోల్ కత్తా, అహ్మదాబాద్, పూణే, కేరళ, బెంగళూర్, చెన్నై, కొల్లాపూర్ వంటి నగరాల్లో దేశ వ్యాప్తంగా, ఈ వేడుకను నిర్వహిస్తోందని వివరించారు. కుటుంబంలో అందరి ప్రేమ, ఆప్యాయత, అనురాగమే ఈ డార్లింగ్స్ డే అని పేర్కొన్నారు. ఏడాదంతా ఇంటిళ్లపాది సంతోషంగా గడిపే కార్యక్రమాలను క్లబ్ నిర్వహించడంలో తమ క్లబ్ ముందంజలో ఉందని వివరించారు.

మార్చి 2న గచ్చిబౌలిలో డెసిబెల్ డాష్ రన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

వినికిడి సమస్యలపై అవగాహన కల్పించేందుకు మార్చ్ 2న గచ్చిబౌలిలో డెసిబెల్ డాష్ 2025-రన్ ఫర్ హియరింగ్ రన్ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను గురువారం పంజాగుట్టలోని కొలంబస్ కాఫీ ధ కోజీ ఈటరిలో రంగారెడ్డి జిల్లా లోక్ అదాలత్, జస్టిస్ అమిత రాణి, ఇంటెలిజెన్స్ ఐజీ, డా.ప్రేమ్ నాత్ బల్లా, ఈఎన్టి సర్జన్ అండ్ ఫౌండేషన్ చైర్మెన్ డా.ప్రకాష్, ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డా.అశ్విని అమరేశ్వర్, కీర్తి కొలంబస్ కాఫీ అధినేత డా.సోనాలి చతుర్వేది, క్లినికల్ సైకాలజీ కన్సల్టెంట్ శిరీష, అడ్వైసర్ తెలంగాణ ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ లాంగ్వేజి పాథాలజిస్ట్ అసోసియేషన్ డా.ఆరిఫ్ షేక్ ట్రెజరర్ ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డెసిబెల్ డాష్ కేవలం పరుగు మాత్రమే కాదు, ఇది వినికిడి ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి వినికిడి సవాళ్లతో జీవిస్తున్న వారికి మద్దతునిచ్చే శక్తివంతమైన ఉద్యమంగా అభివర్ణించారు. ఈవెంట్ విభిన్నమైన వ్యక్తులను సంస్థలను ఏకం చేస్తూ, రన్నర్లు, వైద్యులు, పారామెడికల్ నిపుణులు, ఐటి కంపెనీలు, ఫార్మాస్యూటికల్ దిగ్గజాలు, క్రీడా ప్రముఖులు, సామాజికవేత్తలు, కళాకారులు, ప్రభావశీలులు, ప్రముఖ పౌరులు, రాజకీయ నాయకులు ఆరోగ్య ఔత్సాహికులు ఆ లక్ష్యాన్ని సాధించాలని తపనతో కదిలి రావాలని పిలునిచ్చారు. మౌర్య ఫౌండేషన్, మైక్రో ఈఎన్టీ ఆస్పత్రుల సంయుక్త ఆధ్వర్యంలో 2 కే, 5కే, 10కే అండ్ వర్చువల్ రన్‌ను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. వినికిడి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఎంతోమంది పూర్తిగా వినికిడి కోల్పోతున్నారని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో శిశువు జన్మించిన వెంటనే వినికిడి పరీక్షలు నిర్వహించి సమస్యలను గుర్తిస్తే తక్షణమే చికిత్సలు అందిస్తారని అటువంటి విధానం భారత దేశంలో లేకపోవడంతో వినికిడి సమస్యతో జన్మించిన వారు తగిన సమయంలో చికిత్సలు అందించకపోతే జీవితకాలం వినికిడి లోపంతో బాధపడాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వినికిడి సమస్యల ప్రాధాన్యత, స్క్రీనింగ్ పరీక్షలు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్స విధానాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించిన నిమిత్తం ఈ రన్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. వర్చువల్ రన్ తోపాటు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలను మైక్రోకేర్ ఈఎన్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ జూబ్లీహిల్స్, కేపీహెచ్బి బ్రాంచ్ నందు మార్చి 3 నుంచి 10వ తేదీ వరకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చివరగా అన్ని సంస్థల వారు వినికిడి లోపాలతో బాధపడుతున్న వారు తమ ఫౌండేషన్ వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం తమ వెబ్‌సైట్ decibelldash.com 9122233354, 9122233374 సంప్రదించాలన్నారు.

వాటర్ వర్క్స్ అధికారులతో కార్పొరేటర్ సమావేశం



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్ మండి కార్పొరేటర్ డా. సామల హేమ గురువారం నామాలగుండులోని తన నివాసంలో వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం అయ్యారు. రానున్న ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి కొరత లేకుండా ఉండేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే కలుషిత నీరు వస్తున్నాయని ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా పని చేయాలని సూచించారు. తన నివాసం ఉండే అపార్ట్‌మెంట్‌లో కలుషిత నీరు వస్తుందని, వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్‌తో సమావేశమై ఎక్కడి నుంచి వస్తుందో అని వాటర్ లైన్ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. తొందరగా సమస్యను గుర్తించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలకు నీటిని వృథా చేయద్దని విజ్ఞప్తి చేశారు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సీతఫలమండి డివిజన్‌లో ఏదైనా పవర్ బోర్స్, హ్యాండ్ బోర్స్ రిపేర్‌లో ఉంటే మా దృష్టికి తీసుకొస్తే రిపేర్ చెపిస్తామని హామీ ఇచ్చారు.



ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సికింద్రాబాద్ రీజినల్ అధ్యక్షులుగా గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఎన్నికైన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మహేందర్ గౌడ్, హరి చారి, సాయిరాం చారి, సుధాకర్ రెడ్డి, ముక్క శ్రీనివాస్‌లు ఆయనను కలిసి సన్మానించారు. నవతెలంగాణ-బేగంపేట్

మాలలకు జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తున్నాం



మాల సంఘాల జేఏసీ చైర్మెన్ జి.చెన్నయ్య

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ ఓ అశాస్త్రీయ వర్గీకరణగా భావిస్తూ మాలలకు జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామనీ మాల సంఘాల జేఏసీ చైర్మెన్ జి.చెన్నయ్య తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు సమావేశంలో కో చైర్మెన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నె శ్రీధర్ రావు, పుణ్యభానులతో కలసి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ముఖ్యమంత్రి మాలలకు తీవ్ర అన్యాయం చేశారని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలను రీసర్వే చేసినట్టుగా ఎస్సీల జనాభాను కూడా రీసర్వే చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో లక్షలాది మంది మాలలతో హైదరాబాదులో భారీ సభను నిర్వహిస్తామన్నారు. నేడు తలపెట్టే తెలంగాణ బంద్‌తో మాల సంఘాల జేఏసీకి సంబంధం లేదనీ దీనిని మాల సమాజమంతా గమనించాలనీ కోరారు. ఈ నెల 15 తరువాత మాలల భవిషత్ కార్యాచరణను ప్రకటిస్తామని, మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఒక్కరే మాట్లాడి మిగతావారు మౌనంగా ఉన్న మాల ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. అంబేద్కర్ వారసులైన మహర్, మాల, నేతకాని కులస్తుల మధ్య చిచ్చు పెట్టే బీజేపీ మద్దతుదారు వెంకటేష్ నేత కుట్రలను ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం 18శాతం రిజర్వేషన్ పెంచాలి, సుప్రీం కోర్టు సూచనల ప్రకారం ఎంఫరికల్ డేటా, లేటెస్ట్ జనాభా లెక్కలు లేకుండా చేసిన వర్గీకరణపై న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు భంగి ఆనంద్, నాయకురాలు సరళ, అంజలి, లలిత, రమ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణ ప్రజల్లో భక్తి భావం పెంపొందించడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాల కోసం తెలంగాణ రాష్ట్ర లలిత విష్ణు పారాయణ సత్సంగ్ కమిటీ అన్నపూర్ణ ఏర్పాటు చేశారు. గురువారం మోండా కుమ్మరిగూడలోని రాజరాజేశ్వరీ దేవి అమ్మవారి దేవాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులుగా అన్నపూర్ణ సమావేశం నిర్వహించి కొత్తగా ఈ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా వీరలక్ష్మి, ఉపాధ్యక్షులుగా రంగమణి, ఎస్ఎస్ కుమారి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా సరోజినిదేవి, శ్రీదేవి, కార్య నిర్వాహక కార్యదర్శులుగా వాణి, విజయలక్ష్మి, కోశాధికారి అరుణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా లలితా పారాయణ సత్సంగ్ కమిటీలను ఏర్పాటు చేసి అన్ని దేవాలయాల్లో లలితా పారాయణం, విష్ణు పారాయణాలను నిర్వహిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందిస్తామని చెప్పారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, యూనిఫాం తదితర వస్తువులను అందిస్తామని చెప్పారు.

కలెక్టర్‌ను కలిసిన డీఎంహెచ్‌ఓ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరి గురువారం జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రుని మర్యాదపూర్వకంగా కలిశారు.

మెకానిక్ ఇంజినీరింగ్ విభాగం హెడ్‌గా ప్రొ. బి.హాధ్యా

నవతెలంగాణ-ఓయూ




ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం హెడ్‌గా ప్రొ.బి.హాధ్యాను నియమిస్తు ఓయూ వీసీ ప్రొ. కుమార్ ఆడర్స్ అందజేశారు. 2007లో ఓయూలో చేరిన హాధ్యా గతంలో విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్‌గా, ఆడిషినల్ చీఫ్ వార్డెన్‌గా, వివిధ రూపాల్లో సేవాలు అందజేశారు. ఆయన వద్ద ఇప్పటి వరకు ముగ్గురు విద్యార్థులు పీహెచ్డీలు పూర్తి చేసి, ఇంకా పలువురు విద్యార్థులు పీహెచ్డీ చేస్తున్నారు. 64 పేపర్స్‌తో పాటుగా ఒక పేటెంట్, ఒక బెస్ట్ పేపర్ కలిగి ఉన్నారు. అంతకుముందు ఆయన రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖలో ఆరున్నర ఏండ్లగా లెచ్చరర్‌గా సేవాలు అందజేశారు. పలువురు ప్రొపెసర్స్, విద్యార్థులు, ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

డాక్టర్ గడ్డం మోహన్ రావుకు

'కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారం'

నవతెలంగాణ-సిటీబ్యూరో

2025 ఏడాదికి గాను డా. గడ్డం మోహన్ రావు పరిశోధన గ్రంథం " చిందోళ్ల చరిత్ర - సాహిత్యం, సంస్కృతి" ఎంపికైందని నిర్వాహకులు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి, ఆచార్య కొలకలూరి సుమకిరణ్ తెలిపారు. డా. గడ్డం మోహన్ రావు ఓయూ తెలుగు శాఖలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వీసీ ప్రొఫెసర్ తంగెడ కిషన్ రావు పర్యవేక్షణలో ' చిందు కళాకారుల జీవన చిత్రణం- సాహిత్యాను శీలనం అనే అంశం మీద పీహెచ్‌డీ పరిశోధన చేసి డాక్టరేటును పొందారు. చిందుల ఎల్లమ్మ, చిందుల హంస, నేను చిందేస్తే, ఎంగిలి పూలు, దొంతర, కొప్పెర, గోరుకొయ్యలు వంటి పుస్తకాలను రాశారు. మోహన్ రావు రాసిన కొంగవాలు కత్తి నవలకు గాను 2019 కేంద్ర సాహిత్య అకాడమి యువపుర స్కారాన్ని అందుకున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 'ఉత్తమ నవలా రచయిత ' పురస్కారాన్ని ప్రదానం చేసింది. విశాల సాహిత్య అకాడమీ అవార్డు, నవతెలంగాణ అవార్డు, అంపశయ్య నవీన్ లిటరరీ ట్రస్ట్ అవార్డు, గంగ్ర హనుమంత రావు మెమోరియల్ అవార్డు, చింతల మణెమ్మ గోపాల్ రెడ్డి మెమోరియల్ అవార్డు, వాన రెడ్డి భాస్కర రావు మెమోరియల్ అవార్డు వంటి ఎన్నో అవార్డులు, రివార్డులను అందుకున్నారు. ప్రస్తుతం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు.



తాజాగా మోహన్ రావు అత్యుత్తమ పరిశోధన గ్రంథం ' కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారం - 2025' కు ఎంపిక కావడం పట్ల వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్, ప్రొఫెసర్ రాచపాళెం చంద్రశేఖర రెడ్డి , హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖాధ్యక్షులు ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, ప్రొఫెసర్ రెడ్డి శ్యామల తదితరులు మోహన్ రావును అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. తనకు కొలకలూరి రామయ్య పురస్కారాన్ని ప్రకటించిన ప్రొఫెసర్ కొలకలూరి ఇనాక్, ప్రొఫెసర్ కొలకలూరి మధు జ్యోతి, ప్రొఫెసర్ కొలకలూరి సుమకిరణ్‌లకు, న్యాయనిర్ణేతలకు మోహన్ రావు ధన్యవాదాలు తెలియజేశారు.

మహిళా సాధికారితకు సరోజినీ నాయుడు కృషి



- తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య నిత్యానందరావు

నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణలో నవ చైతన్య మూలమైన అఘోర నాథ చటర్జీ తొలి బాలికా పాఠశాలను ప్రారంభించిన మహనీయుడని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానంద రావు అన్నారు. ఆయన కుమార్తెగా సరోజినీ నాయుడు మహిళా సాధికారత కోసం కృషి చేసిన భారత దేశ కోకిల అని చెప్పారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికపై కమలాకర చారిటబుల్ ట్రస్ట్, కమలాకర లలిత కళా భారతి నిర్వహణలో డాక్టర్ సరోజినీ నాయుడు జయంతి సభ జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య నిత్యానంద రావు.. ప్రముఖ జర్నలిస్ట్ ఉదయవర్లుకు, ప్రముఖ సాహితీవేత్త చిమ్మపూడి శ్రీ రామ మూర్తికి జీవిత సాఫల్య పురస్కారం బహుకరించి మాట్లాడారు. ఉదయవర్లు నాడు విలువలుగల జర్నలిస్ట్‌గా పని చేసి తదనంతర కాలంలో ఎందరో ప్రముఖుల జీవిత చరిత్రకు అక్షర రూపం ఇచ్చారని చెప్పారు. చిమ్మపూడి శ్రీరామ మూర్తి రాగావధానం అనే సాహిత్య సంగీత ప్రక్రియను రూపకల్పన చేసిన సంగీతజ్ఞుడు సాహితీ వేత్త అని ప్రశంసించారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ సరోజినీ నాయుడు కవయిత్రి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న యోధురాలు అన్నారు. పురస్కార గ్రహీతలు ఇరువురూ వారి రంగాలలో లబ్ధ ప్రతిష్ఠులు అని అభినందించారు. కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణు గోపాలాచారి పురస్కార గ్రహీతలను అభినందించారు. డాక్టర్ ఓ భాగ్య లక్ష్మి, డాక్టర్ శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్న సభకు భారతీ కమలాకర్ స్వాగతం పలికారు. తొలుత శశి బాల వెంకట స్వామి నాయుడుల నిర్వహణలో కవి సమ్మేళనం జరిగింది.

మానవతా దృక్పథంతో జంతువులను ప్రేమించాలి

- యానిమల్ ఛారిటీ హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ ఇండియా మిషన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

యానిమల్ ఛారిటీ హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ ఇండియా మిషన్ సంస్థ మద్దతుదారు గ్రామీ-నామినేట్ చేయబడిన గ్లోబల్ పాప్ సూపర్ స్టార్ సియా నుండి ప్రత్యేకమైన సంగీతాన్ని కలిగి ఉన్న కొత్త గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. యానిమల్ ఛారిటీ హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ ఇండియా గురువారం భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా జంతువుల కోసం శాశ్వతమైన మార్పును సృష్టించే లక్ష్యంలో స్పష్టతని నెలకొల్పడానికి హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్‌గా దాని పునఃప్రారంభం కోసం గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ ప్రచారాన్ని దేశంతో పాటు హైదరాబాద్ నగరంలో ప్రకటించింది.

హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్‌గా ఈ మార్పు ప్రపంచవ్యాప్తంగా అమలులోకి వస్తుందనీ, అన్ని జంతువుల పట్ల దాని నిబద్ధతను హైలైట్ చేస్తూ సంస్థ ప్రపంచ ప్రభావాన్ని నొక్కి చెబుతుంది.

ప్రపంచవ్యాప్తంగా 30 ఏండ్లకు పైగా భారతదేశంలో ఒక దశాబ్దానికి పైగా, హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్-గతంలో హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ అని పిలువబడేది-జంతు హింస, బాధలకు మూల కారణాలను పరిష్కరించడానికి పని చేసింది. సాదు, క్రూరత్వం కలిగిన జంతుల మాంసాల పరిశ్రమలు వెలిశాయి. దీంతో జంతుల జాతులు నశించి పోతున్నాయని వాటిని కాపాడుకోవడానికి జంతు హింసను అంతం చేయడానికి సాహసోపేతమైన పనిని తెలియజేయడానికి అంతర్జాతీయ సంస్థలను ఒక కొత్త పేరు లోగోతో ఏకం చేస్తోందనీ నమ్మకాన్ని సంస్థ వెళ్లబుచ్చింది.

మహిళా న్యాయవాదులకు

బార్ ఎలక్షన్స్‌లో 33శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి

- సీనియర్ న్యాయవాది జిల్లా రమణారావు



నవతెలంగాణ-మీర్‌పేట్

భారతదేశ జనాభాలో సగ భాగమైన మహిళలకు అన్ని రంగాలలో 33శాతం రిజర్వేషన్ కల్పించినట్లు మహిళా న్యాయవాదులకు కూడా బార్ ఎలక్షన్స్‌లో 33శాతం రిజర్వేషన్స్ తక్షణమే వర్తింపజేయాలని సీనియర్ న్యాయవాది జిల్లా రమణారావు అన్నారు. కొద్ది రోజుల్లో బార్ కౌన్సిల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా సీనియర్ న్యాయవాది జిల్లా రమణారావు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. భారతదేశ జనాభా సుమారు 140 కోట్లు అందులో మహిళల జనాభా శాతం 48.41 శాతం ఉందన్నారు. వరల్డ్ బ్యాంక్ డాటా 2011, 2022 సంవత్సరం సెన్సస్ ప్రకారం 48.5శాతం మహిళా జనాభా, మహిళా రిజర్వేషన్ బిల్ 2023 యొక్క ముఖ్య ఉద్దేశం 33శాతం మహిళా రిజర్వేషన్స్ ను పార్లమెంట్‌లో, అసెంబ్లీలో 33శాతం మహిళా రిజర్వేషన్ ఎలక్షన్స్‌లో కల్పించి నట్లయితే సామాజికంగా, ఆర్థికంగా అభివద్ధితో పాటు మహిళలు రాజకీయ అభివద్ధి సాధించవచ్చు అని పేర్కొన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం ఫిబ్రవరి 2023 నాటికి రిజిస్టర్ చేసుకున్న న్యాయవాదులు సుమారు 15,42,855 అందులో 15.31శాతం మహిళా న్యాయవాదులు రిజిస్టర్ చేసుకొని ఉన్నారని తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో రిజిస్టర్ చేసుకున్న న్యాయవాదులు సుమారు 55 వేలమంది ఉన్నా అందులో సుమారు 20శాతం మహిళా న్యాయవాదులు అనుకున్న సుమారు 15 వేల మంది మహిళా న్యాయవాదులు ఉంటారని వెల్లడించారు. అందులో 33శాతం రిజర్వేషన్ ఫర్ ఉమెన్ బార్ అసోసియేషన్ ఎలక్షన్స్‌లో సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం మూడు పోస్టులు రిజర్వేషన్ మహిళకు, 33శాతం న్యాయవాదులకు రాబోయే ఢిల్లీ హైకోర్టు బార్ అసోసియేషన్ ఎలక్షన్స్‌లో, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆఫ్ ఢిల్లీ ఎలక్షన్స్‌కి కూడా వర్తించే విధంగా డైరెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. 15 వేల మంది మహిళా న్యాయవాదులు అందులో 33శాతం రిజర్వేషన్ సీట్ల ప్రకారం సుమారు 5 వేల మంది మహిళా న్యాయవాదులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 110 బార్ అసోసియేషన్స్‌లో మహిళా న్యాయవాదులకు ప్రాతినిధ్యం ఉండాలి, కానీ 1961 నుండి ఇప్పటివరకు సుమారు ఆరు దశాబ్దాలుగా రిజర్వేషన్‌లు పాటించకపోవడం వలన మహిళా న్యాయవాదులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాజ్యాంగం కల్పించిన 33శాతం రిజర్వేషన్ ఫర్ ఉమెన్ పార్లమెంట్, అసెంబ్లీ, పంచాయతీ ఎన్నికల్లో వర్తించిన మాదిరిగా ఉండాలన్నారు. ఈ మధ్యే సుప్రీంకోర్టు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారం ఢిల్లీ బార్ అసోసియేషన్‌కు 33శాతం మహిళా రిజర్వేషన్ ఎలా కల్పిస్తున్నారో భారతదేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలకు 33శాతం రిజర్వేషన్ మహిళా న్యాయవాదులకు కల్పించాలని కోరారు. బార్ అసోసియేషన్ ఎలక్షన్స్‌లోనే కాకుండా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎలక్షన్స్ వివిధ రాష్ట్రాల బార్ కౌన్సిల్ లకు 33శాతం మహిళా రిజర్వేషన్లను వారి వారి జనాభా దామాషా ప్రకారం కల్పించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించినట్లయితే వివిధ బార్ అసోసియేషన్స్, బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో మహిళా న్యాయవాదుల ప్రాతినిధ్యం పెరగడంతో పాటు అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించబడి రాజకీయ అభివద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చొరవ తీసుకొని రాబోయే 2025 ఎలక్షన్స్‌లో మహిళా రిజర్వేషన్ వివిధ బార్ అసోసియేషన్స్ మరియు బార్ కౌన్సిల్ తెలంగాణ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు తక్షణమే వర్తింపజేయాలని సీనియర్ న్యాయవాది జిల్లా రమణారావు డిమాండ్ చేశారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-హయత్‌నగర్

ఉరి వేసుకుని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యవంశం కాలనీ, లక్ష్మారెడ్డి పాలెం, పెద్ద అంబర్‌పేటకు చెందిన గుంజ ఆనంద్(16) ఈ నెల 11న అతని రూమ్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 12న ఉదయం అతని తల్లి గుంజ శాంతమ్మ ఎన్నిసార్లు తలుపు తట్టినా తలుపులు తీయకపోయేసరికి అనుమానం వచ్చి కిటికీలో నుండి చూడగా గుంజ ఆనంద్ ఉరి వేసుకొని కనిపించాడు. వెంటనే తన ఇంటి ఓనర్ సురేష్ సహాయంతో రూమ్ తలుపులు పడగొట్టారు. గుంజ ఆనంద్ అప్పటికే మృతి చెందాడు. తన కొడుకు చావుకు భారతి, విగ్నేస్‌లు కారణం అని మృతుడి తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



IN THE COURT OF THE HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE R.R. DISTRICT, AT: L.B. NAGAR
I.A. No. 90 OF 2024 IN O.S. No. 303 of 2024

Between
Sri Sardar Devender Singh ...Petitioner/Plaintiff
AND
P. Salva Raju & Another ...Respondents/Defendants

To,
P. Salva Raju, S/o. Late Pungavanan, Aged about 50 years, Occ. Business, R/o. Plot No. 304, Block No.3,Kalki Chambers, Near Bharath Petrol Bunk, Madeenaguda, Hyderabad -49 Presently R/o. Flat No. 102, Sri Sita Ramanjaneya Estate, Mithi Nagar,Miyapur, Tirmalagiri, Hyderabad

Whereas the above named Petitioner/Plaintiff filed the above I.A. for not alienating the petition schedule property i.e., agriculture land, admeasuring Acres 2-00 Guntas, in Sy. No. 50/124, situated at Madanpally Village and Gram Panchayat, Shamshabad Mandal, R.R. District, and bounded by North: Land belongs to Indira Behatia and Nirmal Behatia & 24 feet road, South: Land belongs to Sy. No. 50/Part, East: Land belongs to Sy. No. 50/Part, West: Land belongs to Vendor/Agreement Holder & 24 feet wide road, and the suit filed for Specific Performance in respect of the land, and the I.A., is posted to **03.03.2025** for your appearance, at 10:30 A.M. before the Hon'ble Court, in person or with advocate, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT//
A.GOVINDA REDDY
Advocate
#1-9-285/1/B, Vidyanagar, Hyd-500 044, Mobile No. 9441885086
Counsel for the Pet/Plaintiff

IN THE COURT OF THE HON'BLE PRINCIAPL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: SHADNAGAR
O.S No. 357 OF 2021

Between:
Smt.Thotha Lalitha ... Petitioner/Plaintiff
A N D
Smt. Yelganamoni Anjamma & others ... Respondents/ Defendants

To;
Def No.2 Smt. Golla Satyamma, W/o.Golla Ramakistaiah Aged about 48 years, Occ: Agriculture, R/o. 2-70, Rangapet Village, Nandigam (M), Ranga Reddy District.
Def No.13. Smt. Beesupally Lalitha Venkatesh, W/o B.Venkatesh Aged about 42 years, occ: House wife, R/o 8-222/8/66/E/1, Flat No.203-G-57, Vishnuvihar Apartment, Madhuranagar, S.R.Nagar, Ammerpet, Hyd-500038

Please take notice that, the Plaintiff have instituted the above suit vide OS No.357 of 2021 before the Hon'ble Principal Junior Civil Judge Cum Judicial Magistrate of First Class, at.Shadnagar against you and others for Partition and Separate Possession of suit schedule property and the same is posted for your appearance. Hence you are hereby directed to appear, before the Hon'ble Principal Junior Civil Judge cum Judicial Magistrate of First Class at.Shadnagar, Shadnagar Additional District Court Complex, on **02.05.2025** at.10.30am either in person or through Advocate, failing which the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
T. SREENIVASA REDDY
ADVOCATES,
3-11-467/NR, Shivaganga Colony, L.B.Nagar-Hyderabad74
Cell: 9985829658

CHANGE OF NAME

I, Mrs. **Shweta Sarda**, W/o. Amit Sarda, Aged About 38 Yrs Occupation: Business, R/o. H.no: 6-3-167,168, 6th Cross, Hasthinapuri Colony, Ammuguda, kapra Sainikpuri, Secunderabad, Hyderabad, Telangana-500094. Do hereby declare that my passport Vide No: N4670748 issued by Govt of India, in that passport my Name was wrongly mentioned as "**SARDA SWETHA**" Instead of "**SHWETA SARDA**". I Request you to Accept both above names "**SARDA SWETHA**", and "**SHWETA SARDA**" are one and same person only.

IN THE COURT OF HON'BLE IInd SENIOR CIVIL JUDGE MEDCHAL – MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI
I.A. No 322 of 2024 In I.A No 339 of 2023 In O.S No 856 of 2022

Between :
Gunturi Bhaskar Rao, S/o Late Punnaiah Aged about 74 Years, Occ: Social Worker, R/o: D.No. 1-9-321/A, Vidya Nagar, Hyderabad -44 ...Petitioner/Plaintiff
AND
1.K.Viswanatham, S/o Sanyasaiah, Aged about 64 years, Govt.Employee, R/o Flat # 202, Sai Krishna Nilayam, Kothapet, Ranga Reddy Dist., 500035.
2.K.Shanta Kumari, W/o K.Viswantham, Aged about 57 years, Occ. House wife, R/o. Flat # 202, Sai Krishna Nilayam, Kothapet Ranga Reddy Dist ....Respondent/Defendants

Whereas the Petitioner/ Plaintiff has instituted a suit for specific performance against you and the above I.A No. 322 of 2024 in I.A No.339 of 2023 in O.S No.856 of 2022 have been filed by the Petitioner/Plaintiff against you. You are here by summoned to appear before in the Court of Hon'ble 2nd Senior Civil Judge, Medchal -Malkajgiri Dist, at Malkajgiri in person or through Advocate duly instructed on **27.02.2025** at 10.30 A.M., failing which matter will be heard and decided on the material available on record/merits.

' BY THE ORDER OF THE COURT '
Sd/- **A. RAM MURTHY**
RAVULA RAJASHEKHAR
Office: Flat No. 405, A -Block, Royal Pavilion Apartments, Ganesh Nagar, Lane Opp: Big Bazar,Ameerpet, Hyderabad - 500016. Email : ravula.shekhar@gmail.com
Cell No: 8008041338

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
E.P. NO.39 OF 2022 IN O.S. NO. 422 OF 2012

Between:
K.S.N.L. Kamala ....D.Hr/Plaintiff
Vipanchi Chit Pund Limited, And 3 others ....J.Drs/Defendants

To.
1. Vipanchi chit fund limited, Regd. office, Rep.by its Managing Director, Flat No.607, 6th Floor, Babukhan Estate, Basheer bagh, Hyderabad.
2. A.Ramakrishna Managing Director, Vipanchi Chit Fund Limited, Regd.Office, FlatN0.607, 6thFloor, Babukhan Estate, Basheerbagh, Hyderabad.
3.P.Narayana Goud Direct, Vipanchi Chit Fund Limited, Regd.Office, FlatN0.607, 6thFloor, Babukhan Estate, Basheerbagh, Hyderabad.
4.Vipanchi Chit Fund Limited, Rep. by its Branch Manager, Sri Veera Chary, H.No. 6- 12-41, M.G Road, Ganesh Basti, Kothagudem Town, Bhadradri Kothagudem Dist.

The D.Hr/Plaintiff has filed above E.P for sale of below mentioned schedule property for realization of Decreetal Amount of Rs. 7,90,040/- against the J.Dr. Whereas in the above mentioned execution petition on the file of the Prl. Senior Civil Judge, Kothagudem the decree holder has applied for the sale of schedule property. You are hereby informed that the above case is posted on 06-03-2025 and you are requested to attend the Hon'ble Court either in person or through advocate on 06-03-2025 at 10.30 am, failing with the case will be determined exparte.

SCHEDULE OF PROPERTY
RCC building bearing H.No.6-12-41 situated at M.G. Road, Ganesh Basti,Kothagudem town, Bhadradri Kothagudem District, bounded by:-
East : M.G Road
West : House of Avula Vijaya
North : Municipal Road
South : House of Avula Subash
Place : Kothagudem
Date : 13-02-2025

C.H.V.N. NAGESH KUMAR
Advocate, Kothagudem
Cell.No. 9394767179

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTRES REDRESSL COMMISSION, L.B. NAGAR, AT: RANGA REDDY DISTRICT
C.C. NO 49 of 2024

Between:
SRINIVAS MANGIPUDI ...Complainant
AND
Amazon Seller Services Pvt. Ltd. & Others ...Opposite Parties No. 1 to 4

To
Srikanth S/o. Narimulu Aged 27 years; Occ., Delivary boy, R/o. Miypur, Hyderabad.

Please take the notice that the above named Complainant filed the above C.C. No. 49 of 2024 against you before The Hon'ble District Consumer Disputes Redressal Commission, L.B. Nagar, At: Ranga Reddy District and above Hon'ble Commission pleased to issue service of summons on you through paper publication and posted the above case on 20-2-2025 for your appearance.
Hence appear before the said court on **20-2-2025** cither in person or through an advocate, otherwise the matter will be decided by the court of law basing on the material available and according to law.

By order of the Hon'ble Consumer Disputes Redressal Commission
Smt. P. Padmavathi,
Advocate,
Vertex lake view colony, Nizampet, Hyderabad.90

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY

O.S.NO. 332 OF 2023

Between:
BANK OF INDIA
Gachibowli Branch,
Gachibowli,
Hyderabad. **...Plaintiff**
AND
M/s Green Infra and Others ...Defendants
TO
Mr.Talla Sridhar,
S/o Mr.Talla Jangaiah
Aged 43 years,
Partner of
M/s Green Infra,
H.No. 8-2-293/82/A/488,
Jubilee Hills, Hyderabad.

Take notice that the Plaintiff filed a Suit against you for recovery of **Rs.6,84,540.79 ps** The Suit stands posted to 25-02-2025 for your appearance before the above Court and if you fail to appear in person or by an Advocate **25-02-2025 at 10-30 A.M** before the above Court, you will be set ex-parte and the case will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
P. SUSEELA
& R. MANI KUMAR
Advocates
H.No. 3-4-376/6/2,
Basanth Colony,
Lingampally, Kachiguda,
Hyderabad-500 027.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE, AT : MALKAJGIRI
O.S. No.457 OF 2020

Between:
State Bank of India, RACPC, Moula Ali, Hyderabad. ..Plaintiff
And:
Mr. Amarnath Goud Chennam ...Defendant

To,
Mr. Amarnath Goud Chennam S/o. Balaram Goud Aged 38 years, Occ: Business, H.No.8-3-169/60/123, BJR Nagar, Yousufguda, Hyderabad.

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or through duly instructed Advocate at 10-30 AM on **19-02-2025** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.

SMT. RAPAKA ARUNA, B.A, B.L.,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyderabad-60.
Cell: 9030617991

IN THE COURT OF THE XXII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 1118 OF 2023

BETWEEN:
CANARA BANK
HSE Branch, Himayathnagar .... Plaintiff
AND
Mr.ULUGURU YUGENDHER and another ... Defendants

TO
1. Mr.ULUGURU YUGENDHER, S/o. U.Ranadheer, Aged about 36 years,Occ: Software Engineer, R/o. Flat No.3B, ATLAS Apartments, Opp. Rainbow Hospital, Road No. 10, Banjara Hills, HYDERABAD-500034.
2.Mr.TANDRAYOGI,S/o.Not known to Plaintiff,Aged about Major, Occ: Software Engineer, R/o.H.No.238, Old MUDFORD, Secunderabad, HYDERABAD-500003.

Take notice that the Plaintiff filed Suit against you for recovery of **Rs.2,85,966-41ps**. The suit stands posted to **06-03-2025** for your appearance before the above Court and if you fail to appear in person or by an Advocate on **06-03-2025** at 10-30 A.M before the above Court, you will be set ex-parte and the suit will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
R.MANI KUMAR & P.SUSEELA
Advocates
H.No.3-4-376/6/2, Basanthnagar Colony, Lingampally, Kachiguda, HYDERABAD-500027

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT : AT HYDERABAD
I.A.NO.104 OF 2025 IN O.S.NO.2588 OF 2020

Between :
M/s. Canara Bank
S.R. Nagar Branch, Hyderabad. .....Petitioner/Plaintiff
AND
Boddupalli Ruth & another .....Respondents/ Defendants

To
1) Boddupalli Ruth, D/o. B. Narsimha, aged about 30 years, Occupation : Student, R/o. Flat No.31, Deshmukh colony, Hayathnagar, R.R.Dist. (TS) - 500075
2) Boddupalli Narsimha, S/o. Boddupalli Ramulu, aged about 55 years, R/o. Flat No.61, NP, Padma vati nagar Colony, Backside of Old Masjid, Hayathnagar, R.R. Dist. (TS) - 500075.

Please take notice that the Plaintiff Bank filed the above suit No.2588 of 2020 against both of you for recovery of Rs.1,78,629-25 and the said suit stands posted to 10-3-2025 at 10.30 a.m. before the above Court, both of you will be set exparte and the suit will be decided in your absence.

//BY ORDER OF THE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD//
G.Ram Reddy, B.com., LLM.
Panel Advocate for Canara Bank, Twin City Market complex, Room Nos.6 & 7, 2nd Floor, Moazamjahi Market, Hyderabad, TS - 500001
Cell : 8985604546, 7981730881

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: GANNAVARAM, KRISHNA. A.P.
O.S.No. 44/2024

Between:
Paruchuri Padmaja Rani ...Plaintiff
AND
Vemulapalli Venkata Lakshmi & 3 others. ...Defendants

To
D4-Potla Prathyusha, W/o,Sai Rao. R/o.9-147/D. S/G-4, Flat.No.G4 Dhanvi Square Apartment. srinivasa Nagar colony Nizampet, HYDERABAD-500 090, Telangana State.

పై నెంబరు దావాలో మీరు 4వ ప్రతివాదిగా వున్నారు. సదరు దావా వాయిదా ది.20.03.2025 నోటీసు నిమిత్తం హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

పోట శ్రీనివాసరావు,
ప్లైయింటిఫ్ తరపు అడ్వకేట్,
న్యూ పోస్టల్ కాలనీ, ప్లాట్ నెం.225, 7వ లైన్,
విజయవాడ-500 010, సెల్.88973 26056

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: LB NAGAR.
L.G.O.P.No.1049 OF 2016

Between:
Abdul Nayeem and others ....Petitioners/Applicants
And
P.Kamala and others ...Respondents/Respondents

NOTICE

To
M/s. Siri Media Pvt. Ltd.Rep. by its Director, K. Ramakrishna Prasad, S/o.Chittaiah, R/o.H.No.5-1-530/14, Mirza Business Centre, Hill Street, Secunderabad, T.S. - 500 003.
(Respondent No.3)

Take notice that the above LGOP filed by the Applicants against the Respondents herein. The said LGOP is posted to 03-03-2025. Kindly be present either in person or through advocate before the said Hon'ble Court at 10:30 A.M. otherwise the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
M/s. MOHAMMED SHUJAUDDIN]
ADVOCATE
#16-7-311/2, Opp. Sahifa Masjid Azampura, HYDERABAD-500024
(O) 2451 2348, Cell:9000007006

IN THE COURT OF THE HON'BLE PRL SR CIVIL JUDGE: R.R.DIST, AT: L.B.NAGAR
SOP.No.33 OF 2024

Between:
Smt.Kadari Yadamma, ...Petitioner
AND
Sri.M.Kiran Singh and others ...Respondents

To,
Respondent No.12:
All Concern ....Respondent

Please take notice that the Petitioner has instituted a OP for issuance of Sucession certificate in SOP 33 of 2024 against you. Hon'ble court ordered the notices through paper publication. You are hereby called upon to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the SOP and IA or who shall be accompanied by some person able to answer all questions on the 17th day of , March 2025 at 10-30 O' clocks in the forenoon to answer the claim, and further you are hereby called upon to file on that day a counter of your defence and to produce on the said day all document in your possession or power upon which you base your defence.
TAKE notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.

S.SRIDHAR RAO
Advocates, High Court
at Hyderabad
Mobile:, 9652885481

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT & SESSIONS JUDGE-CUM-PRINCIPAL FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUKATPALLY
O.S.No.362 of 2019

Between:
Thumu Narasinga Rao and another ...Plaintiffs
And
V.Subba Raju and others ...Defendants

To
1.Sri Shaik Shareef, S/o.Shaik Bhik, age:50 years, Occ: Business, R/o.H.No.8-4-335, Erragadda, Hyderabad
2.Guruvaus, S/o. Not known to the plaintiffs age:Major, Occ: Business C/o.K.Pandu Goud H.No.12-7-100/3, Muskipet, Moosapet, Hyderabad
3.Mohd.Babubhai, S/o.Not known to the plaintiffs age: Major, Occ: Business C/o.K.Pandu Goud H.No.12-7-100/3, Muskipet, Moosapet, Hyderabad
4.Mohd. Amith, S/o.Not known to the plaintiffs age: Major, Occ: Business C/o.K.Pandu Goud, H.No.12-7-100/3, Muskipet, Moosapet, Hyderabad
5.Mohd.Nazeer, S/o.Not known to the plaintiffs age: Major, Occ: Business C/o.K.Pandu Goud, H.No.12-7-100/3, Muskipet, Moosapet, Hyderabad
6.Mohd.Hameed, S/o.Not known to the plaintiffs age: Major, Occ: Business C/o.K.Pandu Goud, H.No.12-7-100/3, Muskipet, Moosapet, Hyderabad
7.Mohd.Raheem, S/o.Not known to the plaintiffs age: Major, Occ: Business C/o.K.Pandu Goud, H.No.12-7-100/3, Muskipet, Moosapet, Hyderabad ...Defendants 5 to 11

Please take notice that the plaintiffs have filed above suit for Perpetual Injunction against defendants and the said case is posted on 28-02-2025 for your appearance. Therefore, you are hereby called upon to appear either in person or through an Advocate in the above said suit before the III Addl. District & Sessions Judge-Cum-Principal Family Court, Medchal-Malkajgiri District at Kukatpally on 28-02-2025 at 11.30 a.m ., failing which the case will be decided on merits in your absence.

// BY ORDER OF THE COURT/ /
M/s.M.NAVANEETHA RAO
B.KOTILINGAM
Advocates
Off: Flat No.202, 2nd Floor Gokul Enclave, Opp. Govt. Jr. College, Kukatpally, Hyderabad -72
Ph.No.098489 23135

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | www.navatelangana.com

జోనల్ కమిషనర్‌కు సేవాలాల్ జయంతి ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-చంపాపేట్



హైదరాబాద్ జిల్లా యాకుత్‌పురా నియోజకవర్గం చార్మినార్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ వెంకన్న నాయక్‌ను గురువారం బంజారా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రవీంద్ర నాయక్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంజారా సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను రావాలని కోరుతూ రవీంద్రనాయక్ నగర్ కాలనీ అధ్యక్షులు విస్లావత్ కృష్ణ నాయక్, రామ్ కుమార్, గౌతమ్ నాయక్, మహేష్, శ్రీనులు జోనల్ కమిషనర్ వెంకన్న నాయక్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

ఆర్టీసీని ప్రయివేటు పరం చేస్తే ఉద్యమమే : ఆర్టీసీ కార్మికులు

నవతెలంగాణ-హయత్‌నగర్



ఎలక్ట్రిక్ బస్సులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం చూస్తుంటే ఆర్టీసీని ప్రైవేట్ పరం చేస్తున్నట్టు అనిపిస్తుందని ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఈదురు వెంకన్న చెప్పారు. గురువారం హయత్ నగర్ 1 అండ్ 2 డిపోలను రాష్ట్ర జేఏసీ నాయకులు సందర్శించి సమ్మె గురుంచి కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిపో జేఏసీ నాయకులు ఆమనగంటి వెంకన్న, జేఏసీ వైస్ చైర్మెన్ థామస్ రెడ్డి, జేఏసీ కో కన్వీనర్ కత్తుల యాదయ్య, డీకే రావు, అచ్చాలు, చంద్రయ్య, యాదయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య, సతీష్, సంజీవ్, ఆనందయ్య, కే ఆర్ రెడ్డి, సురేందర్, నాగరాజు, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక విక్రయించే చిరు వ్యాపారుల జోలికి వెళ్లొద్దు



మధు యాష్కీ గౌడ్

నవతెలంగాణ-ఎల్బీనగర్

ఇసుక విక్రయించే చిరు వ్యాపారుల జోలికి వెళ్లొద్దు అని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ అన్నారు. ఇసుక కుప్పలు (డంపులు) ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్న ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలకు చెందిన చిరు వ్యాపారస్తులు గురువారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ కొన్ని రోజులుగా ఇసుక డంపులపై ఎస్‌ఓటీ పోలీసులు దాడులు చేస్తూ, కేసులు పెడుతున్నారని, తమ సమస్య పరిష్కరించాలని మధుయాష్కీ గౌడ్‌ను కోరారు. స్పందించిన మధుయాష్కీ వెంటనే రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబుకి ఫోన్ చేసి మాట్లాడారు. కాళేశ్వరం నుంచి పెద్ద లారీలలో వచ్చే ఇసుకను కొనుక్కొని రిటైల్‌గా విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్న వారి జోలికి పోవద్దు అని అన్నారు. లారీలలో నుంచి కొనుక్కొని చిల్లరగా విక్రయించుకునే చిరు వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. అక్రమంగా రవాణా చేసేవారిని కాకుండా, చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. కమిషనర్ కూడా అక్రమంగా లారీలలో ఇసుకను తరలించే వారిపై మాత్రమే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారని తెలిపారు. ఈ క్రమంలో వేగంగా స్పందించిన రాచకొండ కమిషనర్ తమ కిందిస్థాయి అధికారులందరికీ వెంటనే సూచనలు చేసినట్టు తెలిపారు. వేగంగా సమస్య పరిష్కారం కావడంతో చిరు వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మధుయాష్కీ గౌడ్‌కు, సీపీకి చిరు వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

స్మశానవాటికను కాపాడాలని వినతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ గ్రామ పరిధిలో ఉన్న 6ఎకరాల 23గుంటల ప్రభుత్వ భూమిని స్మశాన వాటికకు కేటాయించిందని స్థానికులు తెలిపారు. ఆ భూమిని ఏ ఇతర అవసరాలకు కేటాయించకుండా స్మశాన వాటికకు ఉండే విధంగా చూడాలని కోరుతూ గురువారం బాలాపూర్ తహసీల్దార్ ఇందిరా దేవికి బడంగ్ పేట్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడంగ్‌పేట్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 110లో గల 6ఎకరాల 23గుంటల ప్రభుత్వ భూమిని దాదాపు 35 ఏండ్ల కిందట గ్రామ ప్రజల కోరిక మేరకు ఆనాటి గ్రామ పంచాయతీ పాలక వర్గం తీర్మానం చేసి, స్మశాన వాటికకు కేటాయించడం జరిగిందన్నారు. బడంగ్‌పేట్ గ్రామ పంచాయతీ నుంచి కార్పొరేషన్‌గా రూపాంతరం చెందిన తరువాత పదుల సంఖ్యలో కాలనీలు పెద్ద ఎత్తున ఏర్పడంతో నేడు బడంగ్‌పేట్ దాదాపు ఒక లక్ష జనాభాకు పెరగడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఉన్న జనాభాకు కేవలం ఒకే ఒక్క స్మశాన వాటిక ఉందన్నారు. ఈ ప్రభుత్వ స్మశాన వాటికను కొందరు కుల సంఘాలకు, ఇతర అవసరాలకు కేటాయించాలని చూస్తున్నట్లు తెలిసిందన్నారు. దాదాపు 35 ఏండ్ల కిందట స్మశాన వాటికకు కేటాయించిన స్థలాన్ని ఇతర అవసరాలకు ఎలా కేటాయిస్తారని నిలదీశారు. ఈ విషయంపై గ్రామస్తులమందరం కలిసి బాలాపూర్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేసి, స్మశాన వాటికకు కేటాయించిన స్థలాన్ని దానికే ఉండేవిధంగా చూడాలని కోరినట్లు తెలిపారు. అందుకు తహసీల్దార్ సానుకూలంగా స్పందించి, స్మశాన వాటిక స్థలాన్ని ఏ ఇతర అవసరాలకు కేటాయించకుండా చూస్తానని హామీ ఇచ్చిన్నట్టు తెలిపారు. వినతి అందజేసిన వారిలో గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు సూర్ణగంటి అర్జున్, బంగారు ప్రభాకర్, భీమిడి జంగా రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గౌర శ్రీను, లిక్కీ కృష్ణ రెడ్డి, గౌర సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తున్నాం

తెలంగాణ న్యాయమూర్తుల సంఘం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో మహిళా న్యాయమూర్తిపై ఓ నేరస్థుడు బహిరంగ కోర్టులో దాడి చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘం ఖండించింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కె. ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి, జిల్లా అదనపు జడ్జి కె.మురళీ మోహన్, వైస్ ప్రెసిడెంట్లు సుదర్శన్, శ్రీవాణిలు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేసు విచారణ జరుపుతున్న మహిళా జిల్లా, సెషన్స్ జడ్జిపై నిందితుడు రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కోర్టులో దాడి చేయడం దారుణమన్నారు. కరడుగట్టిన నేరస్తుల కేసులు నిత్యం విచారించే జ్యుడీషియల్ అధికారుల భద్రత కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. మహిళా జ్యుడీషియల్ ఆఫీసర్.. ఇటీవలే హత్యాయత్నం కేసులో ఆ నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారని.. దాంతో ఆ నిందితుడు ఆకస్మాత్తుగా ఓపెన్ కోర్టులో మహిళా జడ్జిపై దాడి చేసి, తనను శిక్షించినందుకు తీవ్ర పరిణామాలు ఉంటాయని న్యాయమూర్తిని, ఆమె కుటుంబ సభ్యులను బెదిరించడం శోచనీయమన్నారు. జ్యుడీషియల్ ఆఫీసర్లు వారి విధులను నిర్వహించేందుకు సురక్షితమైన వాతావరణం ఉండాలని కోరారు. ఇలాంటి దుశ్చర్యలకు దాడులకు భయపడకుండా అత్యంత అంకితభావం, నిబద్ధతతో హైకోర్టు మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని న్యాయాధికారులందరూ తమ విధులను నిర్వహిస్తారని న్యాయమూర్తుల సంఘం తెలిపింది.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-హయత్‌నగర్



బైక్ అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగారానికి చెందిన పత్తిపాటి శివాజీ(26). ఈ నెల 12న రాత్రి ద్వీ చక్ర వాహనంపై హయత్‌నగర్ నుండి అబ్దుల్లాపూర్ మెట్ వరకు వెళ్తుండగా.. పెద్ద అంబర్‌పేటలోని ఏ1 బేకరీ వద్దకు రాగానే ద్వీ చక్ర వానహం అదుపు తప్పి కింద పడి పోయాడు. వెంటనే చికిత్స నిమిత్తం 108లో ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'ప్రభుత్వ భూమిని కాపాడండి'

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తట్టి అన్నారం గ్రామ రెవెన్యూ సర్వే నెం. 127/1 ప్రభుత్వం భూమిని కాపాడాలంటూ స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ నల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన దేవుడి మాలతి భర్త లేట్ దేవుడి సురేందర్ రెడ్డికి అదే గ్రామానికి చెందిన మరికొంత మంది దేవుడి కుటుంబ సభ్యులు సేల్ డీడ్ చేయగా అతను తట్టి అన్నారం రెవెన్యూ సర్వే నెం.127/1లోని ప్రభుత్వ భూమిని, సర్వే నెం. 127/3 పేరుతో భూ అక్రమణకు పాల్పడి ప్లాట్స్‌గా విక్రయించారని ఆరోపించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి తట్టి అన్నారం ప్రధాన రహదారి రోడ్డులో ప్లాట్ నెం.31లో 817 గజాలు, ప్లాట్ నెం.40, 41, 596 గజాలు, సర్వేనెం.127/3లోని ప్రొహిబిటెడ్ (నిషేధిత జాబితా)లో ఉన్న భూమిని నోటరి పద్ధతిలో విక్రయించారన్నారు. అలాగే సర్వేనెం.127/2, 127/3 పేరుతో సర్వేనెం.127/1లోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా చేసి వివిధ భాగాలుగా విభజించి పంచుకొని పైన పేర్కొన్న కుటుంబ సభ్యులు అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయగా 2022 సంవత్సరంలో మండల సర్వేయర్ సర్వేచేసి హద్దులు నిర్ణయించారని తెలిపారు. కానీ అట్టి హద్దులు చేరిపి అక్రమాలకు పాల్పడుతూ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆస్తులు కాపాడాలన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మస్క శ్రీనివాస్, మునీందర్ రెడ్డి, సుక్క రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



'సైబర్' దందా

ఏ పీ కే ఫైల్స్ తెరవొద్దు



ఏ పీ కే ఫైల్స్ తెరిస్తే మీ ఫోన్ హ్యాక్ అయి ఫోన్ ఆపరేటింగ్ అంతా సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్తుంది. ప్రజల్లో ఎంత అవగాహన కల్పించిన కూడా రోజు రోజుకూ సైబర్ కేసులు పెరిగిపోతుండడం తీవ్ర ఆందోళన కావాల్సిన అంశం. మీ ఖాతాలో మీకు తెలియకుండానే నగదు కట్ అయితే వెంటనే 1930కి కాల్ చేసి వివరాలు తెలియజేయాలని విజ్ఞప్తి. అసలు డిజిటల్ అరెస్ట్ అంశం అనేది కేవలం సైబర్ క్రైమ్ పనే అనే విషయం గుర్తు పెట్టుకోవాలి. ముఖ్యంగా సెల్ ఫోన్, ల్యాప్ టాప్ వాడే వారు అత్యాశకు పోతే మోసపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

- రాచకొండ సైబర్ క్రైమ్ ఏసీపీ శివ శంకర్

నవతెలంగాణ-హయత్‌నగర్

టెక్నాలజీని చూసి మురిసిపోవాలో లేక రోజు రోజుకూ సైబర్ నేరగాళ్ల ఆగడాలను చూసి బాధపడాలో అర్థం కావడం లేదని పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 2024లో 2138 కేసులు.. అది కూడా 2లక్షల రూపాయలకు పైగా నగదు పోగొట్టుకున్న వారి సంఖ్య. బాధితులు పోగొట్టుకున్న నగదు రూ.276కోట్ల 58లక్షల 47వేల 500. బాధితులకు పోలీసులు అప్పగించిన నగదు 19కోట్ల 52లక్షల 74వేల 761రూపాయలు. ఇక ఈ ఏడాది ఒక్క జనవరి నెలలోనే 163కేసులు నమోదు అయ్యాయి. 18కోట్ల 78లక్షల 93వేల 361రూపాయల నగదును బాధితులు సైబర్ నేరగాళ్ల చేతిలో పోగొట్టుకున్నారు. ఇక నిందితుల వద్ద 4కోట్ల 37లక్షల 35వేల 349రూపాయలను వసూలు చేశారు. ఇక రోజు రోజుకు కొత్త పంథా తొక్కుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మెలుగుతూ రక రకాల యాప్స్‌తో, నూతన టెక్నాలజీని జోడించి ఫోన్, సిస్టం వాడుతున్న ప్రతి ఒక్కరీని టార్గెట్ చేస్తూ బాధితుల నుండి నగదును కొల్లగొడుతున్నారు.

డిజిటల్ అరెస్ట్ అనేది జరగదు



డిజిటల్ అరెస్ట్ పేరుతో పోలీస్ యూనిఫామ్‌లో ఎవరైనా కాల్ చేస్తే అది సైబర్ మోసమే. పోలీసులు కేవలం నోటీసులను మాత్రమే ఆన్లైన్‌లో పంపుతారు. కానీ డిజిటల్ అరెస్ట్ అనేది మాత్రం నమ్మకండి. మీ కుటుంబ సభ్యుల వాయిస్ పేరుతో మీ ఇంట్లో వారిని కిడ్నాప్ చేశాం, అరెస్ట్ చేశాం అని సైబర్ నేరగాళు వాయిస్ రూపంలో మాట్లాడితే నమ్మకండి.

ఏ పీ కే ఫైల్స్..

ఫెడెక్స్ ఫ్రాడ్ అంటే మన ఇంటి పార్సెల్ పంపుతున్నామని అందులో అక్రమంగా తరలిస్తున్న డ్రగ్స్, గంజాయి, నగదు ఉందని అరెస్ట్ చేస్తామని ఫోన్ చేసి బెదిరించి డబ్బు వసూలు చేస్తున్నారు. ఏ పీ కే లింక్ తెరిస్తే చాలు ఇక మన ఫోన్ హ్యాక్ అయిన వెంటనే సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్తుంది. దీంతో కొన్ని సందర్భాల్లో మానవ సంబంధాలపై కూడా దాడి జరుగుతుంది. పెన్షనన్స్, రిటైర్మెంట్ అయిన వారి డబుల్ చేస్తామని, బెట్టింగ్ యాప్స్‌ను ఫ్రీ డిసైన్ చేసి మోసం చేసే ఆస్కారం ఉంటుంది. బ్యాంక్ డీప్ పెట్టి కస్టమర్ కేర్ ద్వారా కాల్ చేసి రివార్డ్ పాయింట్స్ క్లైయిమ్ చేస్తామని మోసం చేస్తారు. పీఎం యోజన, పీఎం కిసాన్, అవాజ్ యోజన పేరిట ప్రభుత్వం ఇల్లు వస్తుందని మోసం చేస్తారు.

ట్రేడింగ్ ఫ్రాడ్..

ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే డబుల్ నగదు ఇస్తామని, తక్కువ వడ్డీకి ఇస్తామని మోసం చేస్తారు. తెలియని ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోకండని ప్రజలకు పోలీసులు సూచిస్తున్నారు. ఇలా రాక రకాల యాప్స్‌తో నిత్యం ఆన్లైన్‌లో ప్రజలను గందరగోళంలో పడేసి సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కేలా అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు.

సైబర్‌పై అప్రమత్తం చేస్తున్న కేంద్రం..

సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండేందుకు గాను కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల మాన్ కీ బాత్ లో సైతం సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. అదేవిధంగా ప్రతి ఒక్కరీ ఫోన్ రింగ్ టోన్ సైతం సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-హయత్‌నగర్

అనివార్య కారణాల వలన నేడు(శుక్రవారం) విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని సరూర్ నగర్ విద్యుత్ డీఈ రామకృష్ణ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11కేవీ లక్ష్మీ నగర్ ఫీడర్..ఉదయం 10గంటల నుంచి 1గంటల వరకు ఎస్ఆర్ఎల్‌కాలనీ, నాగేశ్వరరావు కాలనీ, సత్యా నగర్, గౌడ్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లో, విద్యుత్ నిలిచిపోతుందని చెప్పారు. 11కేవీ బాంబే కాలనీ ఫీడర్..ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు సౌత్ ఎండ్ పార్క్, పాత్రికేయ నగర్, కాస్మోపాలీటన్ కాలనీ, స్వాతి గార్డెన్ పరిసర ప్రాంతాల్లో.. 11కేవీ కొత్తపేట ఫీడర్ మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కొత్తపేట గ్రామాలు, పరిసర ప్రాంతాల్లో.. 11కేవీ హనుమాన్ నగర్ ఫీడర్, రాక్ టౌన్ ఫీడర్, బాంబే కాలనీ ఫీడర్, 5 గార్డ్ ఫీడర్‌లలో మధ్యాహ్నం 2.30 నిముషాల నుండి సాయంత్రం 4.30నిముషాల వరకు హనుమాన్ నగర్, విద్యుత్ నగర్, వికాస్ నగర్ పరిసర ప్రాంతాల్లో...రాకొహిల్స్, రాక్ టౌన్, విశాలాంధ్ర పరిసర ప్రాంతాల్లో, సౌత్ ఎండ్ పార్క్, పాత్రికేయ నగర్, కాస్మోపాలిటన్ కాలనీ, స్వాతి గార్డెన్ పరిసర ప్రాంతాల్లో.. బాంబే కాలనీ, మన్సూరాబాద్, విశాలాంధ్ర కాలనీ, రాక్ టౌన్, బిగ్ బజార్ వెనుక, బాలాజీ నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు అజి అబ్రహం షాజీ : గట్టు గిరి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మానవతా హృదయంతో ఎంతో మంది అనాథలను చేరదీసి మాతృ దేవోభవ అనాథ ఆశ్రమం ద్వారా సేవా కార్యక్రమాలను చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలో రెండు ఏండ్ల నుంచి మతిస్థిమితం కోల్పోయిన అజి అబ్రహం షాజీ అనే వ్యక్తికి ఆశ్రయం కల్పించారు. ఈ మేరకు అజి అబ్రహం షాజీని గురువారం ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేష్ సమక్షంలో అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా గట్టు గిరి మాట్లాడుతూ హైదరాబాద్, నాంపల్లి రైల్వేస్టేషన్ ప్రాంతంలో మతిస్థిమితం సరిగ్గాలేక మాసిన బట్టలతో, పెరిగిన జుట్టు, గడ్డంతో ఏదో ఆలోచిస్తూ దిగలుగా కూర్చున్న వ్యక్తి కనిపించడంతో వెంటనే అతన్ని చేరదీసి మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో ఆశ్రయం కల్పించినట్టు తెలిపారు. కొన్ని రోజుల తర్వాత అతని గురించి వివరాలు కనుగొనగా తన పేరు అజి అబ్రహం షాజీ అని తెలిసిందన్నారు. ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో వైద్యం అందించామని, అలాగే ఆధార్ కార్డు తీయించే ప్రయత్నం చేయగా అతనికి ఇంతకు ముందు ఆధార్ కార్డు ఉండడంతో ఫింగర్ ప్రింట్ ద్వారా అతని అడ్రస్ కనుక్కోగలిగామని వివరించారు. ఆధార్ కార్డులో ఉన్న మొబైల్ నెంబర్‌కు కాల్ చేసి తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో అతని తల్లి రెజిని అబ్రహం ఆశ్రమానికి వచ్చి తన కుమారుడిని చూసి బోరున విలపించారని తెలిపారు. వెంటనే ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేష్ సమక్షంలో అజి అబ్రహం షాజీని తన కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు.



టీబి నిర్మూలనలో 'జీఎస్ఐ' పాత్ర ఎంతో ఉంది



జీఎస్ఐ శిక్షణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.రవి

నవతెలంగాణ -నాగోల్

టీబిని నిర్మూలించాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించడంలో ఇతర సంస్థలతో పాటు భారతీయ భూ వైజ్ఞానిక సర్వే సంస్థ పాత్ర ఎంతో ఉందని జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ డాక్టర్ ఎస్ రవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర టీబి సెల్ సహకారంతో నాగోలు డివిజన్‌లోని బండ్లగూడలో గల జీఎస్ శిక్షణ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ని - క్షయ స్క్రీనింగ్ క్యాంప్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2025 నాటికి టీబిని నిర్మూలించడానికి వంద రోజులలో విస్తృత ప్రచారంలో భాగంగా నేడు జీఎస్ఐ శిక్షణ సంస్థ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ శిబిరంలో ఉచిత టీబి స్క్రీనింగ్‌లు/కౌన్సెలింగ్‌ను అందించి ముందస్తు రోగ నిర్ధారణ కోసం నిర్వహించబడిందని తెలిపారు. టీబి సెల్‌లోని మెడికల్ అధికారులు టీబి స్టిగ్మాపై అవగాహన కల్పించినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా ని-క్షయ్ శివిర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యోగులను కోరారు. తెలంగాణ రాష్ట్ర టీబి సెల్, రంగారెడ్డి జిల్లా టీబి సెల్‌కు చెందిన డాక్టర్.అయేషా, డాక్టర్.ఆదిత్య, డాక్టర్.వాసు ప్రసాద్, డాక్టర్. విల్సన్ అనిల్ కుమార్, 15 మంది సభ్యుల సహాయక బృందం ఈ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సంస్థ అధికారులు, ట్రైనీ అధికారులు, ఉద్యోగులు, జీఎస్ఐటీఐకి చెందిన మొత్తం 120 మంది సిబ్బంది, డాక్టర్ మల్లేష్ గంజి, జీఎస్ఐటీఐ నోడల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

పహాడి షరీఫ్ దర్గా ఉత్సవాలకు రావాలని కేఎల్ఆర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న పహాడి షరీఫ్‌లోని ఖుత్తబుల్ అఖ్తాబ్ సుల్తానుల్ ఆరిఫిన్ హజరత్ సయ్యద్ బాబా షర్ఫుద్దీన్ సవార్ వర్ధి రహమతుల్లా అలె 759 ఉర్సే ఉత్సవాలకు హాజరుకావాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిని, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డిలను పహాడి షరీఫ్ దర్గా కమిటీ సభ్యులు గురువారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండగలను జరుపుకోవాలని కోరారు. పహాడి షరీఫ్ దర్గా అతి ప్రాచీనమైనదన్నారు. ఉత్సవాలకు కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మెన్ యూసుఫ్ ఖాద్రీ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారని చెప్పారు. అలాగే భక్తులకు తాగడానికి 20వేల వాటర్ బాటిళ్లను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, నాయకులు పందుల వెంకటేష్, జ్ఞానేశ్వర్ యాదవ్, బాబా, ఫజల్ పాల్గొన్నారు.

ఆవ నూనెతో అరికాళ్ల మసాజ్..

ఆవనూనెతో ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆవనూనెను వంటకాల్లో కూడా ఉపయోగిస్తుంటారు. ఇందులోని ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ నూనెలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇందులో బహుళఅసంతృప్త, మోనోశాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి



శరీరానికి చాలా మంచివని నిపుణులు చెబుతున్నారు.

ఆవనూనెలో ఒమేగా-3, 6 వంటి సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఈ నూనెతో మసాజ్ చేసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది. చర్మాన్ని సహజంగా మాయిశ్చరైజ్ చేయడంలో కూడా ఆవాల నూనె ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఆవాల నూనెను అరికాళ్లకు అప్లై చేసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ అరికాళ్లను ఆవనూనెతో మసాజ్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

ఆవనూనెతో అరికాళ్లలో మసాజ్ చేసుకోవడం వల్ల కండరాలకు ఉపశమనం లభిస్తుంది. అంతేకాకుండా శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది. ఎక్కువ సేపు నడిచే వారు, నిలబడి పనిచేసే వారు రాత్రుళ్లు పడుకునే ముందు ఆవాల నూనెతో మసాజ్ చేసుకుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. శరీరం మొత్తం రిలాక్స్ అవుతుంది. నిద్రలేమి సమస్య కూడా దూరమవుతుంది. హాయిగా నిద్రపడుతుంది.

నెలసరి సమయంలో మహిళల్లో కనిపించే కడుపు తిమ్మిరి, నొప్పి వంటి సమస్యలకు ఆవాల నూనె బాగా ఉపయోగపడుతుంది. రాత్రి పడుకునే ముందు ఆవాల నూనెను అరికాళ్లకు మసాజ్ చేసుకోవడం వల్ల పీరియడ్స్ క్రాంప్స్ నుంచి ఉపశమనం పొందొచ్చు. మానసి ఒత్తిడితో బాధపడేవారు, నిద్రలేమి సమస్యతో ఇబ్బంది పడేవారికి కూడా ఆవ నూనె మసాజ్ మేలు చేస్తుంది. గోరువెచ్చని ఆవాల నూనెతో పాదాలను మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి దూరమై మనసు ప్రశాంతంగా మారుతుంది.

ప్రేమ పెండ్లిలో కులం ఏదైనా కుల వివక్షతకు గురవుతున్నది ఎవరు? కుల దురహంకార కత్తుల వేటకు బలవుతున్నది ఎవరు? వీచే గాలిలో... ఊగే కొమ్మలపై... చిలకా గోరింకలు ప్రేమగా విహరిస్తాయి.. బుర్రున ఎగిరిపోతాయి.. వేటగాడి దాడి నుండి కాపాడుకోవడానికి.. కానీ ఏ పక్షి గుంపు ఆ చిలకా గోరింకల మీరు దాడి చేయదు. తెల్లని పావురాల జత కోరుకుంటుంది.. మానవ ఉన్మాదం నుండి ఎర్రని రక్తం ఎప్పటికీ చిందించకూడదని.. స్వేచ్ఛగా విహరించాలని... కానీ ఏ పక్షి గుంపు ఆ పావురాల జత మీద దాడి చేయదు! ఈ రోజు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఉన్మాదుల చేతుల్లో బలైపోతున్న ప్రేమ గురించి మీతో పంచుకుంటున్నాను.

ప్రేమను పగబట్టిన కుల ఉన్మాదం



రెండు మానవ హృదయాలు కోరుకుంటాయి చిలక గోరింకల లాగా.. ఎగిరే పావురాలు లాగా... స్వేచ్ఛగా విహరించాలని.. కానీ ఒక మానవ ఉన్మాదుల గుంపు వచ్చి ఈ హృదయాలను బద్దలు కొట్టి హింసిస్తుంది. ఎందుకంటే వాళ్లు ప్రేమించుకున్నారు.. ఎందుకంటే వాళ్లు వారి కన్నా తక్కువ 'కులం' వారిని ప్రేమించారు.. ఎందుకంటే వాళ్లు వాళ్ల 'ఆర్థిక స్తోమత' కు తక్కువగా ఉన్న వారిని ప్రేమించారు.. కాబట్టి వాళ్ల ప్రేమ నిరాకరించబడుతుంది. వాళ్ల ప్రేమ తుంచి వేయబడుతుంది. వాళ్ల ప్రేమ మీద దాడి చేయబడుతోంది. చివరకు వాళ్లు, వాళ్ల ప్రేమ చంపి వేయబడుతోంది.

మానవత్వం ఎరుగని కుల దురాహంకారం

ప్రేమించి కులాంతర వివాహాలు చేసుకున్న ప్రేమ జంటలపైన కులం పేరుతోటి మతం పేరుతోటి జరుగుతున్నటువంటి హింసా కాండా నేటి ఆధునిక భారతంలో కూడా కొనసాగుతుంది. అంటే టెక్నాలజీ ఎంత పెరిగిన మనుషులలో మార్పు ఎందుకు లేదు? జీవించి ఉండడం కన్నా అంతం చెయ్యాలి అనే ప్రతికార చర్యకు ఎందుకు పోతున్నారు? కులం ఏది అయినా మనిషిని మనిషిగా ఎందుకు గౌరవించడం లేదు? ప్రేమకు కులం లేదు కానీ ప్రేమించుకున్న మనుషుల పట్ల ఉన్మాదం చెలరేగుతుంది.

వివక్షను ఎదుర్కొంటున్నది మహిళలే

కులాంతర వివాహాలు చేసుకున్న అమ్మాయిలు పెండ్లయ్యాక తన జీవిత భాగస్వామి తమకన్నా సామాజికంగా వెనుకబడిన కులం అయితే 'కులం తక్కువ వాడిని పెండ్లి చేసుకుంది' అని సమాజంలో వివక్షను ఎదుర్కొంటుంది. పుట్టింటి వారి ఇంటికి రాక నిరాకరించబడుతుంది. సమాజంలో ఇదొక రకమైన వివక్ష అయితే, తన జీవిత భాగస్వామి తన కన్నా ఎక్కువ కులం వాడైతే కులం తక్కువ అమ్మాయి మా ఇళ్లల్లోకి వచ్చిందని వెలివేతకు గురవుతుంది. ఇంట్లోకి రావడానికి నిరాకరించబడుతుంది. ఈ విధంగా ప్రతి అమ్మాయి ప్రేమ పెండ్లి చేసుకున్నప్పుడు ఏదో ఒక రకంగా వివక్షను కచ్చితంగా ఎదుర్కోవాల్సి వస్తుంది.

బలవుతున్న దళిత యువకులు

కులాంతర ప్రేమ పెండిండ్లు చేసుకున్న యువకులలో తమకన్నా తక్కువ కులం అమ్మాయిలను పెండ్లి చేసుకుంటే తన కులం నుండో, ఇంట్లో నుండే వెలివేతలకు గురవుతుంటాడు, వివక్షను ఎదుర్కొంటాడు. కానీ తమ కన్నా ఎక్కువ కులం అమ్మాయిలను పెండ్లి చేసుకున్నట్లయితే అత్యధికంగా కుల ఉన్మాదపు కత్తుల వేటలో బలి అవుతున్నారు. అలా హత్యలకు గురవుతున్న వారిలో దళిత యువకులే ఎక్కువగా ఉన్నారు.



ప్రేమకు ఆశయం ముఖ్యం

ఒక కులాన్ని, ఆస్తులను, అందాన్ని చూసి ప్రేమిస్తే అది ప్రేమ కాదు, అది శాశ్వతంగా నిలవదు. జీవిత భాగస్వామి మనసు, ప్రేమ, త్యాగం మంచితనంతో ఉండాలి. ఒక ఆశయం కోసం పనిచేసే లక్ష్యం ఉండాలి.

అమర ప్రేమల ఆదర్శం

సమాజంలో మానవ అభివృద్ధి కోసం, అసమానతలు రూపుమాపటం కోసం కఠిన పేదరికం అనుభవిస్తూ.. తన కడుపున పుట్టిన పిల్లలు చనిపోతున్నా, పిల్లలకు పాలకు బదులుగా రక్తం వస్తున్నా కూడా తన కుటుంబం కన్నా వ్యవస్థలో ఆర్థిక, సామాజిక అసమానతలు రూపుమాపడం కోసం పాటుపడిన మహోన్నత మైన ప్రేమ జంటలు మనకు ఆదర్శం. కారల్ మార్క్స్ - జెన్నీ మార్క్స్ ప్రేమ నేటి యువ ప్రేమికులకు ఆదర్శం. సావిత్రిబాయి పూలే - మహాత్మ జ్యోతిరావు పూలే దాంపత్యం, వారి జీవిత త్యాగాలు మాకు ఆదర్శం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ - రమాబాయి అంబేద్కర్‌ల జీవిత త్యాగాలు ఆదర్శం.

గెలిచిన ప్రేమలకు శుభాకాంక్షలు

ఈ వ్యవస్థలో కూరుకుపోయిన కుల ఉన్మాదపు గోడలను బద్దలు కొట్టి, అంతరాల దొంతరల సమాజాన్ని మార్చుటకై, కులాంతర ప్రేమ వివాహాలు చేసుకుని కుల అసమానతలు రూపుమాపుటకై , సమానత్వానికై పయనిస్తున్న జంటలకు శుభాకాంక్షలు తెలుపుతూ...

ఆశయాల ప్రేమకు స్వాగతం..
స్వేచ్ఛ సమానత్వానికై పోరాడుదాం..
నిర్ణయాధికారా హక్కు కాలరాస్తున్న ఉన్మాద చర్యలపై గర్జిద్దాం..
జీవించే హక్కుపై జరుగుతున్న దాడి నుండి ప్రేమ జంటలను కాపాడుకోవడానికి పోరాడుదాం..

- వై గీత,
8639450138

శ్రీలంకలోని విద్యుత్ ప్రాజెక్టులకు అదానీ గుడ్‌బై



న్యూఢిల్లీ : శ్రీలంకలోని పవన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వైదొలుగుతున్నట్టు అదానీ గ్రూపు వెల్లడించింది. ఇటీవల ఆ దేశ ప్రభుత్వం ఆయా ప్రాజెక్టుల కేటాయింపునపై సమీక్షా చేస్తోన్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. శ్రీలంకలోని రెండు పవన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి తప్పుకోవాలని కంపెనీ బోర్డు నిర్ణయం మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. శ్రీలంక ప్రభుత్వం కోరుకుంటే భవిష్యత్తులో సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించింది. పవన విద్యుత్ కేంద్రాల ఏర్పాటు, విద్యుత్ పంపిణీకి అదానీ గ్రీన్‌తో గతంలో శ్రీలంక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రెండు పవన విద్యుత్ ప్రాజెక్టుల విలువ దాదాపు రూ.8500 కోట్లుగా ఉంది. ఇందులో తీవ్ర అవినీతి జరిగిందని అక్కడ ఆందోళనలు చెలరేగాయి. అవినీతి ఆరోపణల నేపథ్యంలో అదానీ సంస్థతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని అధికారికంగా రద్దు చేసుకున్నట్లు శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే సర్కార్ ఇటీవలే ప్రకటించింది. గౌతమ్ అదానీ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లకు గాను అధికారులకు లంచం ఇచ్చారనే ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు శ్రీలంక ఇంధన మంత్రిత్వ శాఖ అధికారిక వర్గాలు 2024 డిసెంబరులో వెల్లడించాయి. దీంతో అదానీ గ్రూప్‌నకు ఊహించని భారీ ఎదురుదెబ్బ తగిలినట్టయ్యింది. 2024 మేలో వాయువ్య ప్రాంతంలో ఇప్పటికీ నిర్మించని అదానీ పవన విద్యుత్ కేంద్రం నుంచి కిలోవాట్‌కు 0.0826 డాలర్ల చొప్పున విద్యుత్తును కొనుగోలు చేయడానికి ఇదివరకు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. కాగా.. అక్కడి నూతన దిసానయకే ప్రభుత్వం స్థానిక ప్రాజెక్టులపై దర్యాప్తు ప్రారంభించింది.

ఇందులో భాగంగా మొత్తం అదానీ ప్రాజెక్టును సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. అదానీ ప్రతిపాదన ఖర్చులో దాదాపు మూడింట రెండు వంతుల ధరకే చిన్న పునరుత్పాదన ఇంధన సంస్థలు విద్యుత్తును అందిస్తున్నాయి. దీంతో అదానీ ఒప్పందంపై ఆ దేశంలో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఈ క్రమంలో ఆ దేశ అధ్యక్షుడు దిసనాయకే శ్రీలంకలో అవినీతిని నిర్మూలించి, దేశాన్ని వృద్ధి పథంలో నడిపిస్తాననే హామీకి అనుగుణంగా అదానీ ప్రాజెక్టులపై సమీక్ష ప్రారంభించారు. లంచాలు ముట్టజెప్పి విద్యుత్ ఒప్పందాలు చేసుకుందని అదానీ గ్రూపునపై నవంబర్ 19న అమెరికాలో కేసు నమోదయిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల క్రమంలో అదానీ గ్రూపు తాజా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

ఆర్ఆర్ఆర్ పనుల వేగం పెంచండి

(మొదటిపేజీ తరువాయి)

రాజధానికి వచ్చే రహదారులు పూర్తిస్థాయిలో అభివద్ధి చేయాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు పనులు చేపట్టి నిధులు సద్వినియోగం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. గత పదేండ్లుగా పాలించిన వారు ఈ చట్టాన్ని నిర్లక్ష్యం చేశారని గుర్తుచేశారు. తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చట్టం నిధుల మేరకు స్థానికంగా పనులు చేపడుతున్న విషయాన్ని ఆ ప్రాంత నేతలు, ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆర్అండ్‌బీ శాఖ అధికారులపై ఉందన్నారు. కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణానికి ఆర్అండ్‌బీ శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో ఏవియేషన్ రంగానికి తగిన ప్రోత్సాహం అందిస్తామని మంత్రులు తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకష్టారావు, వికాస్‌రాజ్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శి కష్ణభాస్కర్, కార్యదర్శి దాసరి హరిచందన, ఆర్థిక శాఖ కార్యదర్శి హరిత తదితరులు పాల్గొన్నారు.

గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం

వివిధ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాన్ని ఉపయోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖ ఐటీ సంస్థ గూగుల్‌తో ఒప్పందం చేసుకుంది. ప్రధానంగా వ్యవసాయం, సుస్థిరాభివృద్ధి, పరిపాలన, రవాణా, విద్య తదితర కీలక రంగాల్లో ఏఐ ఆధారిత సేవలు, పరిష్కారాలు అమలు చేయాలని లక్ష్యంగా ఎంచుకుంది. దీంతో భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా డిజిటల్ నైపుణ్యాలతో శ్రామిక శక్తిని సన్నద్ధం చేసేందుకు వ్యూహాత్మక సహకారం అందించనుంది. హైదరాబాద్‌లోని టీ హబ్‌లో గురువారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గూగుల్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ఆ సంస్థ రైతులకు వ్యవసాయ సంబంధిత ఏఐ ఆధారిత పరిష్కారాలు అందించనుంది. రవాణా సదుపాయాలను మెరుగుపరిచే డేటా ఇంటిగ్రేషన్ సదుపాయాల కల్పనలోనూ భాగస్వామ్యం పంచుకుంటుంది. గూగుల్ ఫర్ ఎడ్యుకేషన్ ద్వారా ఏఐ నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై దృష్టి సారిస్తుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో డిజిటల్ అభ్యసన పద్ధతులను ప్రారంభిస్తుంది. గూగుల్ వర్క్ స్పేస్, క్రోమ్ సర్వీసెస్‌ను అందిస్తుంది. రైతులకు అవసరమైన ఇన్‌పుట్, రెడిట్, మార్కెటింగ్ సదుపాయాలన్నీ అనుసంధానం చేస్తూ తెలంగాణ ఓపెన్ అగ్రికల్చర్ నెట్‌వర్క్‌ను ప్రారంభిస్తుంది. గూగుల్ డేటా కామన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఓపెన్ డేటా యాక్సెస్‌ను మెరుగుపరుస్తుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ " ఏఐ ఆధారిత తెలంగాణ దార్శనికతకు గూగుల్ సహకారం ఎంతగానో ఉపయోగపడుతుంది. అత్యాధునిక ఏఐ టెక్నాలజీ ద్వారా కీలక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా ఎంచుకున్నాం. మెరుగైన పాలన, ఆర్థిక పురోగతితో పాటు ప్రజా సేవలను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని అనుకున్నాం. ఈ లక్ష్య సాధనలో గూగుల్‌తో ఒప్పందం కీలకంగా నిలుస్తుంది..' అని ఆశాభావం వ్యక్తం చేశారు. గూడుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతి లోబానా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ కీలక రంగాలలో సహకారం అందించటం సంతోషంగా ఉందన్నారు. దేశ డిజిటల్ భవిష్యత్తు పట్ల తమ సంస్థ నిబద్ధతను ఈ నిర్ణయం బలోపేతం చేస్తుందని తెలిపారు. ఏఐ ఆధారిత వర్క్ ఫోర్స్‌ను పెంపొందించటం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, వ్యవసాయం, విద్య లాంటి కీలక రంగాల్లో పని చేయటం ఉత్సాహంగా ఉందని ప్రీతి హర్షం వ్యక్తం చేశారు.

బకాయిలు ఇస్తాం..

హాస్టళ్లు, గురుకులాల అద్దె భవనాల బకాయిలు వెంటనే చెల్లిస్తాం

గురుకులాల్లో ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెట్టండి

ఉద్యోగ కల్పన కేంద్రాలుగా స్టడీ సెంటర్లు : బీసీ సంక్షేమ, రవాణా శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అద్దె బకాయిలను వెంటనే చెల్లిస్తామనీ, ప్రతిపాదనలు తీసుకురావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రీ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో మరమ్మతులు చేపట్టాలని, కిటికీలు, ప్రధాన ద్వారాలతోపాటు దోమతెరలు ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన నిధులు వెంటనే కేటాయిస్తామని మంత్రులు తెలిపారు. బీసీ స్టడీ సెంటర్లు ఉద్యోగ కల్పన కేంద్రాలుగా ఉండాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్‌ను అనుసరించి స్టడీ సెంటర్లలో కోచింగ్ నిర్వహించాలని కోరారు. డీఎస్సీ, బ్యాంకింగ్ వంటి పరీక్షలపైనా దష్టి సారించాలని ఆదేశించారు. గురుకులాల్లో ఒకేషనల్ కోర్సులు ప్రవేశం పెట్టడం ద్వారా ఉపాధి లభించే అవకాశం ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు. రెగ్యులర్ కోర్స్‌తో పాటు ఒక కోర్స్ ఒకేషనల్ కోర్సులకు కేటాయించాలన్నారు. రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యార్థులు పూర్తిగా అందుబాటులో ఉంటున్న నేపథ్యంలో ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు వాటి నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. ఆర్టీసీ ఆస్తులు. నిర్వహణ, ఆదాయ వనరులపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు ఏఐదే

(మొదటిపేజీ తరువాయి)

పాటు మూసీ పునరుజ్జీవన పథకం సదుపాయాల కల్పనలో భాగమన్నారు. మైక్రోసాఫ్ట్ సంస్థతో హైదరాబాద్ అనుబంధం మూడు దశాబ్దాల నాటిదనీ, తాజాగా 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన భవనం నిర్మించడం ద్వారా తన అంకితభావాన్ని చాటుకుందని ఆయన ప్రశంసించారు. రూ.15 వేల కోట్ల పెట్టుబడితో భారీ ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ఆయన తెలిపారు. దేశంలోనే హైదరాబాద్‌ను అతిపెద్ద డేటా సెంటర్ల హబ్‌గా మారుస్తోందని కొనియాడారు. 'ఏఐ సిటీలో తమ కృత్రిమ మేధ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ప్రకటించడం తమ ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనం. సాంకేతిక దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌లను ప్రపంచ టెక్నాలజీకి అందించిన ఘనత ఈ నగరానిది. నూతన ఆవిష్కరణలకు మూలస్థంభంగా స్థానం సంపాదించుకుంది. ప్రపంచంలోని ప్రతి మూలన జరిగే సాంకేతిక విప్లవానికి ఈ నగరం ఏదో రకంగా భాగస్వామిగా ఉంటోంది. ఇక్కడితో మేం సంతృప్తి చెందడం లేదు. ఇది ఒక ఆరంభం మాత్రమే కాదు. సుదీర్ఘ ప్రస్థానానికి రహదారులు వేస్తున్నాం. 52 ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, 30కి మించిన విశ్వవిద్యాలయాలు, 6 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సులు, 60 లక్షల మంది ఉత్సాహం ఉరకలెత్తే శ్రామికశక్తితో హైదరాబాద్, తెలంగాణా వెలుగు లీనుతోంది. 90 లక్షల ఇండ్లను డిజిటల్ కనెక్టివిటీలోకి తీసుకొస్తున్నాం...' అని శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఫార్మా బాధిత రైతులకు న్యాయం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

రైతులకు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాసిటీ బాధిత రైతులకు అన్యాయం చేయాలని చూస్తే ఎర్రజెండా పక్షాన పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల కార్యదర్శులు రావుల జంగయ్య, బుగ్గ రాములు, కందుకూరు మండల నాయకులు శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కందుకూరి జగన్, నాయకులు పి.బ్రహ్మయ్య, ఎ. జంగయ్య, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

(మొదటిపేజీ తరువాయి)

టచ్‌లో ఉన్నారు. అయితే బీజేపీ పగ్గాలు చేపడితే పరిస్థితులు మరింతగా చేజారే ప్రమాదం ఉందని అధిష్టానం గుర్తించినట్టు తెలుస్తోంది. దీంతో సరిగ్గా మోడీ అమెరికా పర్యటనలో ఉండగా మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు.

మెయితి, కుకి వర్గాల మధ్య గత రెండేళ్ళుగా సాగుతున్న హింసాకాండ కారణంగా మణిపూర్‌లో శాంతి భద్రతలు దిగజారాయి. అయినా పధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ వెళ్ళడానికి ఇష్టపడలేదు. ఈ రెండేండ్లలో అనేకసార్లు విదేశాలకు పయనమయ్యారు కానీ బిజెపి పాలనలో రగులుతున్న మణిపూర్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. కనీసం తమని ఓదార్చే ప్రయత్నం చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తూనే ఉన్నారు.

రాజకీయ ఒత్తిడితోనే

రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) ప్రకారం రాష్ట్ర శాసనసభలు చివరిసారిగా సమావేశమైన ఆరు నెలల్లోపు సమావేశమవ్వాలి. మణిపూర్‌లో చివరి అసెంబ్లీ సమావేశం 2024 ఆగస్టు 12న జరిగింది. కానీ బుధవారంతో అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి గడువు ముగిసింది.

వాస్తవానికి ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో సోమవారం ప్రారంభం కావాల్సిన బడ్జెట్ సమావేశాన్ని గవర్నర్ అజయ్ భల్లా ఆదివారం నిలిపివేశారు. తన ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని, కీలకమైన బల పరీక్షను ఎదుర్కొనేందుకు కేవలం ఒక రోజు ముందుగా బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. ఇలాంటి మరెన్నో కారణాలతో బీరెన్ సీఎం పదవికి రాజీనామా చేయక తప్పలేదు. 2023 మే లో మణిపూర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన నేపథ్యంలో స్వపక్షంతో పాటు సంకీర్ణంలోని భాగస్వామ్యపార్టీలు కూడా ఆయనను తొలగించాలని నిరంతరంగా డిమాండ్ చేశాయి. ప్రతిపక్షం నుంచి పెరుగుతున్న ఒత్తిడి మధ్య ఆయన రాజీనామా చేశారు.

బీజేపీని కాపాడేందుకే

అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రవేశపెట్టనున్న అవిశ్వాస తీర్మానానికి ముందుగానే ముఖ్యమంత్రి రాజీనామా చేయడమంటే రాష్ట్ర ప్రజలను కాపాడటానికి కాదని, బీజేపీని కాపాడటానికేనని కాంగ్రెస్ విమర్శించింది. రాష్ట్రపతి పాలన విధించాలన్న నిర్ణయం చాలా ఆలస్యంగా తీసుకున్నారని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. కాగా, ఈశాన్య రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడానికి బిజెపి వద్ద ఎటువంటి ప్రణాళిక లేదని లోక్‌సభలో కాంగ్రెస్ ఉప నాయకుడు గౌరవ్ గొగోయ్ విమర్శించారు.

మణిపూర్ హింసలో సీఎం పాత్ర ?

మణిపూర్ హింసలో తన పాత్రకు సంబంధించి లీక్ అయిన ఆడియో క్లిప్‌లపై దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశించిన కొన్ని రోజుల తర్వాత బీరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. మీడియా నివేదికల ప్రకారం, ఆడియో క్లిప్‌లో, మణిపూర్‌లో హింస రగులుతున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయుధాలు , మందుగుండు సామాగ్రిని దోచుకోవడానికి మొయితీ గ్రూపులకు అనుమతి ఉందని బీరేన్ సింగ్ సూచించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో సుప్రీంకోర్టు సీల్డ్ ఫోరెన్సిక్ నివేదికను కోరింది. ఆ తర్వాత తలెత్తిన రాజకీయ ఒత్తిళ్ళు, కాంగ్రెస్ తెచ్చిన అవిశ్వాస తీర్మానం పరిస్థితులను మరింత తీవ్రతరం చేశాయి. దాంతో రాష్ట్రపతి పాలన విధించక తప్పని పరిస్థితి ఏర్పడింది.



'తల' తొలి టికెట్ కొన్న నాగార్జున

దీపా ఆర్ట్స్ బ్యానర్ పై శ్రీనివాస్ గౌడ్ నిర్మాతగా అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన సినిమా 'తల'. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా పరిచయం అవుతున్నారు. అంకిత నస్కర్ హీరోయిన్. రోహిత్, ఎస్తేర్ నోరన్హ, ముక్కు అవినాష్, సత్యం రాజేష్, అజయ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా నేడు (శుక్రవారం) విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో హీరో నాగార్జున బుక్ మై షోలో ఈ మూవీ ఫస్ట్ టికెట్‌ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ చిత్ర ట్రైలర్‌ను చూసి, చాలా బాగుందని మెచ్చుకున్నారు. అలాగే రాగిన్ రాజ్ పెద్ద హీరో అవుతాడని, అమ్మ రాజశేఖర్ డైరెక్షన్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందని కితాబునిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ రాజశేఖర్‌తో తన మొదటి పరిచయాన్ని గుర్తు చేసుకుని, ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధించాలని ఆకాక్షిస్తూ, నిర్మాత శ్రీనివాస్ గౌడ్‌కు ఆల్ ద బెస్ట్ చెప్పారు.

బుక్ మై షోలో నాగార్జున 'తల' మూవీ ఫస్ట్ టికెట్‌ను కొనడం ఈ సినిమా సాధించబోతున్న పెద్ద విజయానికి చిహ్నం అని దర్శకుడు అమ్మ రాజశేఖర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నవచిత్రం

'మాయలో మాయకి చిక్కినాక..'

ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రాక్షస'. ఈ చిత్రం ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ అదే రోజు రిలీజ్ కానుంది.

గతంలో శివరాజ్ కుమార్ నటించిన 'వేద' చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ ఈ చిత్ర తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా గురువారం ఈ మూవీ టైటిల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. సినిమా కాన్సెప్ట్‌ను తెలియజేసేలా సాగిన ఈ పాట అందర్నీ ఆకట్టుకుంటోంది. అజనీష్ లోక్‌నాథ్ కంపోజ్ చేసిన ఈ పాటలో సౌండ్ ట్రాక్స్, బ్యాగ్రౌండ్ స్కోర్ హైలెట్‌గా నిలిచాయి. 'మాయలో మాయకి చిక్కినాక.. దారిలో కానరాక చొచ్చుకెళ్లాక.. భయంతో గట్టిగా పిలిచే నువ్వెవరే..రా రా రాక్షస" అంటూ సాగిన పాటకు ప్రేమ్ బి ఎస్ అర్థవంతమైన లిరిక్స్‌ను అందించగా, సాయి చరణ్ వాయిస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



ప్రజ్వల్ దేవరాజ్

ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ, 'ప్రజ్వల్ దేవరాజ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌కు, ట్రైలర్‌కు మంచి ఆదరణ దక్కింది. లేటెస్ట్‌గా విడుదల చేసిన పాటని కూడా ప్రతి ఒక్కరూ బాగుందని చెబుతున్నారు. ముఖ్యంగా 'కాంతారా' ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలుస్తుంది. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుంది. ఈ పాట తరహాలోనే సినిమా కూడా అందరూ ఇష్టపడేలా ఉంటుంది' అని తెలిపారు.

'కోబలి'కి విశేష ఆదరణ



నింబస్ ఫిలిమ్స్, యు1 ప్రొడక్షన్స్, టి.ఎస్.ఆర్ మూవీ మేకర్స్ సంస్థలపై జ్యోతి మెగావత్ రాథోడ్, రాజశేఖర్ రెడ్డి కామిరెడ్డి, తిరుపతి శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మించిన రా అండ్ రస్టిక్ వెబ్ సిరీస్ 'కోబలి'. ఫ్యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఈ సిరీస్‌లో రవి ప్రకాష్, రాకీ సింగ్ ప్రధాన పాత్రలు పోషించగా, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి, శ్రీ పవన్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. రేవంత్ లేవాక దర్శకత్వం వహించారు. ఈనెల 4 నుండి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో 7 భాషల్లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌కి అన్ని రాష్ట్రాల ప్రేక్షకుల నుండి సూపర్ రెస్పాన్స్ లభించింది. నార్త్ నుండి కూడా దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పటికీ నెంబర్ వన్ ప్లేస్‌లో ట్రెండ్ అవుతోంది. దీంతో మేకర్స్ గురువారం ప్రసాద్‌ల్యాబ్‌లో సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు.


నిర్మాత జ్యోతి మాట్లాడుతూ, 'మా 'కోబలి' కాన్సెప్ట్‌ని యాక్సెప్ట్ చేసిన హాట్ స్టార్ వారికి, ఆదరించిన ప్రేక్షకులకి కూడా థ్యాంక్స్' అని అన్నారు. 'మేము ఊహించిన దానికంటే పెద్ద సక్సెస్ అయ్యింది. నార్త్‌లో కూడా మేం ఊహించని గొప్ప ఆదరణ లభించింది. ఇలానే మంచి కంటెంట్‌తో ప్రేక్షకులను అలరిస్తాం' అని మరో నిర్మాత నిర్మాత రాజశేఖర్ రెడ్డి చెప్పారు. నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, 'గతంలో 'తికమకతాండ' సినిమా తీశాను. ఇప్పుడు 'కోబలి'తో ప్రేక్షకుల ముందుకు వచ్చాను. అన్ని రాష్ట్రాల్లోనూ ఇది సూపర్ హిట్ టాక్‌తో దూసుకుపోతుంది. పార్ట్ 2 కూడా దీనికి మించి ఉంటుంది' అని తెలిపారు. "కోబలి'కి మేం అనుకున్న దానికంటే మంచి రీచ్ వచ్చింది. పార్ట్ 2 కూడా మంచి కంటెంట్‌తోనే ఉంటుంది. మాకు మంచి సపోర్ట్ అందిస్తున్న ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు' అని దర్శకుడు రేవంత్ చెప్పారు.

కార్పొరేట్ల దురాశ, అసమానతలపై

కేరళ ప్రజల విజయం

- కేరళ ఆరోగ్య సంరక్షణా రంగంలో విప్లవం
- పలు విజయాలు సాధిస్తూ ముందుకు దూసుకుపోతున్న ప్రజారోగ్య రంగం

తిరువనంతపురం : కేరళలో ప్రైవేటు ఆస్పత్రులు వరుసగా మూతపడుతున్నాయని, 2011 నుంచి ఇప్పటివరకు 99 ఆస్పత్రులను మూసివేశారని న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10న తన వార్తా కథనంలో పేర్కొంది. కేరళ ప్రైవేట్ ఆస్పత్రుల సమాఖ్య (కేపీహెచ్ఏ) అందచేసిన డేటాను ఈ సందర్భంగా ఉటంకించింది. వాస్తవానికి ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండొచ్చునని కూడా భావిస్తున్నారు. అయితే ఈ సమాచారం వినగానే కేరళలో ప్రైవేటు ఆరోగ్య సంరక్షర రంగం సంక్షోభంలో వుందని, కుప్పకూలిపోతోందని భావించడం సరికాదు. దీని వెనుక వున్న వాస్తవికతను అర్థం చేసుకోవాల్సి వుంది. ప్రైవేటు రంగంలో సంక్షోభంలో వుందనడమంటే వాస్తవాలను వక్రీకరించడమే కాగలదు. వాస్తవానికి ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ మరింత పటిష్టంగా తయారవుతుండడమే అసలు కారణంగా వుంది. రోజురోజుకు బలోపేతమవుతున్న ప్రభుత్వ ఆరోగ్య రంగంతో పోటీ పడలేక ప్రైవేటు రంగం కుదేలవుతోంది. అత్యంత తక్కువ వ్యయంతోనే అత్యంత నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందడం, ఎలాంటి దోపిడీ వ్యవస్థ లేకపోవడం, పెట్టుబడిదారీ విధానంలో వుండే మోసపూరిత విధానాలు లేకపోవడం కారణాలుగా వున్నాయి.



ఇటీవలి సంవత్సరాల్లో కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ అద్భుతమైన రీతిలో ముందుకు దూసుకుపోతోంది. ప్రాణాధారమైన మందులు, అత్యంత కీలకమైన వైద్య సేవలు, చికిత్సలు మరింతమందికి అందుబాటులోకి వచ్చాయి. ఆక్సిజన్ విషయంలో స్వావలంబన సాధించే దిశగా ముందడుగు పడడం పేర్కొనదగ్గ విజయాల్లో ఒకటిగా వుంది. 2,095.63 మెట్రిక్ టన్నుల ద్రవ్య ఆక్సిజన్ నిల్వ సామర్థ్యంగా వుంది. దీంతో సకాలంలో, సమర్థవంతమైన చికిత్స రోగులకు అందుతోంది.అలాగే కొత్తగా 709 కుటుంబ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణంలో కూడా గణనీయమైన విజయం సాధించింది. మొత్తంగా 885 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 709 కేంద్రాలను అభివృద్ధిపరిచారు. కీలకమైన ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో వచ్చేలా చర్యలు తీసుకున్నారు. గత మూడున్నరేళ్లలో 25.17లక్షల మంది ప్రజలు లబ్ధి పొందారు.

ఇక మౌలిక వసతులకు వస్తే, ఆరోగ్య సంరక్షణా నెట్‌వర్క్‌ను బాగా విస్తరించింది. 5,415 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు పనిచేస్తున్నాయి. 380 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వున్నాయి. న్యూరో కేథ్ ల్యాబ్‌తో సమగ్రమైన రీతిలో స్ట్రోక్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా తిరువనంతపురంలోని మెడికల్ కాలేజీ దేశంలోనే మొదటి కాలేజీగా గుర్తింపు పొంది జాతీయ బెంచ్‌మార్క్‌ను సృష్టించింది. ఇక కేన్సర్ విషయంలో కూడా ప్రైవేటు ఆస్పత్రులతో పోల్చుకుంటే కేరళ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం మెరుగైన రీతిలో అందుతోంది. ఆదిలోనే వ్యాధిని గుర్తించేలా చర్యలు తీసుకోవడం, తర్వాత రోగులకు అందే సంరక్షణ వంటి విషయాల్లో ప్రభుత్వం బాగా దృష్టి సారించింది. దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లా, తాలుకా కేంద్రాల్లో వివిధ కేన్సర్ల నిర్ధారణా కేంద్రాలను నెలకొల్పింది.

దేశంలో ప్రభుత్వ రంగంలోనే మొదటిసారిగా, కేన్సర్‌కు రోబోటిక్ సర్జరీని రీజనల్ కేన్సర్ సెంటర్ (ఆర్‌సిసి), మలబార్ కేన్సర్ సెంటర్ (ఎంసిసి)ల్లో ప్రవేశపెట్టారు. కేరళ మౌలిక వసతుల పెట్టుబడుల నిధి నుండి అందిన రూ.562.25కోట్ల నిధులతో ఎంసిసి కేన్సర్ పరిశోధనలో పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థగా ఎదిగింది. అరుదైన వ్యాధుల పరిష్కారంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.

దీనికి తోడు, తిరువనంతపురం జనరల్ ఆస్పత్రిలో అడ్వాన్స్‌డ్ ఎఐ నిర్దేశిత సాంకేతిక పరిజ్ఞానమైన జి-గెయిటర్‌ను నెలకొల్పడం ద్వారా దేశంలో మొదటి జిల్లా స్థాయి ఆస్పత్రిగా మారింది. సాధారంగా కార్పొరేట్ ప్రైవేటు ఆస్పత్రుల్లోనే దొరికే ఇటువంటి అత్యాధునికి వైద్య సేవలను సాధారణ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా పొందగలగడం ప్రభుత్వం సాధించిన మరో ఘనత. ప్రైవేటు రంగం కుప్పకూలుతోందంటే అదేమీ విచారకరమైన విషయంగా చూడరాదు, దాన్ని ప్రజల విజయంగా భావించాలి.

కేవలం లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తే ప్రైవేటు ఆస్పత్రులు సాధారణంగా సామాన్యులు, సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజల అవసరాల పట్ల చిన్నచూపు చూస్తాయి. ఆరోగ్య సంరక్షణను కూడా ఒక లాభం సంపాదించే వస్తువుగా చూడడమే వారి లోపం. అటువంటి నేపథ్యంలో కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ ఆధిపత్యం వహించే స్థాయికి చేరడమంటే సమాన అవకాశాలు కలిగిన సమాజం దిశగా ఒక అడుగు ముందుకేసినట్లే. ప్రైవేటు ఆరోగ్య సంరక్షణ రంగం వైఫల్యమంటే కేవలం ఆర్థిక అసమర్ధత మాత్రమే కాదు, పెట్టుబడిదారీవాదం నైతికంగా, రాజకీయంగా కూడా విఫలమవడం కూడా ఒక లక్షణమే. ప్రభుత్వ రంగాన్ని విస్తరించడం ద్వారా, అందులో పెట్టుబడులు మరింతగా పెట్టడం ద్వారా మరిన్ని మంచి ఫలితాలు రాబట్టవచ్చని కేరళ ప్రభుత్వం నిరూపించింది. కేరళలో ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణా రంగం అభివృద్ధి చెందుతూ ముందుకు పరుగులు తీస్తోందంటే అది కార్పొరేట్ల దురాశపై ప్రజలు సాధించిన విజయంగా చూడాలి. మిగిలిన ప్రపంచానికి కూడా ఇది ఆదర్శప్రాయం కావాలి.

'కాల్పుల విరమణ' ఉల్లంఘన జరగలేదు : భారత్ ఆర్మీ

శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్‌ఓసీ) వద్ద ఎలాంటి 'కాల్పుల విరమణ ఒప్పందం' ఉల్లంఘన జరగలేదని భారత సైన్యం స్పష్టం చేసింది. భారత్, పాకిస్తాన్ మధ్య కుదిరిన అవగాహన ప్రకారం ఈ ఒప్పందం చెక్కుచెదరకుండా ఉందని సైన్యం స్పష్టం చేసింది. అలాగే ఇటీవల ఎల్‌ఓసీ వద్ద జరిగిన వరుస కాల్పుల ఘటనలు, ఐఇడి పేలుడు కారణంగా ఏర్పడిన ఉద్రిక్తతలను నివారించడానికి యాంత్రాంగాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపింది. అంతేకానీ, ఇటీవల కాలంలో ఎల్‌ఓసీ వద్ద భారీ అయుధాలతో ఎలాంటి కాల్పుల ఘటనలు జరగలేదని ఆర్మీ స్పష్టం చేసింది. ఎల్‌ఓసీ వద్ద పరిస్థితి స్థిరంగా ఉందని, నిశిత పరిశీలనలో ఉందని తెలిపింది. ఈ ప్రాంతం వద్ద భారత సైన్యం ఆధిపత్యం చెలాయిస్తోందని తెలిపింది. ఎల్‌ఓసీ వద్ద భారీ స్థాయిలో, అత్యాధునిక ఆయుధాలతో కాల్పుల ఘటనలు చోటు చేసుకున్నాయని, భారీ సంఖ్యలో పాకిస్థాన్ సైనికులు మరణించారని ఇటీవల కొన్ని మీడియా సంస్థల్లో వార్తలు వచ్చిన సమయంలో ఆర్మీ ఇలాంటి ప్రకటన విడుదల చేయడం విశేషం. మరోవైపు జమ్మూలో గురువారం జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నేతృత్వంలో అత్యున్నత స్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసులు, సైన్యం, సిఆర్‌పిఎఫ్ అధికారులతో పాటు, ఇతర విభాగాల ఉన్నతా ధికారులు కూడా పాల్గొన్నారు. గత రెండు రోజుల్లో సిన్హా ఇలాంటి సమావేశం నిర్వహించడం ఇది రెండోసారి. బుధవారం శ్రీనగర్‌లో భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఆటలు

డబ్ల్యూపీఎల్‌కు వేళాయే

- నేటినుంచి మహిళల ప్రిమియర్ లీగ్
- గుజరాత్ X బెంగళూరు మ్యాచ్‌తో ప్రారంభం
- ఆశా శోభన, పూజ వస్త్రాకర్ దూరం

రాత్రి 7.30గంటల నుంచి

ఫ్రాంచైజీలు, కెప్టెన్లు...

1. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు	: స్మృతి మంధాన(భారత్)
2. గుజరాత్ జెయింట్స్	: అష్లీ గార్డినర్(ఆస్ట్రేలియా)
3. ఢిల్లీ క్యాపిటల్స్	: మెగ్ లానింగ్(ఆస్ట్రేలియా)
4. యుపి వారియర్స్	: దీప్తి శర్మ(భారత్)
5. ముంబయి ఇండియన్స్	: హర్మన్‌ప్రీత్ కౌర్(భారత్)



ముంబయి: 'వుమెన్స్ ప్రిమియర్ లీగ్'(డబ్ల్యూపిఎల్) సంగ్రామం గురువారం నుంచి ప్రారంభం కానుంది. 2025 డబ్ల్యూపిఎల్ సీజన్‌లో ఈసారి ఐదు ఫ్రాంచైజీలు టైటిల్‌కోసం పోటీపడనున్నాయి. ఈసారి డబ్ల్యూపిఎల్‌లో మొత్తం 20 గ్రూప్ లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. లీగ్ దశలో భాగంగా ఒక్కో జట్టు మిగిలిన నాలుగు జట్లతో రెండేసిసార్లు ముఖాముఖి తలపడనుంది. లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్-3లో నిలిచిన జట్లలో టాప్‌లో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. 2, 3 స్థానాల్లో నిలిచి రెండుజట్ల మధ్య ప్లే-ఆఫ్ మ్యాచ్ జరగనుంది. ఆ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరి టైటిల్‌కోసం టాప్‌లో నిలిచిన జట్టుతో పోటీపడనుంది. గ్రూప్ దశ పోటీలు ముగిసిన తర్వాత 3, 4 స్థానాల్లో నిలిచిన రెండు జట్లు టోర్నీ నుంచి నిష్క్రమిస్తాయి. ఫిబ్రవరి 14న గుజరాత్-బెంగళూరు జట్ల మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ప్రారంభమై.. మార్చి 15న జరిగే ఫైనల్‌తో 2025 డబ్ల్యూపిఎల్ సీజన్ పోటీలు ముగియనున్నాయి. ప్రతి మ్యాచ్ రాత్రి 7.30గంటలకు ప్రారంభం కానుంది.

శోభన, పూజ దూరం :

2025 డబ్ల్యూపిఎల్ సీజన్‌కు ఆశా శోభన, పూజ వస్త్రాకర్ దూరమయ్యారు. ఆశా శోభన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు, పూజ వస్త్రాకర్ ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఆశా శోభన స్థానంలో రైల్వేస్‌కు చెందిన వికెట్ కీపర్, బ్యాటర్ పర్వీన్‌ను రూ.30లక్షల బేస్ ధరకు బెంగళూరు జట్టు కొనుగోలు చేసింది. ఇక డబ్ల్యూపిఎల్ తొలి సీజన్‌లో ఆడిన పరుణికను ముంబయి జట్టు రీప్లేస్ చేసుకుంది. ఆమెను కనీస ధర రూ.10లక్షలకు ముంబయి చేజిక్కించుకుంది. వడోధర, బెంగళూరు, లక్నో, ముంబయి వేదికలుగా ఈసారి డబ్ల్యూపిఎల్ లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

మహిళల ప్రిమియర్ లీగ్ షెడ్యూల్...

ఫిబ్రవరి

14(శుక్ర)	: గుజరాత్ జెయింట్స్ X రాయల్ ఛాలెంజర్స్
15(శని)	: ముంబయి ఇండియన్స్ X ఢిల్లీ క్యాపిటల్స్
16(ఆది)	: గుజరాత్ జెయింట్స్ X యుపి వారియర్స్
17(సోమ)	: ఢిల్లీ క్యాపిటల్స్ X రాయల్ ఛాలెంజర్స్
18(మంగళ)	: గుజరాత్ జెయింట్స్ X ముంబయి ఇండియన్స్
19(బుధ)	: యుపి వారియర్స్ X ఢిల్లీ క్యాపిటల్స్
21(శుక్ర)	: రాయల్ ఛాలెంజర్స్ X ముంబయి ఇండియన్స్
22(శని)	: ఢిల్లీ క్యాపిటల్స్ X యుపి వారియర్స్
24(సోమ)	: రాయల్ ఛాలెంజర్స్ X యుపి వారియర్స్
25(మంగళ)	: ఢిల్లీ క్యాపిటల్స్ X గుజరాత్ జెయింట్స్
26(బుధ)	: ముంబయి ఇండియన్స్ X యుపి వారియర్స్
27(గురు)	: రాయల్ ఛాలెంజర్స్ X గుజరాత్ జెయింట్స్
28(శుక్ర)	: ఢిల్లీ క్యాపిటల్స్ X ముంబయి ఇండియన్స్
మార్చి 1(శని)	: రాయల్ ఛాలెంజర్స్ X ఢిల్లీ క్యాపిటల్స్
3(సోమ)	: ఢిల్లీ వారియర్స్ X గుజరాత్ జెయింట్స్
6(గురు)	: యుపి వారియర్స్ X ముంబయి ఇండియన్స్
7(శుక్ర)	: గుజరాత్ జెయింట్స్ X ఢిల్లీ క్యాపిటల్స్
8(శని)	: ఢిల్లీ వారియర్స్ X రాయల్ ఛాలెంజర్స్
10(సోమ)	: ముంబయి ఇండియన్స్ X గుజరాత్ జెయింట్స్
11(మంగళ)	: ముంబయి ఇండియన్స్ X రాయల్ ఛాలెంజర్స్
13(గురు)	: ప్లే-ఆఫ్
15(శని)	: ఫైనల్

అగ్రస్థానంలోనే సర్వీసెస్

నేటితో ముగియనున్న 38వ జాతీయ క్రీడలు

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్ వేదికగా జరుగుతున్న 38వ జాతీయ క్రీడలు నేటితో ముగియనున్నాయి. ఈసారి అత్యధిక పతకాలను సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు(ఎస్ఎస్‌సిబి) మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. జాతీయ క్రీడల ముగింపుకు ఒక రోజు ముందు గురువారం నాటికి సర్వీసెస్ జట్టు 67 స్వర్ణ పతకాలతో టాప్‌లో నిలిచి. ఇక 2వ స్థానంలో ఉన్న మహారాష్ట్ర జట్టు సర్వీసెస్ కంటే అత్యధిక పతకాలు సాధించినా.. 53 స్వర్ణ పతకాలను మాత్రమే సాధించడంతో వెనుకబడింది. ఆతిథ్య ఉత్తరాఖండ్ జట్టు కూడా ఈసారి సెంచరీ మార్క్‌ను చేరుకోవడం విశేషం. ఆ జట్టు 24స్వర్ణ, 35రజత, 42కాంస్యాలతో 7వ స్థానంలో ఉంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఒకటైన ఆంధ్రప్రదేశ్ జట్టు ఈసారి 14పతకాలను సాధించగా.. తెలంగాణ జట్టు 18పతకాలు సాధించినా.. కేవలం 3 స్వర్ణ పతకాలను సాధించి 26వ స్థానానికి పరిమితమైంది.



ఆర్సీబీ కొత్త కెప్టెన్‌గా రజత్ పటీదార్



బెంగుళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు(ఆర్సీబీ) జట్టుకు కొత్త కెప్టెన్‌ను నియమించింది. రజత్ పటీదార్‌ను నూతన సారధిగా నియమిస్తూ ఆర్సీబీ కీలక ప్రకటన చేసింది. రజత్ పటీదార్ నియామకాన్ని.. ఆ ఫ్రాంచైజీ సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఆమోదించాడు. విరాట్ ఓ వీడియో సందేశాన్ని ఇచ్చాడు. ఆ వీడియోను ఆర్సీబీ తన ట్వీట్‌లో పోస్టు చేసింది. తనతో పాటు జట్టు సభ్యులు అందరూ రజత్‌కు అండగా ఉండనున్నట్లు ఆ వీడియో సందేశంలో కోహ్లీ తెలిపాడు. నువ్వు ఎదిగిన తీరు హర్షణీయమని, అద్భుతమైన పర్ఫార్మెన్స్ ఇచ్చావని, ఆర్సీబీ అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నావని పటీదార్‌ను కోహ్లీ మెచ్చుకున్నాడు. ఇటీవల ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీలో మధ్యప్రదేశ్ జట్టుకు సారధిగా పటిదార్ బాధ్యతలు నిర్వర్తించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో మధ్యప్రదేశ్ ఫైనల్ వరకు వెళ్లింది. ఫైనల్లో ఆ జట్టు ముంబయి చేతిలో ఓడింది. ఆ టీ20 టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా పటీదార్ నిలిచాడు. 10 మ్యాచుల్లో అతను 428 పరుగులు చేశాడు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

నిస్సాన్ - హోండా విలీనం తెగదెంపులు



టోక్యో : జపాన్‌కు చెందిన దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీలు హోండా మోటార్ కో, నిస్సాన్ మోటార్ కార్పొరేషన్ విలీనం నిలిచిపోయింది. తమ వ్యాపారాలను ఒక్కటిగా చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఇరు కంపెనీలు ఓ ప్రకటనలో స్పష్టం చేశాయి. విలీన చర్చలపై ఇక ముందుకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నట్లు గురువారం ప్రకటించాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీని ఎదుర్కొనేందుకు ఈ దిగ్గజ కంపెనీలు విలీనమై ఓ సంయుక్త భాగస్వామ్య కంపెనీని నెలకొల్పాలని భావించినట్లు గతేడాది డిసెంబర్‌లో తెలిపాయి.

ఇందులో నిస్సాన్ అనుబంధ సంస్థ అయిన మిత్సుబిషి మోటార్స్ కార్పొరేషన్ కూడా విలీనం చేసి మూడు సంస్థలూ కలిసి చర్చలు ప్రారంభించగా.. ఆదిలోనే విరమించుకోవడం వాహన పరిశ్రమలో పెద్ద చర్చనీయాంశం అయ్యింది.

ఏడో రోజూ కన్నీళ్లే..

మార్కెట్ల పతనం కొనసాగింపు

న్యూఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఏడో రోజూ మదుపర్లకు కన్నీళ్లు మిగిల్చాయి. విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణ, బ్యాంకింగ్‌తో పాటు ఐటి షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొనడంతో గురువారం సెన్సెక్స్, నిఫ్టీలు నష్టాలను చవి చూశాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ 31 పాయింట్ల నష్టంతో 76,139కి పడిపోగా.. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 14 పాయింట్లు తగ్గి 23,031 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఏకంగా 751 పాయింట్లు పెరిగి 76,765 గరిష్ట స్థాయిని తాకినప్పటికీ.. మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడి చోటు చేసుకుంది.

సెన్సెక్స్-30లో అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్), ఎస్‌బిఐ, నెస్లే, టైటన్ తదితర స్టాక్స్ అధికంగా నష్టపోగా.. సన్ ఫార్మా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్, కోటక్ మహీంద్రా బ్యాంక్, జొమాటో షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. ఇంతక్రితం సెషన్‌లో రూ.5,963 కోట్ల ఈక్విటీలను విదేశీ సంస్థాగత మదుపర్లు తరలించుకుపోయారు.

ఐపిఒకు అడ్వాన్స్‌డ్ సిస్-టెక్ దరఖాస్తు

ADVANCED SYSTEK

ముంబయి : ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) కోసం సెబీకి ముసాయిదా పత్రాలను దాఖలు చేసినట్లు అడ్వాన్స్‌డ్ సిస్-టెక్ లిమిటెడ్ తెలిపింది. ముసాయిదా ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) ప్రకారం.. రూ.115 కోట్ల విలువ చేసే షేర్లను జారీ చేయాలని యోచించింది. ఇందుకోసం ప్రస్తుత ప్రమోటర్లు 15.27 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్‌ఎస్) విధానంలో విక్రయించనున్నారు. ప్రమోటర్లయిన ముకేష్ ఆర్ కపాడియా, ఉమెద్ అమర్‌చంద్ ఫిఫాద్రా తలో 7.64 లక్షల షేర్లను అమ్మకానికి పెట్టారు. ప్రస్తుతం ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలకు కంపెనీలో 82.57 శాతం వాటాలు ఉన్నాయి.

రేపు ది ఇండియన్ గ్యారేజ్

కో స్టోర్ ప్రారంభం



హైదరాబాద్ : నగరంలో తన రెండవ నూతన ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ది ఇండియన్ గ్యారేజ్ కో తెలిపింది. శరత్ సిటీ మాల్‌లో ఈ స్టోర్‌ను ఫిబ్రవరి 15న ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. గతేడాది డిసెంబర్‌లో వనస్థలిపురంలో తొలి స్టోర్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. కొత్త స్టోర్‌ను 3,746 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయడం ద్వారా నగరంలో తమ బ్రాండ్ ఉనికిని బలోపేతం చేసుకోనున్నట్లు ఆ సంస్థ సిఇఒ అనంత్ టాంటెడ్ పేర్కొన్నారు.

బంధన్ ఎంఎఫ్ నుంచి నిఫ్టీ నెక్స్ట్ 50 ఫండ్

న్యూఢిల్లీ : బంధన్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా నిఫ్టీ నెక్స్ట్ 50 ఇండెక్స్ ఫండ్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. ఇందులోని నిధులను నిఫ్టీ టాప్ 100 స్టాక్స్‌ల్లో పెట్టుబడిగా పెట్టనుంది. ఈ ఎన్‌ఎఫ్‌ఒను ఫిబ్రవరి 13న తెరిచినట్లు.. 25న ముగించనున్నట్లు వెల్లడించింది. ఈ ఫండ్‌ను నిమిష్ సేత్ నిర్వహించనున్నారని పేర్కొంది. కనీస పెట్టుబడి రూ.1000గా నిర్ణయించింది. ఆ తర్వాత ఎంతమొత్తమయిన పెట్టవచ్చు. సిప్‌ల్లో మాత్రం రూ.100 నుంచి అవకాశం కల్పించింది.

సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్06 ఆవిష్కరణ

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా గెలాక్సీ ఎఫ్06 5జి ఫోన్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. దీని ప్రారంభ ధరను రూ.9,499గా నిర్ణయించింది. 5జిలో ఇది చౌక ఫోన్ అని పేర్కొంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 చిప్‌సెట్ కలిగిన 6.7 అంగుళాల హెచ్‌డి, ఎల్‌సిడి స్క్రీన్‌ను కలిగి ఉంది. 50 ఎంపి ప్రైమరీ కెమెరా, 2ఎంపి డెప్త్ షూటర్ సహా సెల్ఫీ కోసం 8ఎంపి కెమెరాను ఇందులో పొందుపర్చింది. 4జి ర్యామ్, 128 జిబి స్టోరేజ్ ధరను రూ.9,499గా, 6జిబి, 128 జిబి వర్షన్ ధరను రూ.10,999గా నిర్ణయించింది.

అర్ధరాత్రి సినిమా షోలకు

పిల్లలను కూడా అనుమతించాలి

మల్టీప్లెక్స్ అసోసియేషన్ అప్పీల్



నవతెలంగాణ-హైదరాబాద్

రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల మధ్యకాలంలో ప్రదర్శించే సినిమా షోలకు 16 ఏండ్లలోపు పిల్లలను అనుమతించరాదంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాలు చేస్తూ మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఈ వివాదాన్ని సింగిల్ జడ్జి వద్దనే తేల్చుకోవాలని డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ జడ్జి వద్ద కేసులో ప్రతివాదిగా మల్టీప్లెక్స్ అసోసియేషన్ లేనందున ఇంప్లీడ్‌పిటిషన్ వేసుకోవాలని సూచన చేసింది. అప్పీల్‌ను వాపస్ తీసుకునేందుకు అనుమతించాలని మల్టీప్లెక్స్ అసోసియేషన్ వినతిని చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ అనుమతిస్తూ అప్పీల్‌ను కొట్టివేసింది.

కేసీఆర్, హరీష్ కేసులో..

మేడిగడ్డ కుంగుబాటుకు అప్పటి సీఎం కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు ఇతర అధికారులే బాధ్యులనీ, వాళ్లపై దర్యాప్తు జరపాలనే ప్రయివేటు ఫిర్యాదుపై విచారణ చేస్తామని జయశంకర్ భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి గత ఏడాది ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ స్టే ఉత్తర్వులను హైకోర్టు గురువారం పొడిగించింది. ప్రయివేటు ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు కొట్టేసింది. దీనిపై రివిజన్‌ను ఫిర్యాదుదారు దాఖలు చేయగా విచారణ చేపట్టాలన్న జయశంకర్ భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి నిర్ణయించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న కేసీఆర్, హరీష్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా దీనిని జస్టిస్ కె.లక్ష్మణ్ గురువారం విచారించారు. ఫిర్యాదుదారు నాగవెల్లి రాజలింగమూర్తి కౌంటర్ వేయాలని మళ్లీ ఆదేశించిన న్యాయమూర్తి విచారణను 20కి వాయిదా వేశారు. ఇదిలా ఉండగా కింది కోర్టులో కేసుకు తమకు సంబంధం లేదని పోలీసులు కౌంటర్ వేశారు.

రిమాండ్ ఆర్డర్ అన్యాయం

చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పై దాడి కేసులో తనను కింది కోర్టు అన్యాయంగా రిమాండ్‌కు ఆదేశించిందంటూ నిందితుడు వీరరాఘవరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీన్ని జస్టిస్ కె.సుజన గురువారం విచారించి పోలీసులకు నోటీసులు జారీ చేశారు. ఆధారాలు లేకపోయినప్పటికీ అన్యాయంగా రాజేంద్రనగర్ మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించారని పిటిషనర్ వాదన. విచారణ 14కు వాయిదా పడింది.

మోహన్‌బాబు పిటిషన్‌పై విచారణ వాయిదా

రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలో విలేకరిపై దాడి చేశారంటూ పహాడీ షరీఫ్ పోలీసులు పెట్టిన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టేయాలంటూ సినీ యాక్టర్ మంచు మోహన్‌బాబు వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ వచ్చే వారానికి వాయిదా పడింది. ఈ కేసులో సుప్రీం కోర్టు బెయిల్ ఇచ్చిందని మోహన్‌బాబు లాయర్ చెప్పడంతో ఆ ఆర్డర్ కాపీ సమర్పించాలని జస్టిస్ కె.లక్ష్మణ్ గురువారం ఆదేశించారు. ఫిర్యాదుదారుడైన జర్నలిస్ట్ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు.

ఎమ్మెల్సీ నామినేషన్‌కు అనుమతి ఉత్తర్వులు ఇవ్వండి

కరీంనగర్ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగే ఎన్నికల్లో తన నామినేషన్‌ను అన్యాయంగా తిరస్కరించారంటూ పి. శ్రీహరి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని శుక్రవారం జస్టిస్ టి.వినోద్‌కుమార్ విచారణ చేసే అవకాశముంది. నామినేషన్‌ను రూ.10 వేలు సెక్యూరిటీ డిపాజిట్, ఫారమ్-26తో సమర్పించాననీ, అయినా తన నామినేషన్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తిరస్కరించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ నిర్ణయాన్ని తిరిగి పరిశీలించి తన నామినేషన్‌ను స్వీకరించేలా ఉత్తర్వులు ఇవ్వాలనీ, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్-2 నియోజకవర్గాలకు జరిగే గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనుమతి ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

నేడు ప్రమాణం

రాష్ట్ర హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా చేస్తున్న ముగ్గురు శాశ్వత న్యాయమూర్తులుగా శుక్రవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. 2023 జులై 31న అదనపు న్యాయమూర్తులుగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ ఎ. లక్ష్మీనారాయణ, జె. అనిల్ కుమార్, కె. సుజన శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులిచ్చింది. యాక్టింగ్ సీజే జస్టిస్ సుజయ్‌పాల్ వారితో ప్రమాణం చేయించనున్నారు.

విభజనకు ముందు మిగులు.. ఇప్పుడు అప్పుల కుప్ప

తెలంగాణపై కేంద్రానికి ఎలాంటి వివక్ష లేదు :

ఆర్థిక మంత్రి నిర్మల

విభజన హామీలు అమలు చేయాలని

కాంగ్రెస్ ఎంపీల డిమాండ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మిగులు బడ్జెట్‌తో ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణను, ప్రస్తుతం అప్పుల కుప్పగా మార్చారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. అయితే తాను ఏ రాజకీయ పార్టీని తప్పుపట్టడం లేదంటూనే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశారు. అన్ని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. నిధుల కేటాయింపు, సహకారం విషయంలో అన్ని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూస్తున్నామని, ఎలాంటి వివక్షచూపడం లేదని వివరించారు. గురువారం రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా నిర్మల సీతారామన్ తెలంగాణకు కేటాయించిన నిధులు, ప్రాజెక్టులు, ఆర్థిక సహాయం, విభజన చట్టంలోని హామీల అమలుపై వివరణ ఇచ్చారు. కేంద్ర మంత్రి ప్రసంగానికి తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్‌లు అడ్డుపడుతూ.. విభజన చట్టం హామీల అమలులో రాష్ట్రానికి అన్యాయం చేశారని నినాదాలు చేశారు. తమకు మాట్లాడే అవకాశమివ్వాలని కాంగ్రెస్ ఎంపీలు కోరగా, డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ నిరాకరించారు. దీంతో కాసేపు సభలో గందరగోళం ఏర్పడింది. కేంద్ర మంత్రి స్పందిస్తూ కాంగ్రెస్ ఎంపీల ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. తెలంగాణకు నిధులు, రైల్వే ప్రాజెక్ట్ కేటాయింపులు, విభజన హామీల అంశాలను సభ్యులకు వివరించారు. రైల్వే బడ్జెట్ కేటాయింపుల్లోనూ అధిక ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు.

ఆర్మీ జవాన్ మనోజ్‌పై దాడి అమానుషం

- నిందితులను కఠినంగా శిక్షించాలి : కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్మీజవాన్ మనోజ్‌పై దాడి అమానుషమనీ, నిందితులను కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బుదాల మనోజ్ పై అగ్రకుల పెత్తందారుడు ఇమ్మినేని రమేష్ అమానుషంగా దాడి చేశారని తెలిపారు. అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యానేరం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు రక్షణగా ఉండే పోలీస్ స్టేషన్‌లోనే దళిత ఆర్మీ జవాన్‌పై దాడి చేసి, కులం పేరుతో దూషించిన గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయిలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ సరిహద్దుల్లో పని చేసిన వ్యక్తిని కులంపేరుతో దూషించడంతో పాటు దాడి చేశారని పేర్కొన్నారు. మరో పక్క అదే గ్రామానికి చెందిన దళిత యువకులను తనకు అనుకూలంగా వీడియోలు పెట్టాలని బెదిరించటం దారుణమని తెలిపారు.

రైతు కుటుంబాలకు రిజర్వేషన్ కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులకు రాజకీయాల్లో, వారి పిల్లలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది. తద్వారా రైతులు తలెత్తుకుని తిరిగేటట్లు చేయాలని కోరింది. గురువారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమాఖ్య నాయకులతో కలిసి అధ్యక్షులు దూదిపాల విజయ్‌పాల్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. రైతులకు కిసాన్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కూలీల కొరత నేపథ్యంలో వ్యవసాయం చేయాలంటే యంత్ర పరికరాలను అవసరమవుతున్నాయని తెలిపారు. ట్రాక్టర్లు, టిల్లర్లను సగం ధరకు సబ్సిడీపై అందజేయాలని డిమాండ్ చేశారు. డ్రిప్, స్ప్రింక్లర్లు సబ్సిడీపై ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. రైతు భరోసా రెండు పంటలకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం...వానాకాలానికి ఎగొట్టిందని విమర్శించారు. సన్నవడ్లకు బోనస్ ఇచ్చి ప్రభుత్వ చేతులు దులుపుకుంటున్నదనీ, దొడ్డు వడ్లకు కూడా ఇవ్వాలని కోరారు. రైతులకు గిట్టుబాటుధర కల్పించాలన్నారు.

జుడీషియల్ అధికారుల భద్రతకు

కఠిన చర్యలు తీసుకోవాలి

- మహిళా న్యాయమూర్తిపై దాడికి
- తెలంగాణ న్యాయమూర్తుల సంఘం ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జుడీషియల్ అధికారుల భద్రత కోసం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ న్యాయమూర్తుల సంఘం కోరింది. రంగారెడ్డి జిల్లా ఎల్.బీ.నగర్ కోర్టులో మహిళా న్యాయమూర్తిపై ఓ నేరస్తుడు బహిరంగ కోర్టులో దాడి చేయడాన్ని ఆ సంఘం ఖండించింది. ఈ మేరకు సంఘం అధ్యక్షులు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కె.ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి అదనపు జిల్లా జడ్జి కె. మురళీ మోహన్, వైస్ ప్రెసిడెంట్లు సుదర్శన్, శ్రీవాణి, గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నట్టు వారు తెలిపారు. ఇది న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నట్టు చెప్పారు.దాడికి గురైన మహిళా జుడీషియల్ ఆఫీసర్ ఇటీవలే హత్యాయత్నం కేసులో ఆ నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారని తెలిపారు. ఆ నిందితునికి సంబంధిం చిన ఇతర క్రిమినల్ కేసును గురువారం విచారిస్తున్నప్పుడు, ముద్దా యి ఆకస్మాత్తుగా ఓపెన్ కోర్టులో ఆ మహిళా జడ్జిపై దాడి చేసి, అతనిని శిక్షించినందుకు తీవ్ర పరిణామాలు ఉంటాయని న్యాయ మూర్తినీ, ఆమె కుటుంబ సభ్యులను బెదిరించడం చాలా అభ్యంతరకరం, శోచనీయం అని పేర్కొన్నారు. జుడీషియల్ ఆఫీస ర్లు తమ విధులను ఎలాంటి భయం లేదా అనుకూలత లేకుండా నిర్వహిం చేందుకు సురక్షితమైన వాతావరణం ఉండాలని ఆకాంక్షించారు.

తెలంగాణ హైకోర్టు మార్గదర్శక త్వంలో రాష్ట్రంలోని న్యాయాధికారు లందరూ ఇలాంటి దుశ్చర్యలకు దాడులకు భయపడకుం డా అత్యంత అంకితభా వం, నిబద్ధత ‘తో తమ విధులను నిర్వహిస్తారని వారు తెలిపారు.

ఐటీఐఆర్‌ను మంజూరు చేయించండి

- కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కి జగ్గారెడ్డి విజ్ఞప్తి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రానికి ఎంతో కీలకమైన ఐటీఐఆర్‌ను మంజూరు చేయించాలని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్‌ను కోరారు. అది సాధించేదాకా తాను అడుగుతూనే ఉంటానని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధికార ప్రతినిధి కొనగాల మహేష్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాను ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ప్రజల కోసం నిలబడుతానని తెలిపారు. సంగారెడ్డికి తాను ఐఐటీ తెచ్చాననీ, బీజేపీ ఎంపీలు హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను తీసుకురావాలని సూచించారు. బీజేపీకి అవసరమైనప్పుడల్లా బీఆర్‌ఎస్ అండగా నిలబడిందని గుర్తు చేశారు. పింక్ బుక్ అని సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు రెచ్చగొడుతున్నారంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ప్రశ్నించారు. ఇప్పటికే నాలుగు నెలలు జైలుజీవితం అనుభవించారనీ, సీఎంను రెచ్చగొట్టి మళ్లీ జైలుకు పోతారా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వంపై అనవసర రాజకీయ విమర్శలు అవసరమా? అని హెచ్చరించారు. రాష్ట్ర ఖజానాను మాజీ సీఎం కేసీఆర్ ఊడ్చుకుపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు సీఎం, డిప్యూటీ సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు.

చిన్నారెడ్డితో పుదుచ్చేరి మాజీ హోంమంత్రి భేటీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డితో పుదుచ్చేరి రాష్ట్ర మాజీ హోంమంత్రి కందస్వామి భేటీ అయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో జరిగిన ఈ భేటీలో పుదుచ్చేరి రాష్ట్రంలో వచ్చే సంవత్సరం జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై చర్చించారు. తమ రాష్ట్రంలో పర్యటించాలంటూ ఈ సందర్భంగా చిన్నారెడ్డిని ఆయన ఆహ్వానించారు. ఎన్నికలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేయాల్సిందిగా కంద స్వామి కోరారు. త్వరలోనే పుదుచ్చేరి పర్యటనకు తప్పకుండా వస్తానని ఆయన హామీ ఇచ్చారు.

సర్వేనే చేతగాదు.. పాలనేం చేస్తారు?

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కులగణనే సరిగ్గా చేయడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనేం చేస్తుందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుల గణనపై తమ వైఫల్యాన్ని ఒప్పుకున్నారని గుర్తు చేశారు. రూ.200 కోట్లతో చేపట్టిన సర్వేతో రెండు కోట్ల మంది బడుగు, బలహీన వర్గాలను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ తీసుకుంటున్న అస్థిర నిర్ణయాలతో అన్నింటా అభాసు పాలవుతోందని ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తూతూ మంత్రంగా సర్వే నిర్వహించారని విమర్శించారు. ఇలాంటి సర్వే న్యాయ స్థానాల్లో నిలబడదని హెచ్చరించారు. డేడికేటేడ్ కమిషన్‌ను నిపుణులతో తిరిగి ఏర్పాటు చేసి రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతకు భయపడి స్థానిక ఎన్నికలను వాయిదా వేశారని విమర్శించారు. ప్రభుత్వం కులగణన సరిగా చెయలేదనీ, రైతులకిచ్చిన హామీలు అమలు చేయలేదని రాహుల్ గాంధీ తెలంగాణకు మొహం చాటేశారని ఎద్దేవా చేశారు.

24 గంటలూ ఇసుక బుకింగ్: టీజీఎండీసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నేటి నుంచి 24 గంటలూ ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని తెలంగాణ మైన్స్ అండ్ జియాలజీ మేనేజింగ్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని టీజీఎండీసీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను అందుబాటులో ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.

ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్న సీఎం

బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇసుక మాఫియాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారని బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్ విమర్శించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి రావాల్సిన ఇసుక ఆదాయం సీఎం సోదరుడు కొండల్‌రెడ్డి జేబు లోకి వెళ్తోందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక పేరుతో టన్నుల కొద్దీ ఇసుకను తరలించి అమ్ముకుంటున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రూ.200 కోట్ల మేర ప్రభుత్వానికి ఇసుక ఆదాయం తగ్గిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో జరిగిన ఇసుక అమ్మకాలన్నీ బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

బీసీలను బలిపీఠం ఎక్కించొద్దు

- ప్రభుత్వ సానుకూల స్పందనకు ధన్యవాదాలు
- మార్చి 9 చలో హైదరాబాద్ వాయిదా : జాజుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీలను బలిపీఠం ఎక్కించొద్దనీ, వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఆసరా చేసుకుని కొన్ని పార్టీలు రాజకీయం చేస్తున్నాయనీ, ఈ పద్దతిని మానుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. గురువారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేశ్ అధ్యక్షతన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు జరిగిన అన్యాయం చిన్నది కాదన్నారు. కులగణనలో పది శాతం జనాభా పెరుగుతద ‘నుకుంటే. .తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల ఐక్య పోరాటాల ఫలితంగా ప్రభుత్వం సంఘాల నేతలతో చర్చలు జరిపి సానుకుల నిర్ణయాలు తీసుకున్నదని పేర్కొన్నారు.

.కేసీఆర్, కేటీఆర్, బండి సంజయ్, లక్ష్మణ్ తదితరులు ఈ సర్వేలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. బీసీల విషయంలో రాజకీయ పార్టీలు బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ఈ అంశాన్ని రాజకీయం చేయటం మానుకోవాలని హితవు పలికారు. వచ్చేనెల 9న జరగాల్సిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. విలేకర్ల సమావేశంలో బీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చిరంజీవులు, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వకులాభరణం కృష్ణమోహన్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, జేఏసీ నాయకులు కుందారం గణేష్‌చారి, బీసీ రాజ్యాధికార జాతీయ అధ్యక్షులు దాసు సురేశ్,కులక చర్ల శ్రీనివాస్, శాంకుర్మ ,ఈడిగ శ్రీనివాస్, నర్సింహా,శ్రీకాంత్,అయ్యోరు వేలు, సింగం నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

19న బీఆర్‌ఎస్ విస్తృత కార్యవర్గ సమావేశం

హాజరుకానున్న పార్టీ అధినేత కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని ఈనెల 19న నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. మొదట టీఆర్‌ఎస్‌గా ఆవిర్భవించి, రాష్ట్రంలో రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్‌ఎస్‌గా మారిన ఆ పార్టీ 25 ఏండ్ల మైలురాయిని చేరుకుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ వేడుకల నిర్వహణతో పాటు పార్టీ నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతస్థాయి సమావేశం చర్చించనుంది. ఈ నెల 19న హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో మధ్యాహ్నం ఒంటి గంటకు కేసీఆర్ అధ్యక్షతన సమావేశం జరగనుంది. పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు.. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు పాల్గొననున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రధానంగా చర్చిస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణ, పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి దిశానిర్దేశం చేస్తామని పేర్కొన్నారు. ఆహ్వానితులందరూ సమావేశానికి విధిగా హాజరుకావాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

అప్పుకట్టలేదని ఇంటి గేటు ఎత్తుకెళ్తారా?: కేటీఆర్

అప్పుకట్టలేదని ఇంటి గేటును తీసుకెళ్తారా? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా నిలదీశారు. బ్యాంక్ లోన్ కట్టలేదని జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామానికి చెందిన పాడి రైతు ప్రేమలత ఇంటి గేటును బ్యాంకు సిబ్బంది ఎత్తుకుపోవడాన్ని ఆయన తప్పుపట్టారు.

బీసీ రిజర్వేషన్లపై

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ : ఎంవి.రమణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు మరో అవకాశం ఇచ్చిన నేపథ్యంలో అందరూ సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు సమాచారం ఇవ్వని రాజకీయ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. లేదంటే ప్రజాక్షేత్రంలో ద్రోహులుగా నిలిచిపోతారని హెచ్చరించారు. మార్చిలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో 42 శాతం ఇవ్వాలని తీర్మానం పెడతామనీ, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీ తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీలకు విద్యా ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థల్లో కూడా ఏబీసీడీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. సర్వేలో జరిగిన లోపాలను ప్రత్యేక కమిషన్ ద్వారా సరిచేసి కులాల వారీగా పూర్తి వివరాలు, ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితి పై సమగ్ర సమాచారం రాష్ట్ర ప్రజల ముందుంచాలని కోరారు.